A-000478

సంపుటము - II
నంబరు - 6

25. ఫిబ్రవరి 1997.
మంగళవారం
(శక సం. 1918
ఫాల్గుణం - 6)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : ఆదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై ఇచ్చిన వాయిదా తీర్మానం అనుమతి గురించి | 521 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | 522 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్న - సమాధానము | 539 |
| 4. | సభాకార్యక్రమము : పార్వతీపురం ఉపఎన్నికల సందర్భంగా డబ్బు పంచుతున్నట్లు వచ్చిన వ్యక్తి ఫోటో పత్రికలో వచ్చిన దానిపై. | 540 |
| 5. | జీరో అవర్ | 555 |
| 6. | అర్జీల సమర్పణ | 565 |
| 7. | సభా కార్యక్రమము : ఆదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై వివరణ. | 566 |
| 8. | 1997-98వ సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ. (ఆఖరు రోజు) | 572 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము హైద్రాబాదునందు ముద్రించబడినది.

1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | : | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | : | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమాలాకర్ |
| | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | : | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | : | శ్రీ సయ్యద్ అహమద్ |
| | : | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | : | శ్రీమతి వి. జయకుమారి |
| | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

### అధికార నివేదిక

(పదవ సమావేశము, పదకొండవ రోజు)

---

(మంగళవారము, ఫిబ్రవరి 25, 1997)

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభాకార్యక్రమము

అదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై ఇచ్చిన వాయిదా తీర్మానం అనుమతి గురించి.

**Mr. Speaker :-** I don't allow any one. Please resume your seats. I don't allow. During Question Hour Idon't allow any one. Please resume your seats.

(Interruptions from the Treasury Benches)

No, I am sorry. Please resume your seats. Whatever you want to raise, you can raise during Zero Hour. I don't permit any one. Please resume your seats.

(Continued interruptions from the Treasury Benches)

No, I don't permit. Please don't waste the time of the House. I request you to resume your seats. If you want to raise anything, you can raise during the Zero Hour, but not now. It is not good on your part. Without giving notice you are raising. You can raise during the Zero Hour but not now.

I have received one Adjournment Motion given notice of by Sri P. Purushotham Rao with regard to the strike of APSRTC employees in Adilabad district for the last eight days resulting in much inconvenience to the people. That has been disallowed. It has come earlier also and the Minister has assured the House that he would settle the problem within one or two days. Both the Ministers for Transport and Home assured the House. Let them solve the problem and inform the House after the Question Hour.

# ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## వర్షాభావ ప్రాంతాలలో ఉపగ్రహ సర్వే

91 -

*4142 - సర్వశ్రీ ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు) ఎం. కాశిరెడ్డి (కనిగిరి), జె. వెంకటరెడ్డి (మార్కాపూర్), డి నరేంద్ర కుమార్ (పొన్నూరు), పి. కేశవ్ (ఉరవకొండ) :- చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రలోని వర్షాభావ ప్రాంతాలలో ఉపగ్రహ సర్వేను నిర్వహించడం జరిగినవా;

(ఆ) ఆ సర్వే ఫలితాలు ఆశించినంత ఉపయోగకరంగా ఉన్నవా ;

(ఇ) ఆ సర్వే ఆధారంగా ఏవైనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందా ?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి (డా. కోడెల శివప్రసాదరావు) :-

(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) అవునండి. వాటర్ షెడ్ ప్రయారిటైజేషన్, బంజరు భూముల అభివృద్ధి, సమగ్ర వాంఛనీయ అభివృద్ధి కార్యక్రమము, భూగర్భ జలసంపద గల ప్రాంతాల మ్యాపింగ్ కార్యక్రమాలను చెప్పడం జరిగింది.

శ్రీ ఎం. కాశిరెడ్డి :- అధ్యక్షా, ఈ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ఉపగ్రహసర్వే ద్వారా ఎడారిగా మారబోతున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందా? ఏ ఏ ప్రాంతాలు ఎడారిగా మారబోతున్నాయి? అలాంటి ప్రాంతాలలో ఇప్పటివరకు తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎడారిగా మారకుండా నివారించడానికి, ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, అనంతపూర్ జిల్లాల్లోని అప్‌ల్యాండ్స్‌లో సుమారు 300 అడుగులు త్రవ్వినా భూగర్భజలాలు లేని ప్రాంతాలలో ఎటువంటి పథకాలు ప్రారంభించాలని అనుకొంటున్నారు. వీటికి రక్షణ చర్యలు తీసుకోడానికి ఏ ఏ ప్రాంతాలను ఐడెంటిఫై చేశారు? ఏ విధమయిన చర్యలు ఇప్పటివరకు చేపట్టారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, ఎ.పి. స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ద్వారా మొత్తం సర్వే చేశాము. ఎక్కడయితే సర్‌ప్లస్ వాటర్ ఉందో, ఎక్కడయితే గ్రౌండ్ వాటర్, గ్రీనరీల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ వుందో ఈ విషయాలు దీని ద్వారా సేకరణ చేశాము. దీని ద్వారా రాష్ట్రంలో ఎడారిగా మారబోయే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగింది. అవి ముఖ్యంగా అనంతపూర్, మహబూబ్‌నగర్ ఇంకా కొన్ని జిల్లాలు సుమారు 12 ను గుర్తించడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ ప్రాంతాలను కరువుకాటకాల నుండి కాపాడి సమస్య పరిష్కారం చేయడం కోసం డి.పి.ఎ.పి., డి.డి.పి. ప్రోగ్రాం క్రింద గ్రౌండ్ వాటర్ చార్జి చేయడానికి, సర్‌ప్లస్ వాటర్ వేస్ట్ కాకుండా వినియోగించుకొని పంటలను అభివృద్ధి

కామన్ మేన్‌కు తెలియదు. దీని ప్రకారం పోతే తప్ప ఈ డ్రాట్ ప్రోన్ ఏరియాల గురించి తీసుకుంటున్న చర్యల గురించి తెలియదు. 'యాప్సరాక్' వారు ఇచ్చిన డివిజన్ ప్రకారం, దానిని అనుకూలంగా జరగలేదనే విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా అన్నది వారు తెలియజేయాలి.

ఇంక రెండో విషయం ఏమిటంటే. రైతులు అక్కడ పాటిస్తున్న సాంప్రదాయాల ప్రకారం మేము చేస్తున్నామని అంటున్నారు. ఈ రోజు దాదాపు 25 వాటర్ షెడ్లు పని జరగకుండా ఆగిపోయాయి. ఎందుకంటే అక్కడ వున్న రైతులకూ, అధికారులకూ, వారు పాటిస్తున్న సాంప్రదాయాల వద్ద తేడాలు వచ్చాయి. అధికారులు చట్టప్రకారం ఇలా జరగాలని అంటున్నారు. రు. 4.00 కోట్లు ఒకొక్క వాటర్ షెడ్‌కు ఖర్చు చేస్తే, అది గ్రౌండ్ లెవల్‌లోకి పోకుండా ఉంది. ముఖ్యంగా బ్లాక్ కాటన్ సాయిల్స్‌లో రైతుల సాంప్రదాయాలకు భిన్నంగా అధికారులు చేపడతుంటే ఈ వాటర్ షెడ్స్ మాకు వద్దని చెప్పే పరిస్థితి వుంది. మంత్రిగారు దీని మీద కొంచెం వివరణ ఇవ్వాలి.

డా. కోడెల శివప్రసాదరావు :- 'యాప్సరాక్' ఇచ్చే వివరాలు రైతులకు కాదు. జిల్లా అధికార యంత్రాంగానికి ఇస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని, ఆ ప్రాంతాలను పర్యటన చేసి, రైతులతో మాట్లాడి, రైతులను ఒక కమిటీగా వేసి, వారి కోర్కెల మేరకు, వారి అభిరుచుల మేరకు గ్రౌండ్ వాటర్ ఛార్జింగ్, సర్ఫేస్ వాటర్ ఉపయోగించుకోవడం మొదలైన వాటిని, ఏ విధంగా డెవలప్ చేయాలి అనే విషయాలపై రైతుల అభిరుచుల మేరకు చేయడం జరుగుతోంది. అంతేకాక, అనంతపూర్ జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టి 2 సంవత్సరాల నాటికి, ఈనాటికి గ్రౌండ్ వాటర్ ఇంప్రూవ్ అయిందని యాప్సరాక్ రిపోర్టు ద్వారా తెలుస్తోంది. కాబట్టి ప్రజల యొక్క కోరిక ప్రకారమే జరుగుతోంది. ఆ ప్రకారమే కార్యక్రమాలు చేపడుతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ :- మంత్రిగారు సమాధానం చెబుతూ 'యాప్‌రాక్' ఇన్‌ఫర్మేషన్ రైతులకు కాదని చెబుతున్నారు. అది మాకూ తెలుసు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ అనే దానిని జిల్లాల్లో ప్రిపేర్ చేశారు. కాని నిధులను ఎక్కడ ఖర్చు పెడుతున్నారో అక్కడ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారంగా ఖర్చు పెట్టకుండా ఎక్కడ అనుకూలంగా వుంటే అక్కడ ఖర్చు చేస్తున్నారు. దీనివల్ల సమగ్రాభివృద్ధిని, ఎడారి నివారణ చర్యలను కాని మనం చేపట్టలేము. మీరు దానిని గురించిచెప్పడం లేదు. ఇంక రెండో విషయం, 25 వాటర్ షెడ్స్‌లో యాక్టివిటీస్ ఆగిపోయాయి. రైతుల సాంప్రదాయాలకు అధికారులు ఇస్తున్న సూచనలు పరస్పర విరుద్ధంగా ఉన్నందు వల్ల పని జరగడం లేదు. మంత్రిగారు రైతుల అభిప్రాయాల మేరకు పనులు చేపడుతున్నామని అంటున్నారు. మంత్రిగారు స్పందించి ఏది శాస్త్రీయమో, ఏది అవసరమో చూసి దాని ప్రకారం చేస్తే ఈ ఖర్చు పెట్టే నిధులు సక్రమంగా ఉపయోగపడతాయి. మంత్రిగారు ఖచ్చితమైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి.

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, నేను గౌరవసభ్యులకు ఇందాక స్పష్టంగా చెప్పాను. రైతుల కోరిక మేరకు, రైతుల సాంప్రదాయ వ్యవసాయానికి - అవసరమైతే వారికి నచ్చజెప్పి అక్కడ ఎవైలబుల్‌గా వుండే వాటర్‌ను దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుంది.

అంతేకాని, అందుకు భిన్నంగా చేయడం జరగదు. దీంట్లో ఏమైనా వుంటే గౌరవసభ్యులు నా దృష్టికి తెస్తే నేను దాని మీద చర్య తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం) :- రాష్ట్రంలో, జిల్లావారీగా ఎన్ని మండలాలను వర్షాభావ మండలాలుగా గుర్తించారు? నాలుగైదు సంవత్సరాల నుంచి డార్క్ ఏరియాలుగా గుర్తించబడినవి శాశ్వతంగా అట్లాగే వుండాలా? లేకపోతే రీసర్వే చేయిస్తారా? జనగామ జిల్లాలోని 10 మండలాలు ఎప్పుడూ కరువు జిల్లాలుగా వున్నాయి. దానిని కరువు జిల్లాలుగా మీరు గుర్తించలేదు. రైతులు దాని వల్ల ఇబ్బంది పడుతున్న మాట నిజమేనా? దానిని సరిదిద్దడానికి, ఆ వాటర్ షెడ్ ప్రోగ్రామ్ పెట్టడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రామకృష్ణ ( అనంతపూర్) :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో రిమోట్ సెన్సింగ్ ఏజన్సీకి సంబంధించి, వాటి ఫలితాలను బట్టి డబ్బు ఖర్చు పెడతున్నామని అంటున్నారు. వివిధ ప్రాంతాలలో ఎంత డబ్బు ఖర్చు పెట్టారు, అందులో రాష్ట్రం వాటా ఎంత. అనంతపురం జిల్లాలో వాటర్ పెరిగిందని అన్నారు. డార్క్ ఏరియాలుగా ప్రకటించారు కాబట్టి దానిని ఇప్పుడైనా ఎత్తివేస్తారా? మంత్రిగారు ఇవన్నీ కలగాపులగంగా చేసి చెబుతున్నారు. 11 జిల్లాలలో ఎడారి కాబోతున్న ప్రాంతాలని స్పష్టంగా అడగడం జరిగింది. అవి ఏ ప్రాంతాలు. ఎక్కడున్నాయి, వాటిని స్పష్టంగా చెబితే బాగుంటుంది. అన్నీ కలగాపులగం చేసి చెబుతున్నారు. దీనివల్ల సరియైన న్యాయం జరగదు. నిజంగా ఏ జిల్లాల్లో ఏ ప్రాంతం వద్ద ఎక్కువ వున్నవి కనపడుతోంది సెన్సింగ్ ఏజెన్సీ వారు ఇచ్చిన రిపోర్టులో. దాని ప్రతిని సభ్యులకు అందజేస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు :- జనగామ ప్రాంతాన్ని కూడా సర్వే చేయడం జరిగింది. ఆ ప్రాంతం అంతా కూడా డి.పి.ఎ.పి. ప్రోగ్రామ్ క్రిందకు రాదు. కాని ఈ సంవత్సరం నుంచి ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్ ప్రోగ్రామ్ వుంది. స్టేట్ అంతా ఒక యూనిట్‌గా తీసుకుని, అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం ఉపయోగించడం జరుగుతుంది. ఇ.ఎ.ఎస్. ప్రోగ్రామ్స్‌కు అవసరమైన కార్యక్రమం తీసుకోవచ్చు. అదే విధంగా డార్క్ఏరియాల గురించి చెప్పారు. అక్కడ ఇప్పటికే 85 శాతం గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిట్ అయిపోయిన ప్రాంతాలలో, నీరు లేని వాటిని డార్క్ ఏరియాలుగా గుర్తించడం జరిగింది. అక్కడ ఇంప్రూవ్ చేయడం కోసం గ్రౌండ్ వాటర్ ఛార్జ్ చేయడం కోసం కావలసిన కార్యక్రమం చేపడదాము.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) :- స్పీకర్ సర్, రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలనుగుర్తించిన 11 జిల్లాలోనూ ఈ ప్రోగ్రామ్ చేపట్టడం జరిగిందని చెప్పారు. వాటర్ షెడ్ ప్రయారిటైజేషన్ ప్రోగ్రామ్, వేస్ట్ ల్యాండ్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి రకరకాలైన ప్రోగ్రామ్స్ పెట్టారు. ఇంతవరకూ రాష్ట్రానికి ఎంత డబ్బు శాంక్షన్ చేశారు? ఎంత స్పెండ్ చేశారు? నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే, ఇది 4 సంవత్సరాల ప్రోగ్రామ్ అయినప్పటికీ, స్టార్ట్ చేసి 2 సంవత్సరాలు అయినప్పటికీ, ఇంత వరకూ 5 శాతం, 10 శాతం అమౌంట్ కూడా ఖర్చు పెట్టలేదు. ఇది వేస్ట్‌గా వుంది కాబట్టి దానిని యాక్సిలరేట్ చేసి, దుర్భిక్ష ప్రాంతాలలో వాటర్‌షెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం చర్యలుత తీసుకుంటుందా.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) :- మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారిపోయే ప్రమాదం వుందని చెబుతున్నారు. గత శాసనసభ సమావేశాలలో డార్క్ ఏరియాగా ప్రకటించిన ప్రాంతం

మిడ్జిల్ మండలంలో వుంది.అక్కడ త్రాగు' నీటికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉంది. గ్రామాలలో వుండే కూలీలే కాకుండా రైతులు కూడా వలసపోయే ప్రమాదం వుంది. దయచేసి డార్క్ ఏరియాగా ప్రకటించిన ప్రాంతాలలో అన్ని గ్రామాలలో వాటర్‌షెడ్ కార్యక్రమాలతో పాటుగా మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు కూడా చేపట్టి అక్కడ ప్రజలకు ఉపాధి కల్పించి ఆ ప్రాంతాలకు త్రాగునీరు, సాగునీరు సౌకర్యాలు కల్పించి కాపాడుతారా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా, భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఇ.ఎ.ఎస్. క్రింద నిధులను వాటర్ షెడ్ పథకం క్రింద ఖచ్చితంగా 50 శాతం కేటాయించాలని గైడ్‌లైన్స్ వున్న మాట నిజమేనా? అంతేకాకుండా అభివృద్ధిచెందిన ప్రాంతాలలో గల కొన్ని పాత సమితులకు డబ్బు ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం. అక్కడ కరువు ప్రాంతాలున్నాయి. డబ్బు ఇవ్వాలని, ఈ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వం ద్వారా భారత ప్రభుత్వానికి తెలియపరిచాము. అటువంటి, ఇంతవరకు కేటాయించిన సమితులకు కేటాయిస్తారా ? ఈ సంవత్సరం ఎంత ఇచ్చారు. ఆ రకంగా ఇంతవరకు కేటాయించిన సమితులకు కూడా ఇస్తారా?

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి) :- కరీంనగర్ జిల్లాలో 16 మండలాలు డార్క్ ఏరియాగా ప్రకటించబడి మంచినీటి కొరతతో వున్నాయి. అటువంటి డార్క్ ఏరియాలకు ఈ స్కీమును వర్తింపజేస్తారా? రెండవ విషయం, మొత్తం సభ్యులు అడిగిన వాటికి అమూలాగ్రంగా ఈ చర్చసారాంశాన్ని ఒక బుక్‌లెట్‌గా తయారు చేసి ఎంత డబ్బు కేటాయించారు. ఏ ప్రాంతాలకు కేటాయించారు. ఎంత ఖర్చు పెట్టారు. ఎప్పటిలోగా ఇది పూర్తి చేస్తారనే విషయాన్ని సభ్యుల ముందు ఉంచుతారా?

9.20 ఉ॥ శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- ఈ ప్రశ్నకు వచ్చే సమాధానంలో చాలా విషయాలు ఉన్నాయి. కాబట్టి అసలు సమస్యను ప్రక్కకు పెట్టే ప్రమాదం ఉంది. ఈ ఉపగ్రహం ద్వారా తీసిన చిత్రాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక ప్రకటనలు ఇవ్వడం జరిగింది. అందులో రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎడారిగా మారే ప్రదేశం అనంతపురం జిల్లా అన్నారు. తరువాత మహబూబ్‌నగర్ జిల్లా. ఎడారులుగా మారే జిల్లాల గురించి మొదట ఆలోచించాలి. రాష్ట్ర వ్యాప్తంగా నెల్లూరు. ప్రకాశం జిల్లాల్లో ఉపగ్రహాల ద్వారా తీసిన చిత్రాలు ప్రమాదకరంగా ఉన్నాయి. మొత్తం ఎడారిగా మారే జిల్లాలను వరుసగా వరుస క్రమంలో అంటే 1,2,3, తీసుకుని అందులో సమగ్ర ప్రణాళికని రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేదా ప్రపంచ బ్యాంక్ నిధులు సేకరించే విధంగా బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసే ఆలోచన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా. ఆ ప్రాంతంలో పర్క్యులేషన్ ట్యాంక్స్ చేయడం కోసం చట్టం చేయడానికి అవకాశం ఉంది. అదే విధంగా రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ తీసుకోవలసిన అవసరం కూడా ఉంది. దీని కోసం రాష్ట్రం నుండి ఒక బృహత్తరమయిన ప్రణాళికను రూపొందించి, ఎడారులుగా మారకుండా ప్రయత్నం చేస్తారా. చేసేట్లయితే ఏ విధంగా చేస్తారు.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తర పల్లి) :- అధ్యక్షా. కరువు ప్రాంతాలుగా పరిగణించి పరిశీలన చేసినప్పుడు విజయనగరం. విశాఖపట్టణం, తమ నియోజకవర్గంలో అంటే తూర్పు గోదావరి జిల్లాలో ప్రతి 5 సంవత్సరాల్లో రెండు సంవత్సరాలు పంటలు పండడం, మూడు సంవత్సరాలు కరువు కాటకాలు ఉన్న పరిస్థితి అందరికీ విదితమే. కేవలం జిల్లాలోనే కాకుండా

కరువు ప్రాంతాలుగా గుర్తించబడిన అన్ని ప్రాంతాలను ఈ స్కీమ్‌లో చేర్చి పరిశీలన చేసినట్లయితే సరయిన న్యాయం జరుగుతుంది. ఆ విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, వాటర్‌షెడ్ ప్రోగ్రాం పెండింగ్ ఉంటుంది. పర్క్యులేషన్ చెక్‌డ్యామ్స్ చేస్తారు. పంచాయితీరాజ్‌వారు అదే పని చేస్తున్నారు. ఇరిగేషన్ వారు అదే పని చేస్తున్నారు. వాటర్‌షెడ్ సెంట్రలైజ్డ్ ఇన్‌స్టిట్యూట్ పెట్టమని రిక్వెస్ట్ చేస్తున్నాము. మహారాష్ట్రకి సంబంధించి చదువుతున్నాము. అక్కడ రాళ్‌గావ్ అనే గ్రామాన్ని తీసుకుని అంటే ఆ కాన్సెప్ట్ మోడల్‌ని పెట్టుకుని ఆ విధంగా మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో కూడా పబ్లిక్ ఇన్‌వాల్‌మెంట్‌తో ఆ కార్యక్రమాలు తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :- శాశ్వత జలాధారం లేకుండా, కేవలం వర్షాధారం ఆధారపడే జిల్లాలు రాష్ట్రంలో ఎన్ని గుర్తించారు. అవి ఏ ఏ మండలాలు? ఈ వర్షాభావమున్న జిల్లాల్లో ఊట చెరువులు, చెక్‌డ్యామ్‌లు చేపట్టడానికి భూగర్భ జలాలు పెంచడానికి ప్రభుత్వం ఏమి ప్రతిపాదన చేస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఊట చెరువుల కోసం సర్కిల్ ఆఫీస్‌కి నల్గొండ జిల్లా నుండి ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి. వాటి మీద ఏమి చర్య తీసుకొంటున్నారు. పంచాయితీరాజ్ చిన్న ఊట చెరువులను అరికట్టి రైతులు రూ. 20/- స్టాంప్ మీద వ్రాసి ఇస్తే వాటిని పెద్ద ఊట చెరువులుగా మారుస్తామని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. దాని ప్రకారం అప్లికేషన్స్ పంపించడం జరిగింది. దీని మీద చర్య తీసుకుంటున్నారా. భూగర్భ జలాలు పెంచడానికి ఏమి ప్రయత్నాలు చేస్తారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- ఈ సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల రాయలసీమ ప్రాంతంలో చెరువుల కట్టలు తెగిపోయాయి. త్రాగడానికి నీరు, సాగునీరు కోల్పోయి రైతులు తీవ్రమయిన నష్టపోయిన పరిస్థితిలో ఉన్నారు. శ్రీకాకుళం, ఉత్తరాంధ్రలో వర్షాభావం వల్ల పైర్లు ఎండిపోయి వేలాదిమంది వలస రావడం జరిగింది. ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప దాని మీద సరయిన సర్వే చేయలేదు. నివేదిక తెప్పించుకోలేదు. పూర్తిగా చెరువులకి గండ్లు పడి చెరువులు తెగిపోయి నీరు వృథా అయిన ప్రాంతాల్లో త్రాగునీరు, సాగునీరులేక పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో ఉపగ్రహ సర్వేని ఏ విధంగా వినియోగించుకొని దానికి గాను ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటుందో మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, ఇది చాలా ప్రధానమయిన ప్రశ్న. రాష్ట్రంలో వర్షాభావ ప్రాంతాల్లో ఉపగ్రహ సర్వే నిర్వహించడం జరిగిందా. అయితే ఉపగ్రహ సర్వే పర్మనెంట్ కాదు. ప్రతీ సంవత్సరం, ఆరు మాసాలకోసారయినా చేయవచ్చు. మన రాష్ట్రంలో వర్షాభావ ప్రాంతాలు అధికంగా ఉన్నాయి. అనేక జిల్లాల్లో భూగర్భ జలాల వినియోగం చాలా తక్కువగా ఉందని ఆల్ ఇండియా రికార్డ్స్ చెబుతున్నాయి. ఈ వర్షాభావం వల్ల భూగర్భ జలాలు పైకి వచ్చాయి. అందుకోసం పర్మనెంట్ ఏరియాగా చెప్పి, నిరోధించడానికి వీలులేదు. 6 నెలలకోసారి సర్వే చేయించి ఆయా ప్రాంతాల్లో నీరు ఉపయోగించడానికి హార్డ్ ఏరియా సిద్ధాంతాన్ని పెట్టకుండా ఫ్లెక్సిబిలిటి పరిశీలిస్తూ, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకుంటూ, భూగర్భ జలాల సంపాదన కోసం అవసరమయిన వాటర్‌షెడ్ ఏరియా డెవలప్‌మెంట్ సమగ్ర

పథకాన్ని రూపొందించినట్లయితే మనకు ఈ ప్రాంతాల్లో నీటి వినియోగం సక్రమంగా జరుగుతుం దానికి గాను తగు చర్యలు తీసుకుంటారా?

డా. కోడెల శివప్రసాదరావు :- రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సర్వే వన్‌టైమ్ ప్రోగ్రాం కాద ఈ చేపట్టిన ప్రోగ్రామ్స్ ఫలితాలు ఏ విధంగా ఉంటాయో కొత్తగా ప్రాబ్లమ్స్ ఏవయి తెలుసుకోడానికి దీనిని రిపీట్ చేయడం జరుగుతుంది. ఆ ఫలితాలను సంబంధిత అధికా యంత్రాంగానికి ఇవ్వడం వాటిని నివారించే చర్యలు చేపట్టడం జరుగుతుంది. సరయి ఫలితాలను బట్టి ఈ రాష్ట్రంలో డిపిఏపి, డిపిపి క్రింద 683 వాటర్‌షెడ్స్ ప్రోగ్రామ్స్ క్రింద 91 స్కీమ్స్ జరుగుతున్నాయి. గౌరవసభ్యులు ప్రకాశం జిల్లా గురించి చెప్పారు. అక్కడ రెండ ప్రాజెక్ట్ వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద 20 ప్రాజెక్టులు చేపట్టడానికి ఆలోచిస్తున్నాము ఇ.ఏ.ఎస్. లో గైడ్ లైన్స్ ఇస్తున్నారు. 50 శాతం వాటర్‌షెడ్‌కి ఖర్చు పెట్టామని చెప్పి 25 శాత బిల్డింగ్స్‌కి, 25 శాతం రోడ్స్‌కి ఆ విధంగా ప్రోగ్రామ్ చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులక తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లా డెజర్ట్‌ప్రోన్ ఏరియాగా గుర్తించడం జరిగింది అనంతపురం జిల్లాలో డిపిపి క్రింద రు. 5 కోట్లు కేటాయించి ప్రోగ్రాం చేపట్టడం జరిగింది. దాని ఫలితాలు చెప్పాను. గ్రౌండ్ వాటర్ ఛార్జ్ లెవల్ పెరగడం జరిగినది. 3 అడుగుల నుండి 10 అడుగుల వరకు పెరిగింది. ఈ ప్రోగ్రాం చేపట్టిన తరువాత డి.పి.ఎఫ్ కార్యక్రమానికి రు. 27 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. వాటర్‌షెడ్‌కి 4 సంవత్సరాలు రు. 20 లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అది కూడా అధికార యంత్రాంగానికి కాదు. రైతుల పార్టిసిపేషన్ అంటే రైతుల ద్వారా ఖర్చు పెట్టడం జరుగుతుంది.

### కృష్ణా పశ్చిమ డెల్టా క్రింద ఆయకట్టు

92-

*2363 - (క్యూ) శ్రీ బి. నర్సింహులు (షాద్‌నగర్), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కృష్ణా పశ్చిమ డెల్టాలో ఐదు లక్షల డెబ్బయి వేల ఎకరాల నమోదైన ఆయకట్టు. 50,000 ఎకరాల నమోదుకాని ఆయకట్టు ఉన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) ఐదు వందల ఇరవై ఐదు కోట్ల రూపాయల విలువ గల వరిధాన్యం, రెండు వందల కోట్ల రూపాయల విలువగల పప్పు దాన్యాలు ఉత్పత్తి చేస్తున్న ఆ పశ్చిమ కృష్ణా డెల్టాలో రైతుల ఉండి 8 కోట్ల రూపాయలను నీటితీరువాగా వసూలు అవుతున్నదా;

(ఇ) అయినచో, పశ్చిమడెల్టా కేంద్ర కార్యాలయ భవనపు పనిని ఇప్పటివరకు చేపట్టకపోవుటకు గల కారణములెవ్వి ?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండీ. కృష్ణా పశ్చిమ డెల్టా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మొత్తం 5,71, 351 ఎకరాల ఆయకట్టును కలిగి వుంది. ఈ డెల్టా క్రింద సుమారుగా 44.567 ఎకరాల రిజిష్టరు చేయని ఆయకట్టు వుంది.

(ఆ) ఈ డెల్టా క్రింద రూ. 470 కోట్ల విలువ గల వరిధాన్యం, రూ. 85 కోట్ల విలువ గల పప్పు ధాన్యాలు దిగుబడి అవుతున్నాయి. నీటి సెస్సు క్రింద రూ. 3.50 కోట్లు వసూలు అవుతున్నది.

**శ్రీమతి వై. సీతాదేవి :-** అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఇంకో 50 వేల ఎకరాల ఆయకట్టు రిజిష్టర్ చేయలేదని ఉంది. అంటే 44,500 ఎకరాలు ఎందుకు చేయలేదు. దానికి కారణం ఏమిటి? కృష్ణా డెల్టాలో క్రొత్తగా రబీ సాగుకు వెళ్లడం జరుగుతోంది. అది ఎంతవరకు ఎన్ని ఎకరాలలో ఉంటుంది. రిజిష్టర్ చేయడానికి ఎందుకు ప్రయత్నించడం లేదు. బిల్డింగ్ విషయంలో గతంలో చాలా చోట్ల శాంక్షన్ చేశారనే చెబుతున్నారు. ఇంతవరకూ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ టేకప్ చేయలేదు. దానికి గాను ఈ సంవత్సరం నిధులు కేటాయించి చేస్తారా?

9.30 ఉ॥ **శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-** అధ్యక్షా, భవన నిర్మాణానికి సంబంధించి గతంలో ఎప్పుడూ స్పెసిఫిక్‌గా నిధులుకేటాయించడం జరుగలేదు. వారికి ఇచ్చే మెయిన్‌టెనెన్స్‌లో అది సాధ్యపడలేదు కాబట్టే పూర్తి చేయలేము. బడ్జటులో 9 లక్షల 95 వేల రూపాయలు కేటాయించి ఆ కార్యాలయ భవనాన్ని పూర్తి చేస్తాము. మిగిలిపోయిన గ్యాప్ ఆయకట్టుని కూడా స్థిరీకరించడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొంటాము.

**శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల) :-** అధ్యక్షా, అనాథరైజ్‌డ్ ఆయకట్టు ఉందని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ అథరైజ్‌డ్ ఆయకట్టు బ్రిటీష్ వారి టైమ్‌లో పెట్టిన సిస్టం. ఈ అనాథరైజ్‌డ్ ఆయకట్టు క్రింద పంటలకు నీరు ఉంది కాబట్టి టెయిల్ ఎండ్స్‌లో పంటలు నాశనమౌతున్నాయి. ప్రత్యేకమైన నిధులు ఇచ్చి ఈ అనాథరైజ్‌డ్ ఆయకట్టు వ్యవసాయదారులకు ఉపయోగపడే విధంగా అడిషనల్‌గా ఇస్తారా? ఎందుకంటే మీరు శిస్తులు వసూలు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం పై నైతిక బాధ్యత ఉంది. వీటికి సకాలంలో నీరు అందించడానికి అనాథరైజ్‌డ్ ఆయకట్టుకి అవసరమైన డబ్బు ఇచ్చి బాగు చేస్తారా?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-** రాబోయే రోజులలో రైతు కమిటీల ద్వారా అవసరమైతే అనాథరైజ్‌డ్ ఆయకట్టుకి ఎక్కువ రేటు వేసి వీలున్నప్పుడల్లా ఆ పంటలను కాపాడడానికి నీరు ఇస్తాము. ఎక్కువ రేట్లు వసూలు చేయాలని ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను.

**శ్రీమతి ఎ. సీతారామమ్మ (కూచినపూడి) :-** ఆయకట్టు భూముల విషయానికి వస్తే దుగ్గిరాల, రేపల్లె, బాపట్ల డివిజన్‌లలో ఆయకట్టు భూమి ఉంది. ఆయకట్టు లేని భూమి వేలాది ఎకరాలలో ఉంది. దానిని ఎప్పుడు రిజిష్టర్ చేస్తారు ?

**శ్రీ గాదె వెంకటరెడ్డి :-** కృష్ణా డెల్టా ఆయకట్టు So far not developed is 50,000 acres. అథరైజ్‌డ్ ఆయకట్టు ప్రతి డెల్టాలోనూ ఉంటుంది. మోడ్రనైజేషన్ ప్రోగ్రాం క్రింద దీనిని అంతా రెగ్యులరైజ్ చేయాలి. 100 సంవత్సరాల క్రితం కట్టింది. కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వానికి సబ్మిట్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పర్మిషన్ ఇచ్చింది. ఈ విషయాలను పరిశీలించి ఈ సంవత్సరం చేయడానికి వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

మిస్టర్ స్పీకర్ :- మోడ్రనైజేషన్ విషయం ఈ ప్రశ్నలో లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఈ ప్రశ్న ఆథరైజ్డ్ ఆయకట్టుకి సంబంధించింది. మోడ్రనైజేషన్ ప్రోగ్రాంలో ఇవన్నీ ఇంక్లూడ్ అయి ఉంటాయి.

**Mr. Speaker** :- You read the Question.

**Sri Gade Venkat Reddy** :- Proposal for modernisation includes all these aspects.

**Mr. Speaker** :- You read the sequence of the question. Last question is relevant here.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా. ఇది భవనానికి సంబంధించిన ప్రశ్న. ఈ సమస్య ఉంటే టేకప్ చేస్తాము. గ్యాప్ ఆయకట్టుకి సంబంధించి రేపు మోడ్రనైజేషన్ జరిగితే తప్పకుండా గ్యాప్ ఆయకట్టు స్థిరీకరించడం జరుగుతుంది. ఇప్పుడు కూడా నీరు ఇవ్వడం జరుగుతుంది

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో నూతన మార్కెట్ నిర్మాణం

93 -

*3459 - సర్వశ్రీ ఎం. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం) కె.ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్) జి. విజయరామారావు (గజ్వేల్), ఎన్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), కె. విశ్వనాథం (ఉద్దారం), పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం), ఎం. వెంకటసుబ్బయ్య (రేపల్లె), డి. శివరాం (కందుకూరు) :- మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) మోండా మార్కెట్‌ను తరలించుటకై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఒక నూతన మార్కెట్‌ను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది ఎప్పటికి పూర్తి కాగల అవకాశం వుంది. ఎంత ఖర్చు అవుతుంది?

మార్కెటింగ్‌శాఖ మంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి) :- (అ) అవునండీ. సికిందరాబాదులోని బోయినపల్లి వద్ద ఒక కొత్త మార్కెటు యార్డు నిర్మాణం జరుగుతున్నది.

(ఆ) రూ. 4.37 కోట్ల వ్యయంతో దుకాణాలు, కార్యాలయ భవనం, రైతుల విశ్రాంతి గృహ నిర్మాణం, 1997 జూన్ నాటికి పూర్తికావచ్చునని ఆశించడమయింది.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, సికింద్రాబాద్‌లో ఉన్నటువంటి మోండా మార్కెట్‌ని తరలించడంలో జాప్యం జరుగుతోందని గత శాసనసభలో చెప్పడం జరిగింది. మేమడిగిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెపుతూ అవునండి. సికింద్రాబాద్‌లోని బోయినపల్లి వద్ద...

మిస్టర్ స్పీకర్ :- మీరు ప్రశ్న అడగండి. సమాధానం ఎటూ వారు ఇస్తారు కదా. సమయాన్ని సేవ్ చేయండి.

శ్రీ డి. నాగేందర్ :- మంత్రి గారి సమాధానంలో జూన్ 1997 కల్లా పూర్తి అవుతుందన్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు, మార్కెటింగ్ శాఖ మంత్రి గారు హడావిడిగా మార్కెట్ యార్డ్‌కి ఇనాగరేషన్ చేయడం జరిగింది. జవాబులో ఏ రకంగా పూర్తి చేస్తారో చెప్పలేదు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ తరఫున, సెంట్రల్ మార్కెట్ యార్డ్ తరఫున మీరు నిధులు సేకరించారా? ఈ విషయంలో చాలా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మోండా మార్కెట్‌ని తరలించడానికి ప్రయత్నిస్తే అవసరమైతే నా ప్రాణాలైనా త్యాగం చేస్తానని కార్మికశాఖమంత్రి ఒక సందర్భంలో ప్రెస్‌లో ఇచ్చారు, దీనిని ఒక మోడల్ మార్కెట్‌గా కట్టడానికి 10 కోట్లరూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందంటున్నారు. స్టేట్‌మెంటులో 4.50 కోట్ల రూపాయలు మాత్రమే చూపిస్తున్నారు. మీరు చిన్న చిన్న వ్యాపారం చేసే వారిని దృష్టిలో పెట్టుకొని అక్కడ మార్కెట్‌యార్డ్ కేటాయిస్తే బాగుంటుంది. ఈ మార్కెట్‌యార్డ్ కేటాయించినందుకు సంతోషం.

మిస్టర్ స్పీకర్ :- సంతోషకరంగా ఉన్నప్పుడు ఇదంతా ఎందుకు.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు సమాధానం చెపుతారు. మీరు కూర్చోండి.

శ్రీ వై. పుల్లారెడ్డి :- అధ్యక్షా, 4.53 కోట్ల వ్యయంతో అక్కడ 133 దుకాణాలను కట్టాలని ప్రతిపాదించబడింది. 108 షాపులు గ్రౌండ్‌ఫ్లోర్ అయి బేస్‌మెంట్ లెవల్ వరకు వచ్చాయి. నేను మొన్ననే అక్కడకి వెళ్లి చూసి వచ్చాను. ఇంకా గ్రౌండ్ కావల్సినవి 25 షాప్స్ మాత్రమే. అందులో 15 షాప్స్ మార్చ్ 1997లో స్టార్ట్ చేస్తాము. మిగతా 10 షాప్స్ కోర్టు డిస్ప్యూట్స్‌లో ఉన్నాయి. అది పరిష్కారమైన వెంటనే వాటిని కూడా స్టార్ట్ చేస్తాము. ఈ బోయినపల్లి మార్కెట్ యార్డ్‌లోని షాప్స్ కం గోడౌన్స్ వారిని గుర్తించే నిమిత్తం డిమాండ్ సర్వే నిర్వహించడం జరిగింది. అందులో దరఖాస్తులను జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్, వర్సన్ ఇన్‌ఛార్జ్, సెక్రెటరీ మోండా మార్కెట్ కమిటీ పరిశీలించింది. ఇదే విషయమై కూరగాయల వారితోనూ, గ్రెయిన్ డీలర్స్‌తోనూ అసోసియేషన్స్ వారితోనూ చర్చించడం కూడా జరిగింది. 924 మంది కూరగాయల షాప్స్ వారిని 47 మంది గ్రెయిన్ వ్యాపారస్థులకు షాప్స్ అలాట్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, మోండా మార్కెట్‌ను బోయిన్‌పల్లికి షిఫ్ట్ చేస్తామన్నారు. జూన్ మాసం కల్లా చేసేస్తామన్నారు. ఈ మోండా మార్కెట్‌లో హోల్‌సేల్ మరియు రిటైల్ డీలర్స్ ఉన్నారు. కొంత కన్‌ఫ్యూజన్ ఉన్న మాట వాస్తవమే. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ని ఒక మోడల్ మార్కెట్‌గా చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు గతంలో చెప్పారు. ఈ మార్కెట్‌ని రిటేలర్స్‌కి ఉపయోగపడే విధంగా చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ వై. ఎల్లారెడ్డి :- దానిని పరిశీలిస్తామండీ.

## దేవాలయ భూములపై ఉన్నతాధికార సంఘం

94 -

*3599 - (ఎన్) - సర్వశ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర) :- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) రాజమండ్రిలోని దేవాలయ భూముల విషయాన్ని పరిశీలించుటకై జస్టిస్ చల్లా కొండయ్య అధ్యక్షతన ఉన్నతాధికార సంఘాన్ని నియమించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఆ ఉన్నతాధికార సంఘం నివేదిక ప్రభుత్వమునకు అందినదా ;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ సింహాద్రి సత్యనారాయణ) :- (అ) రాష్ట్రంలోని దేవాదాయ భూములను తిరిగిపొంది, పరిష్కరించేందుకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించేందుకు పదవీ విరమణ చేసిన ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ అయిన జస్టిస్ చల్లా కొండయ్య అధ్యక్షతన రాష్ట్రస్థాయిలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, జస్టిస్ చల్లా కొండయ్య కమిటీ రాజమండ్రిలో దేవాలయ భూములను పరిశీలించి, ఆ మినిట్సును రికార్డు చేసిన మాట యధార్థం కాదా? ప్రభుత్వం నియమించిన హై పవర్ కమిటీలో ఎండోమెంటు కమిషనర్, కలక్టరు, స్థానిక శాసనసభ్యులను మెంబర్లుగా చేర్చారు. ఆ భూములలో ఎవరైతే పేదవారు ఉన్నారో వారికే మార్కెటు రేటు ప్రకారం రిజిష్టరు చేయాలని చెప్పిన మాట యధార్థం కాదా? ఉన్న వారికి రిజిష్టరు చేసి పేదవారికి రిజిష్టర్ చేయకుండా ఉన్న మాట యధార్థం కాదా? పేద వాళ్లకు భూములను రెగ్యులరైజ్ చేస్తారా? కోటిలింగాలపేట, జీవకారుణ్యసంఘం, నోములమ్మ టెంపుల్ ఏరియా, నేషనల్ స్కూల్ కాంపౌండు మఠం భూములకు సంబంధించిన హై పవర్ కమిటీఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం యథాతథంగా అమలు చేస్తుందా? లేదా? కొంతమంది పెద్దలు ఆక్రమించుకొని అద్దెలకు ఇచ్చారు, వాళ్లకు మాత్రమే రిజిష్టరు చేశారు. 30 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నా నిజమైన బాధితులకు రిజిష్టర్ చేయలేదు. ఎవరైనా విసుగెత్తిపోయి 10, 12 వేల రూపాయలకు కొనడానికి సిద్ధపడితే 25 వేల రూపాయలు రిజిష్టర్ వ్యాల్యు కాబట్టి చేయమని చెబుతున్నారు. ఈ అవకతవకలు అన్నీ సరిచేసి పట్టాలు ఇచ్చేదానికి ఏ విధంగా చర్యలు తీసుకొంటారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ :- అధ్యక్షా, జస్టిస్ చల్లా కొండయ్య అధ్యక్షతన కమిటీని నియమించడం యధార్థం. 30.6.89 రోజున జి.ఓ ఇష్యూ చేశారు. 26.12.89 రోజున

రిజిగ్నేషన లెటరు ఇచ్చారు. దానిని యాక్సెప్టు చేశారు. దానితో కమిటీ డిజాల్వు అయినది. తరువాత కలక్టర్లు, ఎండోమెంట్సు కమిషనర్, మునిసిపల్ కమిషనర్‌తో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 9 సంస్థలు అవి ఒక రిపోర్టు కూడా తయారు చేయడం జరిగింది. ఆలస్యం కావడం వల్ల 12 శాతం వడ్డీ కట్టమని ఆ సంస్థలు కోరినాయి. దాని మీద లోకాయక్తకు వెళ్లడం జరిగింది. హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. సేవాలంబ దేవాలయం గురించి 5 గురికి దస్తావేజులు వ్రాసిన మాట నిజమే. పబ్లిక్ లిటిగేషన్‌లో కొన్ని చెల్లవని హైకోర్టుకు వెళ్లడం వలన ఆగిపోయినాయి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- అధ్యక్షా, స్వాములమ్మ టెంపుల్ దగ్గర ఎవరైతే ఆక్రమించుకొని పేద వాళ్లకు అద్దెకు ఇచ్చారో అక్కడే కోర్టు డిస్ప్యూట్‌లో ఉంది మిగతా చోట్ల డిస్ప్యూట్స్ లేవు. స్వామి, అశోక సినిమా థియేటర్ల యజమానులకు రిజిష్టరు చేశారు. పేద వాళ్లకు ఉచితంగా రెగ్యులర్ చేసి పట్టాలు ఇవ్వలేదు. హై పవర్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం 30, 35 సంవత్సరాల నుంచి ఉన్నారో పేద వాళ్లకు రెగ్యులర్ చేసి పట్టాలు ఇవ్వాలి. లే ఔట్సు అన్నీ కూడా అప్రూవ్ అయి ఉన్నాయి.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు :- పేద వాళ్లు అని లేదు ఉన్న వాళ్లు అని లేదు. 12 శాతం అని ప్రతిపాదించారో వాళ్లకే రిజిష్టరు చేయడం జరిగింది. అవి కూడా హైకోర్టులో ఆగిపోయినాయి. వేరే ఉద్దేశ్యం లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా. రాష్ట్రంలో వేలాది ఎకరాలు దేవాలయాల భూములు వ్యక్తులు, సంస్థల ఆధీనంలో ఉన్నటువంటి విషయంలో 1987లో కమిటీ వేయడం జరిగింది. దేవాలయ భూములను స్వాధీనం చేసుకోవడం కోసం ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది. సివిల్ కోర్టులో కాని హైకోర్టులో కాని సుప్రీం కోర్టులో కాని వివాదంగా ఉన్నటువంటి కేసుల సంఖ్య ఎంత? వివాదాలను పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం పేరా వైజ్ రిమార్కు ఎందుకు సబ్‌మిట్ చేయడం లేదు. జాప్యం నివారించడం కోసం ఏమి చర్యలు తీసుకొన్నారో చెప్పాలి. పేదల ఆధీనంలో ఉన్న దేవాలయ భూములను మార్కెటు వాల్యుకు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉందా? ఎంతవరకు? ఎప్పటివరకు ఆ భూములను పేదవాళ్లకు ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలి.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు :- ఈ ప్రశ్న జిల్లాకు సంబంధించినంతవరకు వేశారు. సెపరేటు క్వొశ్చన్ వేస్తే అన్నిటికి జవాబు ఇస్తాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- నేను స్పెసిఫిక్‌గా అడిగాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు :- అధ్యక్షా, కొన్ని వందల ఎకరాలు ఎక్వైర్ చేసి పేదవాళ్లకు ఇచ్చాము. మేము ఉన్న వాళ్లకి చేయడం లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- అధ్యక్షా, ఒక పేద వాళ్లకే పట్టాలు ఇవ్వాలి.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు :- అధ్యక్షా, రాష్ట్రం అంతా ఇచ్చాము.

**Mr. Speaker** :- Question No. 1904 is postponed at the request of the Member.

## ఎ.పి. బివరేజస్ కార్పొరేషన్

96 -

*2108 - సర్వశ్రీ ఎం.ఎం గఫూర్ (కర్నూల్). కె. రంగారెడ్డి (మిర్యాలగూడ), సిహెచ్. రాజిరెడ్డి, వి. వంఎకటేశ్వరరావు, ఎస్. వెకట వీరయ్య (పాలేరే) , పి. నాగేశ్వరరావు (ఖమ్మం)డి. చినమల్లయ్య, కె. రామకృష్ణ, ఎం ఆంజినేయులు (పెందుర్తి) :- మద్య నిషేధ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఎ.పి. బివరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఎత్తివేయాలని ప్రభుత్వం యోచించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో ఆ కార్పొరేషన్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగాలలో విలీనం చేస్తున్నారా?

మద్యనిషేధ శాఖమంత్రి (శ్రీ ఎన్. రఘురామ్):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జులకంటి రంగారెడ్డి :- అధ్యక్షా, ఈ కార్పొరేషన్‌లో పనిచేసేటటువంటి వందలాది కార్మికులకు పనిలేకుండా ఉండే పరిస్థితి కనిపిస్తున్నది. దాంట్లో పనికోల్పోయిన వాళ్లకి ఆల్టర్‌నేటివ్ పని చూపిస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘురామ్ :- అధ్యక్షా, ఈ సంస్థలో 419 మంది రెగ్యులర్ ఉద్యోగులు పనిచేస్తున్నారు.వృత్తి నైపుణ్యతలేని కార్మికులు కన్‌సాలిడేటెడ్ జీతం పైన 566 మంది పనిచేస్తున్నారు. 16.1.95 నుంచి సంపూర్ణ మద్యనిషేధం విధించిన తరువాత కార్పొరేషన్ ఉద్యోగులకు పూర్తిస్థాయి పనిలేని కారణంగా వేరే గవర్నమెంటు కార్యాలయాల్లో వినియోగించడం జరుగుతున్నది. 27 మంది కంప్యూటర్ ప్రోగ్రామర్లను వాణిజ్యశాఖకు డిప్యూటేషన్‌పై పంపడం జరిగింది. వృత్తి నైపుణ్యంలేని 166 మంది కార్మికులను మద్యనిషేధం శాఖకు సంబంధించిన వివిధ జిల్లాల్లో చెక్‌పోస్టుల వద్ద వినియోగించడం అవుతున్నది. వివిధ క్యాటగిరీస్‌కు సంబంధించిన 121 మంది ఉద్యోగులను జిల్లాలోని కలక్టర్స్ కార్యాలయంలో, మరియు ఇతర శాఖల్లో పని చేయుచున్నారు. సంపూర్ణ మద్యనిషేధం విధించిన తరువాత ఈ కార్పొరేషన్‌ను కొనసాగించడంలో గల ఔచిత్యమును సుబ్రమణ్యం కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సదరు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ జులకంటి రంగారెడ్డి :- అధ్యక్షా, 9 సంవత్సరాల నుంచి పనిచేసేటటువంటి 600మంది ఎంఆర్‌ఓలను పనిలేక తీసుకోలేదు. వాళ్లకి ఆల్టర్‌నేటివ్ చూపించడం లేదు. ఇప్పటివరకు కూడా అధికారుల చుట్టూ ప్రభుత్వం దగ్గరకు వచ్చి రిప్రజంటు చేయడం అనేది జరుగుతున్నది. వాళ్లు న్యాయం కల్గించాలి. వాళ్లకు వేరే డిపార్టుమెంటులో కాని, కార్పొరేషన్‌లలో కాని పని కల్పిస్తారా?

శ్రీ కె. రామకృష్ణ :- 16.1.95 నుంచి వారికి పనిలేదని చెప్పారు. కొంతమందిని మాత్రం ఇతర కార్యాలయాలకు పంపడం జరిగిందని చెప్పారు. వీరిని ఇతర కార్పొరేషన్లకు తరలించడానికి అవకాశం ఉందా? సుబ్రమణ్యం రిపోర్టులో దీని గురించి ఏమి చెప్పారు.

శ్రీ ఎన్. రఘురామ్ :- అధ్యక్షా, కార్పొరేషన్ ఉద్యోగస్థులను మేము వివిధ పనుల కోసం ఉపయోగిస్తున్నామని ప్రభుత్వం చెప్పటం జరిగింది. కన్‌సాలిడేటెడ్ వర్కర్స్ ఎవరినీ తీసివేయడం జరగలేదు. 566 సర్వీసుల రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనకు గతం నుండి వస్తున్న మాట నిజమే. రాష్ట్రంలో మద్యనిషేధం విధించిన తరువాత కార్పొరేషన్‌కు పని లేకుండాపోయింది. సుబ్రమణ్యం కమిటీ ద్వారా రిపోర్ట్ తెప్పించడం జరిగింది. పరిశీలనలో ఉంది.

ఖమ్మం జిల్లా కట్టకూర్‌లో భూదాన భూములు

97 -

*3826 - సర్వశ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి (వాయలపాడు), శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల)సర్వశ్రీ పి. కేశవ్, జి. వీరశివారెడ్డి (కమలాపురం) :- రెవెన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఖమ్మం జిల్లా, కట్టకూర్ గ్రామం లోని సర్వే నెంబర్లు 80, 81, 83లలో గల దాదాపు 23 ఎకరాల భూమిని భూస్వాములు శ్రీ వినోభాజీ భూదాన ఉద్యమం క్రింద దానం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఎస్.సి. లబ్ధిదారులు ఉపయోగించని సదరు మెట్ట భూములు రెవెన్యూరికార్డులలో భూదాన భూములుగా మిగిలిపోగా, ఆ ప్రాంతంగుండా నాగార్జునసాగర్ ఎడమకాలువ వెళుతున్నందున ఆ దాత ఆ భూములను మాదాపూర్‌కు చెందిన వ్యక్తులకు అమ్మిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ భూదాన భూములను మాదాపూర్ రైతులు సాగు చేస్తున్నారా:

రెవెన్యూ శాఖామంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్) :- (అ) అవునండీ.

(ఆ) రెవెన్యూ రికార్డులలో భూదాన భూములుగా వున్న సదరు భూములను షెడ్యూలు కులాల లబ్ధిదారులు ఉపయోగించకుండా వున్న విషయం నిజమే.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- అధ్యక్షా, వినోభాబావే భూదాన యజ్ఞ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు వచ్చినపుడు పలు గ్రామాలలో భూదాన కార్యక్రమం జరిగింది. 23 ఎకరాల భూమిని దానం చేయడం జరిగిందని మంత్రిగారు తెలియచేశారు. ఎంతమందికి ఈ 23 ఎకరాల భూమిని ఎలాట్ చేశారు? ఏ సంవత్సరంలో ఇవ్వడం జరిగింది? వినోభావే గారే స్వయంగా భూములను పంపిణీ చేయడం జరిగింది, ఏ సంవత్సరంలో ఆయన పంపిణీ చేశారు. ఈ బెనిఫిషరీస్ ఏ సంవత్సరంలో తమ భూములను అమ్ముకోవడం జరిగింది. అలా

అమ్ముకోవచ్చా? 23 ఎకరాలే కాకుండా ఎన్ని ఎకరాల భూదాన కార్యక్రమం జరిగింది? అది కూడా అమ్ముకోవడం జరిగిందా? ఆ భూములు ఎవరి చేతులలో వున్నాయి? వినోభాబావే గారు వచ్చిన సందర్భంలో ఆయన ఇన్‌స్పిరేషన్‌తో ఎవరైతే దానంగా ఇచ్చారో వారిచేత సాక్షి సంతకం పెట్టించి తమ భూములను వేరే వారికి అమ్మటం జరిగింది. **ఏరకంగా లావాదేవీలు జరిగినవి?** ఏ విధంగా అమ్మటం జరిగింది? ఇవి వాస్తవమేనా?

శ్రీ టి. దేవందర్ గౌడ్ :- అధ్యక్షా, చావా వెంకట కోటయ్యగారు 1953-54 సంవత్సరంలో ఈ భూములు భూదానం ఇవ్వడం జరిగింది. వాటిని 1954-55లో గ్రామంలో ఉన్న షెడ్యూల్డ్ కులాలకు ఈ భూమిని ఇవ్వడం జరిగింది. 1968లో ఆ భూములను 3 గ్రామాలకు చెందిన వ్యక్తులకు అమ్మేశారు. వారు నివశిస్తున్న గ్రామాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయనే ఉద్దేశ్యంతో వాటిని అమ్మటం జరిగింది. చావా వెంకట కోటయ్యగారు విట్‌నెస్ సంతకం చేశారు. ఆ విధంగా అమ్ముకోవటం జరిగింది. ఇది ఇల్లీగల్‌ట్రాన్సాక్షన్. అమ్ముకోవటానికి వీలు లేదు. భూదాన యజ్ఞమండలివారు దీనిపై యాక్షన్ తీసుకోవటానికి అవకాశం ఉంది. దీనిని వారి నోటీస్‌కు తీసుకుపోవడం జరిగింది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- 2 23 ఎకరాలు ఇప్పటికీ బయటకు వచ్చింది. ఈ విధంగా జిల్లాలో మొత్తం ఎన్ని ఎకరాలు ఎలాట్ చేయడం జరిగింది? ఎంతమందికి ఇవ్వడం జరిగింది? ఎంతమంది అమ్ముకున్నారు? అమ్ముకునే హక్కులేనప్పుడు భూమిని కొనుక్కోవడం ఎలా జరిగింది? ఎన్ని ఎకరాలు అమ్ముకోవటం జరిగింది? ఎన్ని ఎకరాలుభూదానం క్రింద వచ్చింది?

శ్రీ టి. దేవందర్ గౌడ్ :-అధ్యక్షా, గౌరవసభ్యులు మొత్తం జిల్లా గురించి సబ్జక్ట్ క్వశ్చన్ ఇవ్వమనండి. ఆ జిల్లాకు సంబంధించిన మొత్తం సమాచారం తెప్పిస్తాను.

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, శాసనసభా సంఘం భూదాన విషయాలలో విచారణ జరుపుతున్నారు కాబట్టి ఆ శాసనసభా సంఘమునకు ఈ విషయం నివేదించినచో అవసరమైన ఇన్ఫర్మేషన్ ఇప్పించడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :- డోంట్ గో బియాండ్ ది క్వశ్చన్ ప్లీజ్, క్వశ్చన్ ఈజ్ వెరీ స్పెసిఫిక్ రీగార్డింగ్ సర్వే నంబర్స్ అండ్ విలేజస్.

శ్రీ టి. దేవందర్ గౌడ్ :-భూదాన యజ్ఞమండలి ఉంది కాబట్టి హౌస్ కమిటీకి నివేదించవలసిన అవసరం లేదు. ఆల్‌రెడీ ఇల్లీగల్ ట్రాన్సాక్షన్ అని చెబుతున్నాము కాబట్టి భూదానయజ్ఞ మండలికి ఇవ్వటం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సపూర్) :- ఎవరైతే భూదానం చేశారో వాళ్లే చట్టవిరుద్ధంగా ఇతరులకు ఇప్పించడం జరిగింది. అతనికి వ్యతిరేకంగా ఏమి చర్యలు తీసుకుంటారు? భూములు పేద హరిజనులకు ఇచ్చారు కదా, తిరిగి వారికి భూములు ఇప్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతుంది?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- దానం తీసుకున్న భూమి దూరప్రాంతలో ఉంది కనుక దళితలు అమ్ముకోవటం జరిగింది. ఇతరులకు దళితుల వారే అమ్ముకున్నారు. అమ్ముకున్న

దస్తావేజుల మీద భూదానం చేసిన అతని విట్‌నెస్ సంతకం ఉంది. కాబట్టి ఇది ఇల్లీగల్ సేల్ డీడ్ అనటానికి వీలులేదని, గతంలో భూదాన ఉద్యమం ఆంధ్రరాష్ట్రంలో జరిగితే దానిని ఈ దురాక్రమణ ఉద్యమం చేసి దానిని మంత్రిగారు సమర్థిస్తున్నట్లుగా ఉందని మేము భావిస్తున్నాము. ఈ భూములను వెంటనే తిరిగి దళితులకు ఈ శాసనసభ సమావేశాలు లోపు. ఇట్ మస్ట్ బి రెస్టోర్డ్ టుది దళిత్స్ అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఆ మేరకు ఒక ఎస్యూరెన్స్ ఇవ్వాలి.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, ఖమ్మం జిల్లా రంగాపూర్ మొదలగు చోట్ల ఉన్న భూదాన భూముల గురించి శాసనసభలో చర్చకు వచ్చింది. భూమిని ఆ రోజు వినోబాబావే ఆశయాలకు అనుగుణంగా చాలామంది దాతలు సామాజిక న్యాయం కోసం, [illegible] పెంపకం కోసం, దళిత వర్గాల ఇండ్ల కేటాయింపు కోసం, వ్యవసాయం చేసుకోవడం కోసం కేటాయించడం జరిగింది. ఈ విషయమై ఒక బోర్డు పనిచేస్తుంది. ఈ భూదాన బోర్డు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉంది? ఎలా పనిచేస్తుంది? ఎన్ని వేల ఎకరాల భూములను వినోబాబావే ఇవ్వటం జరిగింది. ఎంతమందికి న్యాయం జరగడం కోసం ఎవరెవరికి ఇవ్వడం జరిగింది? వివరాలు అందించాలి.

మిస్టర్ స్పీకర్ :- సపరేట్‌గా క్వశ్చన్ వేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు మంత్రిగారు దీనిని బలపరుస్తున్నారని చెప్పారు. ఎవరేదైనా సమాధానం చెప్పేటప్పుడు ఫ్రాంక్‌గా వింటే ఫర్వాలేదు, ఇంకో రకంగా వినపడితే నేను ఏమి చేయాలి? ట్రాన్సాక్షన్స్ టోటల్‌గా ఇల్లీగల్ అని చెప్పాను. అదే వ్యక్తి, దానం చేసిన వ్యక్తి, విట్‌నెస్‌గా కూడా సంతకం పెట్టారని, అమ్ముకోవడానికి వీలులేదని, అమ్ముకున్నారు కాబట్టి ఇల్లీగల్ ట్రాన్సాక్షన్ జరిగిందని చెప్పాను. రెవెన్యూ వారు
10.00 ఉ॥ భూదాన యజ్ఞమండలి దృష్టికి తీసుకువస్తారని చెప్పాను. శ్రీమతి లక్ష్మీపార్వతి గారు మాట్లాడుతూ ఆ గ్రామాలు ఎన్ని ఉన్నాయి. ఏ విధంగా చేశారు అని అడిగారు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే మొత్తం రాష్ట్రంలో ఎన్ని గ్రామాలు ఇవ్వడం జరిగింది, ఎవరెవరికి ఇచ్చారనేది సెపరేట్‌గా ఇస్తానని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇక మీదట సింగిల్ సప్లిమెంటరీలు. క్వశ్చన్ నెం. 3839. మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్.

### ఇమ్లిబన్ బస్‌స్టేషన్‌లో సిమెంట్ కాంక్రీట్ ప్లాట్‌ఫారమ్

98 -

*3839 - సర్వశ్రీ ఎం. సుదర్శన్ (నర్సంపేట), పి. కేశవ్, జి. చిన్నారెడ్డి, శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి :- రవాణాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) పదిహేను లక్షల రూపాయల విలువ గల ఆటోమేటిక్ కాంక్రీట్ ప్లాంటును నెలకొల్పుటకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది; పైన హైటెన్షన్ తీగలువున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా హైదరాబాద్ లోని ఇమ్లిబన్ బస్‌స్టేషన్‌లో

లక్ష రూపాయల వ్యయంతో సిమెంట్ కాంక్రీట్ ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, నిర్లక్ష్యం వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులపై తీసుకున్న చర్యఏమి?

రవాణాశాఖ మంత్రి (శ్రీ కె. చంద్రశేఖరరావు) :- (అ) లేదండి. ఇమ్లిబన్ బస్ స్టేషను వద్ద ఆటోమేటిక్ వాషింగ్ ప్లాంటుపైన హైటెన్షన్ లైన్లు ఏవీ పోవడం లేదు. ఆటోమేటిక్ వాషింగ్ ప్లాంటు ఖరీదు రూ. 7.50 లక్షలు. సివిలు పనులు నిర్మాణపు ఖర్చు రూ. 2,69,6660/-లు. ఆటోమేటిక్ వాషింగ్ ప్లాంటును అమర్చడానికి సంబంధించిన సివిలు పనులు పూర్తయ్యాయి. ఆటోమేటిక్ వాషింగ్ మెషిను 2.1.96 నుండి పనిచేస్తున్నది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. సుదర్శన్ :- అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు లేదని సమాధానమిచ్చారు. 'బి' ప్రశ్నకు తావు లేదంటున్నారు. అయితే, అధ్యక్షా ఇమ్లిబన్ బస్‌స్టేషన్‌లో బస్సులను శుభ్రం చేయడానికి వాషింగ్ ప్లాంటును నిర్మించడం, దానికి ఒక సిమెంట్ కాంక్రీట్ ప్లాట్‌ఫాంను ఆర్టీసి ఇంజనీర్లు నిర్మాణం పూర్తి చేసారు. ఆ స్థలంలో క్రిందనుంచి పైకి చూస్తే, పైన హైటెన్షన్ విద్యుత్ లైను పోతోంది. అప్పుడు 16అడుగులతోఉన్నటువంటి ప్లాంటుకు ఇబ్బంది కలుగుతుందని దానిని తీసివేసి వేరే స్థలానికి ఆర్టీసి అధికారులు హడావిడిగా మార్చారు. ఇంత జరిగితే, మంత్రిగారు దానికి లేదంటున్నారు, దీనికి ఉత్పన్నమే కాదంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ఏమంటారో చెప్పండి.

శ్రీ ఎ. సుదర్శన్ :- మంత్రిగారికి ఈ రకమైన సమాధానం ఇచ్చిన ఆర్టీసి అధికార్ల పైన తగిన చర్య తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుచున్నాను. ఈ విషయం వార్తాపత్రికలలో కూడా వచ్చింది. ఆర్టీసి అధికారులు మంత్రిగారికి సరియైన సమాచారం ఇవ్వలేదని చెబుతూ దీనికి తగిన చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, నా దగ్గర ఆ కాంక్రీట్ ప్లాట్‌ఫాం నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ఉంది. గౌరవసభ్యులకు ఎవరో తప్పుడు సమాచారమిచ్చారు. ఈ మ్యాప్‌ను తమరికి పంపిస్తున్నాను. ఆటోమాటిక్ వాషింగ్ మెషీన్‌ను ఇమ్లిబన్ బస్ స్టేషనులో ఏర్పాటుచేసిన మాట వాస్తవం. అక్కడ రెండు ఉన్నాయి. పాత బస్టాండ్‌లో ఒకటి ఉంది. కొత్తగా కట్టించిన బస్ స్టేషన్‌లో ఒకటి ఉన్నది. పాత బస్‌డిపోలో వాషింగ్ ప్లాంట్ ఉన్నమాట వాస్తవమే. అది ఆటోమాటిక్ వాషింగ్ ప్లాంట్ కాదు. అది మాన్యువల్ ప్లాంట్. అక్కడ బస్సులను కడుగుతుంటారు. ఈ ఆటోమాటిక్ ప్లాంట్ నిర్మాణం కోసం సిమెంట్ కాంక్రీట్ ప్లాట్‌ఫాంను నిర్మించిన మాట వాస్తవం. అది చాలా పకడ్బందీగా జరిగింది. అక్కడ ఎటువంటి హైటెన్షన్ వైర్లు లేవు. ఆ మ్యాప్‌ను తమకు పంపిస్తున్నాను. ఇందులో ఎంక్వయిరీ చేసే దానికి కూడా అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ నెం. 3319 ని సభ్యుని కోరిక మేరకు వాయిదావేయడమైనది. క్వశ్చన్ నెం. 3598ని సభ్యులు మరియు సంబంధిత మంత్రిగారి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

ఇప్పుడు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్....

## స్వల్ప వ్యవధి ప్రశ్న - సమాధానము

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 4719-(ఎస్) శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి :-

(అ) రాష్ట్రంలోని ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల నియామకము గురించి ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకొన్నదా,

(ఆ) అయినచో, అట్టి నియామకములు ఎప్పుడు జరుగును?

ఉన్నతవిద్యాశాఖ మంత్రి (శ్రీ జి.ఎమ్.సి. బాలయోగి) :- (అ) (ఆ) అవునండీ. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇతర జూనియర్ లెక్చరర్ల నియామకంతో పాటు 90 మంది ఉర్దూ మీడియం జూనియర్ లెక్చరర్ల నియామకం కొరకు ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. ఈ నియామకం డైరెక్టు రిక్రూట్‌మెంటు మరియు ప్రమోషన్ పద్ధతుల ద్వారా జరుగుతుంది. అయితే పై పోస్టు భర్తీపై కోర్టుల నుండి నిలుపుదల ఆజ్ఞలున్నవి. కోర్టుల నుండి అనుమతి పొందిన వెంటనే ఖాళీలన్నియు భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఉర్దూ లెక్చరర్స్ పోస్టులు మొత్తం ఎన్ని ఖాళీలున్నాయి? ఇప్పుడు 90 భర్తీ చేస్తామని అంటున్నారు. చాల సంతోషం. అయితే ఉన్న ఖాళీలెన్ని? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కోర్టులో లిటిగేషన్ ఉందని రిప్లై ఇవ్వడం జరిగింది. కోర్టు లిటిగేషన్ ఎంతకాలంగా పెండింగ్‌లో ఉంది? దానిని ఎక్స్‌పిడైట్ చేయడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- స్పీకర్ సార్, మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి 1904 పోస్టులలో 90 పోస్టులు ఉర్దూమీడియం జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీలున్నాయి. వాటిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడానికి అన్ని రకాలైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కోర్టులో కొందరు పిటిషన్స్ వేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపల కోర్టు లిటిగేషన్స్ తేలాక అన్నీ పూర్తిచేసి భర్తీ చేయాలని ప్రభుత్వం ఉంది.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- స్పీకర్ సర్, నా ప్రశ్న చాలా క్లియర్‌గా ఉంది. ఎప్పటిలోగా కోర్టు గొడవలు పూర్తి చేసి ఆ పోస్టులను భర్తీ చేస్తారు?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- స్పీకర్‌సార్, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి వాటినన్నింటినీ పూర్తిచేసి, భర్తీచేస్తాము.

శ్రీ సి. కృష్ణయాదవ్ :- సార్, నిన్ననే మైనారిటీల సంక్షేమం గురించి చర్చ జరిగింది.

మొత్తం రాష్ట్రంలోని ఉర్దూ లెక్చరర్ల ఉద్యోగాలను టైంబౌండ్ ప్రకారం భర్తీ చేయడానికి, ఎంత కాలంలో ఈ కోర్టు లిటిగేషన్లను క్లియర్ చేసి, ఏ ప్రాతిపదిక మీద భర్తీచేస్తారని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.యం.సి. బాలయోగి:- స్పీకర్ సార్, ఈ కోర్టు లిటిగేషన్స్ అన్నీ క్లియర్ చేసి, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం లోపల ప్రమోషన్ల మీద, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ మీద ఈ పోస్టులను భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- జీరో అవర్ ... రెడ్డి గారూ ...

(అంతరాయం)

## సభాకార్యక్రమము

### పార్వతీపురం ఉపఎన్నిక సందర్భముగా డబ్బు పంచుతున్నట్లు వచ్చిన వ్యక్తి ఫోటో పత్రికలో వచ్చిన దానిపై.

10.10 ఉ. **Mr. Speaker** :- I start Zero Hour with you only. They have raised certain issues. They have told me orally. I will start Zero Hour with you only.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :- దేనికైనా మీకు ముందుగా నోటీసు యివ్వాలి గదా సార్.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

**Mr. Speaker** :- In Zero Hour there is no Point of Order. After Zero Hour, you can say something. They told me already. I have permitted them, please.

శ్రీ పి. కేశవ్ :- ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవనీయ ఆర్థికశాఖామంత్రి గారి పైన నిన్న శ్రీ జనార్ధనరెడ్డి లేనిపోని ఆరోపణలు, అభూత కల్పనలతో సభను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. దాదాపు రెండు గంటల పాటు సభలో గందరగోళం చేసి విలువైనసభా సమయాన్ని వృధా చేశారు. పార్వతీపురం ఎన్నికలలో డబ్బులు పంచింది కాంగ్రెస్ వారేనని నిరూపణ అయింది. దాంట్లో వెరిఫై చేసిన తర్వాత....

**Mr. Speaker** :- I am following, It is not a new question. Whatevr has been raised yesterday, on that they have got some objection. Now, they are raising it. I have permitted them. It is not a question of any other thing.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి :- విషయాన్ని జీరో అవర్‌లో ప్రస్తావనకు తెచ్చే సంగతిని మాకు ముందు తెలియజేయాలి గదా సార్. ఏ విషయాన్ని ప్రస్తావనకు తెస్తున్నారు? ఏ రూల్ ప్రకారం తెస్తున్నారు చెప్పండి? సార్, సభా నియమనిబంధనలకు విరుద్ధంగా విషయాన్ని ప్రస్తావించాలి అనుకొన్నప్పుడు సభను .. దానికి ఒక రూల్ ఉంటుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- చెబితే వినండీ ప్లీజ్.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- మాకు మాట్లాడే హక్కు లేదా సార్.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్, దయచేసి కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- రూల్‌కు విరుద్ధంగా మీరు సభను నడిపిస్తున్నారు. రూల్స్ లేవా సార్?

**Mr.Speaker** :- Please hear me, take your seat please.

శ్రీ డి. నాగేందర్ :- సార్, యిదేమి సాంప్రదాయం సార్, వీళ్ల బెదిరింపులకు లొంగేది లేదు సార్.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- దౌర్జన్యంతో మీరు ఏమి చేయలేరు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమీ లేవా?

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఈ సభను తప్పుదారి పట్టిస్తున్నారు. యిది మంచి పద్ధతి కాదు. పద్ధతి ప్రకారం సభను నడపండి. ఈ విధంగా యిది సాంప్రదాయం కాదు. పద్ధతి కాదు.

**Mr. Speaker :-** Please hear me, take your seats. యిది వేరే యిష్యూ కాదు. పర్మిషన్ కూడా యివ్వడం లేదు. నిన్న ఛేంబర్స్‌లో ఏవో పేపర్స్ చూశారట. ఆ పేపర్స్ మీద ఏమైందని వాళ్లు రెయిజ్ చేశారు. Please ake your seats. What is this. Leaders have seen. Venkat Reddy Garu, this is not at all good. Please take your seats.

(Interruptions)

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, పార్వతీపురం ఎన్నికలలో...

(అంతరాయం)

10.20 ఉ. | శ్రీ గాదె వెంకటరెడ్డి :- కూర్చుంటాము. పద్ధతి ప్రకారం నడపండి.

**Mr. Speaker** :- I have permitted him. What is your objection. ఛాంబరులో పేపర్లను చూస్తామన్నారు. ఏమైందని అడుగుతున్నారు...

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, పార్వతీపురం ఎన్నికలలో డబ్బు పంచుతున్నట్లు వచ్చిన ఫోటోపైన ఈ సభలో ప్రతిపక్ష నాయకుడైన జనార్ధన్‌రెడ్డి గారు గౌరవ ఆర్థిక శాఖామాత్యులైన అశోక్‌గపతి రాజు గారిపై ఆరోపణ చేయడం, జనార్ధన్‌రెడ్డి గారి ముఠా మొత్తం అశోక్ గజపతిరాజు గారిపైన లేనిపోని అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేశారు. మరియాదాస్ అనే వ్యక్తి డబ్బు పంచారన్న విషయం అవాస్తవం.

(తీవ్ర అంతరాయం)

మరియాదాస్‌పై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తి డబ్బు పంచిపెట్టారు. అది రికార్డులో నిరూపణ అయింది. అశోక్‌గజపతిరాజుగారు చెప్పింది వాస్తవమేనని నిరూణ అయింది. అశోక్ గజపతిరాజుగారు చెప్పింది వాస్తవమని ఫ్లోర్ లీడర్స్ చూసిన రికార్డ్స్‌లో తేలింది. కాబట్టి వారికి ప్రజాస్వామ్యంపైన, చట్ట సభపైన....

(తీవ్ర అంతరాయం)

(శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ యం. కోదండరెడ్డి మొదలైన కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ఒకేసారి మాట్లాడసాగారు.)

**Mr. Speaker :-** I will permit you. Please take your seats. I am going according to the procedure.

(Interruptions)

This is very bad. Here come first.

శ్రీ యం. కోదండరెడ్డి :- మేము చెపుతాము సర్, సమస్య వేరే విధంగా అయింది.

**Mr. Speaker :-** I am not deviating from the procedure. I am not allowing any new question. Yesterday, I was not there and the Deputy Speaker said he will examine the records. నిన్న పేపర్లు చూపించారు, ఏమైంది అని అడుగుతున్నారు. అందులో తప్పు ఏమిటి? Yes you are at liberty to speak. If you want I will show the records to you again. Let the Member speak.

శ్రీ యం. కోదండరెడ్డి:- తమరు ఒక మాట వినాలి..

శ్రీ పి. కేశవ్ :- నిన్న ఫ్లోర్ లీడర్స్ అధ్యక్షుల వారి ఛాంబర్‌లో రికార్డ్స్ వెరిఫై చేశారు. పార్వతీపురం ఎన్నికలలో మరియాదాస్‌పై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ వ్యక్తే ఆ పని చేశారు అశోక్‌గజపతిరాజుగారు చెప్పిన విషయంలో అవాస్తవం లేదన్న విషయం నిన్న నిరూపణ అయింది. నిన్న వారంతా అశోక్ గజపతిరాజు గారిపై ఆరోపణలు చేసి ఈ సభను జరగనివ్వకుండా దాదాపు రెండు గంటల సేపు అడ్డుపడి అశోక్‌గజపతిరాజు గారిపై ప్రివిలేజ్ మోషన్ పెట్టాలన్నారు. ఇలాంటి పరిస్థితులలో శ్రీ జనార్ధన్‌రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపైనా,ఈ శాసనసభపైనా గౌరవం వుంటే ఈ సభలో క్షమాపణ చెప్పాలి.

సందర్భముగా డబ్బు పంచుతున్నట్లు
వచ్చిన వ్యక్తి ఫోటో పత్రికలో వచ్చిన దానిపై.

**Mr. Speaker** :- This is an issue which took place yesterday.

జీరో అవర్, జీవన్‌రెడ్డిగారూ, మాట్లాడండి.

(తీవ్ర అంతరాయం)

**శ్రీ ఇ. ప్రతాపరెడ్డి** :- రికార్డులోంచి తొలగించాలి.

**Mr. Speaker** :- You cannot dictate the Chair. I cannot help. Please take your seats. This is not a new procedure.

**Sri E. Pratap Reddy** :- it is a new procedure.

**Mr. Speaker** :- How can you dictate the Chair? you went outside and said some thing against the Chair. What is this?

(Interruptions)

I have seen the papers.

(at this juncture, some of the T.D.P. Members shouted slogans " We want justice" "We want justice".)

Leave it like that, let us go to the next subject.

(reacting to the Sloggans from the Treasurey Benches, Sri M. Kodanda Reddy and Sri Gade Venkat Reddy shouted "We too want Justice".

I cannnot help. If you want to examine the papers, I will show you againg.

(Interruptions)

I am sorry I will go according to the rules. If you want you go through the papers again.

(at this stage all the Members hailing from Congress Party were on their legs and demanded an opportunity to speak).

Please do not prolong the issue. This is not good.

**శ్రీ డి. నాగేందర్** :- వారు మాట్లాడిన మాటలను రికార్డులోంచి తొలగించండి.

**Mr. Speaker** :- I am not guided by anyone. I will stick to the rules, please take your seats.

**శ్రీ జి. యాదగిరిరెడ్డి** :- అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని భోనగిరి మార్కెట్ చాలా పెద్దది. ఆ మార్కెట్ గత జనవరి మాసంలో వారం రోజుల పాటు, తిరిగి ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ఈ

రోజు వరకూ నడవడం లేదు. మార్కెట్ సెక్రెటరి సాయిబాబా మార్కెట్ నడవకుండా చేశారు. ఆ మార్కెట్ సెక్రటరి అయిన సాయిబాబా గారు వర్తక సంఘానికి ఏజెంట్‌గా వ్యవహరిస్తూ క్రయ విక్రయాలు జరగకుండా చేశారు. ఈ విషయమై మేము జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అధికారి అయిన మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టరకూ లెటర్స్ వ్రాశాం. వారు చర్చించినప్పటికీ ఇంకా మార్కెట్‌ను ఓపెన్ చేయలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని మార్కెట్‌ను ఓపెన్ చేయించాలి. అక్కడ 200 మంది హమాలీలు, 70 మంది బండ కార్మికులు మార్కెట్‌ను మూసివేసిన మూలంగా పనులు లేక నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా సరుకులు అమ్ముకోలేని పరిస్థితులలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ మార్కెట్‌ను ఓపెన్ చేయించేందుకు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా, దయచేసి మా మాట వినండి, వారు తమను కూడా తప్పుదారి పట్టిస్తున్నారు.

**Mr. Speaker** :- Yes, it was examined in the presence of Deputy Speaker.

(Interruptions continued from Sri. M. Kodanda Reddy)

I am sorry. Don't prolong the time.

శ్రీ యం. కోదండరెడ్డి :- మా మాట వినండి. వాస్తవాలు బయటికి వస్తాయి. ఇది మా ఒక్కరి సమస్య కాదు. మొత్తం శాసనసభకు సంబంధించిన వ్యవహారం...

**Mr. Speaker** :- Yesterday, I was not here and the Deputy Speaker has examined the records.

(Interruptions)

Please take your seats.

శ్రీ నారె వెంకటరెడ్డి :- నిన్న మమ్ముల్ని చాలా అవమానపరిచారు..... చాలా అమానుషంగా వ్యవహరించారు........

**Mr. Speaker** :- You say whatever you want I don't mind.

శ్రీ నారె వెంకటరెడ్డి :- ఈ విధంగా మా హక్కుల్ని కాలరాయాలని ప్రయత్నం చేయడం జరిగింది. బ్రైర్మన్‌గా వుండి సంఖ్యాబలంతో మా హక్కుల్ని కాలరాచే ప్రయత్నం జరిగింది. మమ్ముల్ని అగౌరవపరచే పని జరిగింది నిన్న..... మమ్మల్ని బెదిరించి ఈ సభను నడుపుకోవాలంటే మమ్ముల్ని గెంటివేయండి కాని ఈ విధంగా మా హక్కుల్ని కాలరాస్తే సహించేది లేదు....

**Dr. Abdul Rahman. S.** :- They have insulted the Chair yesterday and again they are insulting the Chair.

(ఇంటరప్షన్స్)

10.30 ఉ॥ శ్రీ ఎం. కోదండరెడ్డి:- బలం వుంది కదాయని మమ్మల్ని మాట్లాడే పద్ధతి మంచిది కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- మీ చేతుల్లో వున్నాం. మీకు హక్కు ఉన్నది. యీ రకంగా అప్రజాస్వామికంగా చేయడం మంచిది కాదు. ఆవేశపడాల్సిన అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడతారు. You do not have any prcedure, you do not know the importance of the time. If any body says some thing you will react. I had categorically said that I am going according to the rules. Yesterday some thing has happened on the Floor of the House and I was not in the Chair. In the presence of Deputy Speaker...

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా,

(Interruptions)

**Mr. Speaker :-** Let me complete first. With regard to that some papers have been examined by the Leaders of the House. You may not be there but in the presence of the Deputy Speaker records have been verified. So in that context he wanted to know some thing. For that what objection you will have?

శ్రీ గాదె వెంకటరెడ్డి :- చాంబర్‌లో చెప్పడానికి ప్రయత్నం చేశాము. కాని చెప్పలేకపోయాము. ఒక నిముషం మాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ఏమి చెప్పతారు?...

శ్రీ గాదె వెంకట రెడ్డి :- ఏమి చెప్పతారంటే ఎట్లా? ........

**Mr. Speaker :-** Why do you want to repeat it again and again. ఏదైనా ఇష్యూ గురించి రేజ్‌చేస్తే రికార్డు చేయవచ్చు. ఇష్యూ గురించి కాదు వారు అడిగేది. This is not good. If I give you opportunity they will again ask.

**Sri Gade Venkat Reddy :-** We have got highest regard for the Chair. Let me say a few words. మీరు నిన్న వుంటే యీ సంఘటన జరిగి వుండేది కాదు. చాలా బాధ పడి వుండేవారు.

**Mr. Speaker :-** Every body knows it but no body respects the Chair. Let us have a discusion on it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మీరు అవకాశం యిచ్చారు కదా యని అడుగుతున్నాము. వారు మాట్లాడినందుకు మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :- ఏమి మాట్లాడతారు? నిన్న మాట్లాడిందే మాట్లాడతారు. Whatever has happened yesterday, it is over. Why do you want to raise it again? Yes, (addressing congress benches) you also speak. You are not interested in the agenda listed for today. This is very bad.

**Sri Gade Venkat Reddy :-** I do not want to go into controversial matters. Please bear with me for two or three minutes.

**MR. Speaker :-** I do not want to listen to your words, you say whatever you want. There must be some limit to it.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- నిన్న జరిగిన విషయం పరిపూర్ణంగా ఎక్స్‌ప్లేన్ చేసి చెపుతున్నారు. మీరు అంటే అత్యంత గౌరవం ఉంది. స్పీకరు స్థానం అంటే గౌరవం వుంది. కాని నిన్న జరిగినది రెండు మాటల్లో మనవి చేస్తాను.

**Mr. Speaker :-** Speaker and the Panel Chairman are one and the same as long as they are in the Chair. As long as the Panel Chairman is in the Chair he is equivalent to the Speaker.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- నిన్న డిప్యూటీ స్పీకరుగారున్నారు. శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారు లేచి జీరో అవర్‌లో హౌసును 15 నిముషాలు బ్రేక్ చేసి చర్చించి, రికార్డును పరిశీలించాలని, తప్పు వుంటె, ఒప్పు వుంటె నిర్ణయం చేయాలని సజెషన్ చేశారు. అందుకుగా డిప్యూటి స్పీకరు గారు అంగీకరించారు. తరువాత డిప్యూటీ స్పీకరుగారి స్థానంలో మంచి వాడు - ప్యానెల్ స్పీకరుగా శ్రీ జి. అప్పల సూర్యనారాయణగారు వున్నారు.

(Interruptions from Treasury Benches)

**Mr. Speaker :-** I will permit one after the other, please take your seats. (addressing the Telugudesam Benches) You note down whatever he says then you can react on the same.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- మేము ఏది అయితే డిప్యూటి స్పీకరు గారు ఎస్యూరెన్సు ఇచ్చారో, దానిని జీరో అవర్ అయిన తరువాత మేము అడగడం జరిగింది. ప్యానెల్ ఛైర్మన్ ప్రొసీజరు ప్రకారం నడుపలేదని మనవి చేస్తున్నాను. మేము ప్రొటెస్టు చేస్తున్నాము; రికార్డు చూడాలని మేము చెప్పాము. సభను ఎడ్జరన్ చేసి, బ్రేకువేసి, స్పీకరు స్థానానికి గౌరవం వుంది. కాబట్టి, డెప్యూటి స్పీకరు గారు ఆదేశాలు యిచ్చారు. ఎస్సూరెన్స్ ఇచ్చారు కాబట్టి మేము అడిగాము. దానికి భిన్నంగా ప్యానెల్ ఛైర్మన్‌గారు అవకాశం యివ్వకపోతే మేము ప్రొటెస్టు చేసి వాకౌట్ చేయడం జరిగింది. అదే విషయాన్ని మేము ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పాం. యీ విషయాలన్ని క్షుణ్ణంగా స్పీకరు గారి దృష్టికి తీసుకు వచ్చి, సభా హక్కులకు సంబంధించిన

సందర్భముగా డబ్బు పంచుతున్నట్లు
వచ్చిన వ్యక్తి ఫోటో పత్రికలో వచ్చిన దానిపై.

విషయాలు ఉన్నాయి కాబట్టి, స్పీకరు గారి గౌరవానికి సంబంధించినది, ఛైర్మన్ గౌరవానికి సంబంధించినది, అన్ని విషయాలు చర్చించి తెలియపరచాలనుకున్నాం. కాని నిన్నటి సంఘటన ఆంధ్రదేశ శాసన సభ్యుల వ్యవహారాల్లో యిటువంటి పద్ధతి జరుగలేదు. ఓకార్డు తీయండి? నిన్న జరిగిన సంఘటన చాలా దారుణమైన సంఘటన. సభా సంప్రదాయాలకు వ్యతిరేకంగా వున్నది. ఛైర్‌ను కూడా అగౌరవపరచే పద్ధతిలో చేశారని మనవి చేస్తున్నాను. మీరు ఛైర్‌లోకి వస్తే మేము వుండమని చెప్పాము. మీరు వచ్చాక తమరు నిర్ణయం తీసుకుంటారని మనవి చేశాము. లాస్టు వర్డు......

(ఇంటరప్షన్స్)

నేను మొదటి నుంచి చెప్పాను. యీ విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి స్పీకరు గారికి వదిలివేస్తామని, సభా హక్కులకు సంబంధించిన విషయం అన్నాము. అధ్యక్ష స్థానాన్ని గౌరవించవలసిన అవసరం వున్నది. స్పీకరు గారితో సంప్రదించిన తరువాత నిర్ణయానికి రావడం జరుగుతుందని ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పాము. అలా నిర్ణయం తీసుకున్నాము. ప్యానెల్ ఛైర్మన్ గారు వుంటే ప్రొసీడింగ్సులో పాల్గొనడం లేదని చెప్పాము. ఆ విధంగా సభా సంప్రదాయాలకు విరుద్ధంగా మీరు నిర్ణయం తీసుకున్నారు. ఎలా నిర్ణయం తీసుకున్నారు? మీటింగు పిలవండి? అందరం కూర్చుందాము; మాట్లాడుకుందాము. అందరి శాసన సభ్యుల హక్కులను, గౌరవాన్ని నిలబెట్టడానికి మనం అందరం ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. We will leave it to the discretion of the Chair.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ వెంకట రెడ్డి గారు తమ పార్టీ తరపున యీ శాసన సభ కార్యక్రమాలను అత్యంత హుందాగ, నిబంధనలకు అనుగుణంగా స్పీకరు గారు పాటిస్తూ నడపాలని స్పష్టంగా చెప్పడం చాలా సంతోషకరంగ వున్నది. ఇవాళ వారు గాని, అవతల పక్షంగాని, ఏ పక్షం వారు అయినా శాసన సభ యొక్క నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించిన నాడే యీ శాసన సభ యొక్క ఉపయుక్తం, ప్రయోజనం ప్రజలకు అందుతుందని మనవి చేస్తున్నాను. నేను కేవలం ఉపన్యాసం చేయదలచుకోలేదు. తమరు అనుమతి ఇచ్చారు కాబట్టి మాట్లాడుతున్నాను. ఏమైనా కొరవడింది అంటె, క్రమశిక్షణ కొరవడిందనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తున్నది. బయట ప్రపంచం అంతా గుర్తించవలసి వుంది. కారకులు ఎవరు? ఎన్నిసార్లు జరిగినప్పటికీ తిరిగి తిరిగి క్రమశిక్షణకు భంగం ఎందుకు జరుగుతోందని ప్రజలు చూస్తున్నారు. ఇప్పటికి అయినా ప్రజాభిప్రాయాన్ని మన్నించి అందుకు అధ్యక్షుల వారి అనుమతితతో వారి అభిప్రాయం ప్రకారం నడుచుకుంటే తప్ప యీ శాసన సభ యొక్క కార్యక్రమాలు ముందుకు పోవు. ఇప్పుడు కూడా నిన్న జరిగిన ఉదంతాన్ని పునశ్చరణ చేసుకోవలసిన సందర్భంలో, ఒకవేళ అ పక్షం నుంచి జరిగినా, గవర్నమెంటు నుంచి జరిగినా, కథా కమామీషు ఏమిటి; ఏమి జరిగింది; ఏమి ఫలితం వచ్చింది అని అడిగితే దానికి తమరు సమాధానం చెపితే, ప్రసంగాల తరువాత మీకు అవకాశం యిస్తామని చెపితే మాకు గాని, మా మిత్రులకు గాని అభ్యంతరం వుండనక్కర లేదు. వారూ, వీరు లేచి చెప్పినా, తరువాత స్పీకరు గారు నిర్ణయం చేస్తారు. విన్న తరువాత మాట్లాడాలి. వారు చెప్పకుండానే మేము అడగడం, శాసన సభ క్రమ శిక్షణకు స్పీకరుగారి అభిప్రాయానికి వ్యతిరేకంగా పోవడం న్యాయం కాదు.

10.40 ఉ॥ అందుకొరకే జరిగిందేదో జరిగింది. ఇప్పటికయినా అవతలి పక్షం మేల్కొన్నారు. శాసన సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత వారి మీద ఉందని కూడా వారు ఒక విధంగా హెచ్చరిక చేస్తున్నారు. నేను దానిని సంతోషంగా స్వీకరిస్తున్నాను. వారయినా, మేమయినా, ఎవరయినా సరే సందర్భం వస్తే హక్కుల కోసం పోరాడుదాం. అనవసరంగా, అసంబద్ధంగా అల్లరి చేయ్యడం, పట్టుబట్టడం, సభా కార్యక్రమాలు కుంటుపరచడానికి చూడడం చాలా పొరపాటు. ఇప్పటికయినా సమాప్తం చేసి, నిన్నటి విషయాలు మళ్లీ ఇప్పుడు ప్రసంగించే అవసరం లేదు. స్పీకర్ గారి చేంబర్‌లో సందర్భోచితంగా మాట్లాడుతాము. దాని గురించి అధ్యక్షులుగా మీరే నిర్ణయం తీసుకోండి. తిరిగి మన కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగనిద్దాము. ఈ చర్చ సమాప్తం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య :- (నిడుమోలు) అధ్యక్షా, శాసన సభలో మన కార్యక్రమ నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పరిణామాలు మనం చూస్తూనే ఉన్నాము. పదే పదే మేము చెబుతూనే ఉన్నాము. తమ దృష్టికి తెస్తూనే ఉన్నాము. నిన్న జరిగిన విషయానికి వస్తే - మామూలుగా అధ్యక్ష స్థానాన్ని గౌరవించడం, స్పీకర్ గారి ఆదేశలను బట్టి సభనడవనివ్వడం, సభా కార్యక్రమాలు నిర్వహించడం అనేది జరగవలసి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఆ రకంగా జరగాలి. అటువంటిదేమో పట్టించుకోకుండా స్పీకర్ గారు లేచినా, అందరూ కూర్చుని వినాలని ఉన్నా, ఆ నియమం ఉన్నప్పటికీ స్పీకర్ గారిని అగౌరవంగా మాట్లాడడం జరుగుతూ వస్తోంది. నిన్న జరిగిందే అదే. ఆ విధంగా స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచారని మా అభిప్రాయం. ఈ విషయాన్ని మాత్రం మేము సహించము. స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచే పరిస్థితివస్తే మేము ఏ మాత్రం సహించము. ఈ రోజు పరిస్థితి చూస్తే, ఈ యొక్క సభా కార్యక్రమాలు నిర్వహించడంలో ఇటు వైపునే కాకుండా అటు వైపున కూడా బాధ్యత కలిగి ఉండాలి. అది కూడా ఈ రోజు సక్రమంగా లేదు. అందువల్ల పద్ధతి ప్రకారం నిర్వహించాలి తప్ప వేరే పద్ధతి ఆలోచించడానికి వీలు లేదు. ఇప్పటికయినా ఇంత చర్చ జరిగింది కాబట్టి, ఇక మీదట సభా కార్యక్రమాన్ని స్పీకర్ గారి ఆదేశాల ప్రకారం మన నియమాల ప్రకారం జరగడానికి అందరూ సహకరించాలి. తమరు ఆలోచించండి. ఈ పరిణామాలు వెంటనే ఆలోచించండి. మా అందరినీ పిలవండి. ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి, అభిప్రయాలు విని ఆ తరువాత మీరు ఏ నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాము. ఆ విధంగా అందరం కలసి, సభా కార్యక్రమాలను పద్ధతి ప్రకారం నడుపుకుందాము అని మా ఉద్దేశం.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, నిన్న జరిగినటువంటి దానిలో రెండు అంశాలున్నాయి. ఒకటి, స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచే విధంగా కొన్ని మాటలు అనడం జరిగింది. శాసన సభలో కాకపోయినా, బయట రియలైజ్ చేసి కాంగ్రెస్ పార్టీ సభానాయకుడు, వారంతా మాట్లాడడం జరిగింది. అదే కాకుండా గౌరవ అప్పల సూర్యనారాయణగారు అధ్యక్ష స్థానంలో ఉండగా మాట్లాడడం జరిగింది. పత్రికలలో చూశాను. వార్త వచ్చింది. ప్యానల్ స్పీకర్‌గా వారు ఉన్నంత వరకూ శాసన సభ కార్యక్రమాలలో పాల్గొనము అనే విషయం వచ్చింది. ఇది సరైన ఆలోచన కాదు. స్పీకర్ స్థానంలో ఎవరున్నా, ఏ పార్టీ వారున్నప్పటికీ కూడా, ఆ గౌరవాన్ని కాపాడడంలో కొంత వైఫల్యం చెందారు. అది పునరావృతం కాకుండా చూడవలసిన

అవసరం ఉందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మిత్రులకు మనవి చేస్తున్నాను. రెండవ విషయం: మరియాదాస్‌కి సంబంధించినది. ఒక విచిత్రమైన వ్యక్తి దాపురించాడు. దానికి సంబంధించి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీతో కాకుండా, కొందరు పత్రికాధిపతుల నైపుణ్యం కూడా ఇందులో కనిపిస్తోంది. కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్లు. రెండు ఎడ్జెస్ కూడా చాలా చాలా పదునుగా ఉన్నాయి. గౌరవ అశోక్ గజపతిరాజు గారిని ఎప్పుడూ అగౌరవపరచలేదు. ముఖ్యంగా శ్రీమతి లక్ష్మీ పార్వతి గారు మాట్లాడేటప్పుడు రాజుగారి గురించి మాట్లాడేటప్పుడు ఏ విధంగా సంబోధించి మాట్లాడారన్నది కూడా అందరూ పరిగణనలోకి తీసుకోవాలి. ఆ నమ్మకంతోనే, ఆ గౌరవంతోనే మేమిద్దరం కూడా ప్రివిలేజ్ పిటిషన్ పెట్టాము. దాని మీద చర్చ కావాలని మేము కోరలేదు. చర్చ కోరితే, ఆ సభ్యుడు లేచి చర్చ కోరితే మళ్లీ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది. ఈ అంశం తమరి ముందు ఉంది. మేము స్పష్టంగా మనవి చేశాము. శాసన సభలో జరిగిన చర్చలలో దీనిని పూర్తిగా విశ్లేషణ చేసి, కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా డిమాండ్ చేసిందంటే అశోక్ గజపతి రాజు గారు రాజీనామా చెయ్యాలి. లేదా వారిని సస్పెండ్ చెయ్యాలని ఆలోచన చేశారు. అది సరైనది కాదు. అని మేము రికార్డుకు పోయాము. అశోక్ గజపతిరాజు గారిని ఆ విధంగా డిమాండ్ చేసే అవసరం లేదు. చాలా స్పష్టంగా చెప్పాము. కానీ ఒకటి ఉంది. మాకు అర్థం కానిది ఒకటుంది. అల్లరిలో సరిగ్గా వినపడలేదు. డబ్బులు పంచుతున్న వ్యక్తి ఈ మరియాదాసేనా లేక ఇంకొకరా? ఈ చిక్కు ఉంది. అతను కాంగ్రెస్ పార్టీ అనే అభియోగం వల్ల ఈ కథ వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారని ముఖ్యమంత్రి గారు, అశోక్‌గజపతి రాజుగారు చెప్పిన సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో లేదే. పరిపాలించేది తెలుగుదేశం పార్టీనే. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి డబ్బులు పంచుతున్నాడు అంటే, అధికారంలో మీరే ఉన్నారు కనుక, ఎలక్షన్ రిజల్ట్ రాకముందే ఈ నేరం కాబడింది కనుక Who is that person? Why he has not been arrested? What is his identity? ఈ విషయాలు గోప్యంగా ఉంచబడినాయి కనుక బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మూవ్ చేశాము. రికార్డ్ పరిశీలించాము. దానిలో ఏమీ లేదని స్పష్టంగా చెబుతున్నాము. కానీ అసలు ఆ విషయాన్ని మొత్తం పరిగణనలోకి తీసుకుంటే ఖచ్చితంగా మేము ఇచ్చిన రిప్రజంటేషన్ గతి ఏమయిందో మీరు చెబితే, దాని తరువాత ఏదయినా మాట్లాడుతాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- అధ్యక్షా, శాసన సభ గౌరవాన్ని, అదే విధంగా స్పీకర్ గారి గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి శాసన సభ్యుడి మీదా ఉందని నా అభిప్రాయం. పోయిన సారి జీరో అవర్‌లో నేను ఈ అంశాన్ని ప్రస్తావించాను. ఆ సమయంలో నేను 'వార్త' పత్రికలో వచ్చిన వార్తను చూపిస్తూ, అశోక్ గజపతి రాజుగారు ఈ విధంగా ఎల్లో జర్నలిజం పేరుతో శాసన సభను దూషించారు. శాసన సభలోకి రాలేని, అర్హత లేని ఒక పత్రికను విమర్శించడం సమంజసం కాదు అనే ధోరణిలో వారి సభ్యతను కీర్తిస్తూనే, వారి సంస్కారాన్ని కీర్తిస్తూనే. పత్రికల పట్ల వారికున్న గౌరవాన్ని కొనియాడుతూనే, ఈ విషయాన్ని నేను ప్రస్తావించడం జరిగింది. నేను అడిగేది ఒకటే. ఈ మరియాదాస్, ఆ మరియాదాస్ ఒకరేనా? ఆ రకంగా కాకపోతే ఎల్లో జర్నలిజం క్రిందకు రాదు కదా? ఆ విధంగా ప్రూవ్ చెయ్యాలని అడిగాము. అంతే

కానీ కించపరిచే ఉద్దేశం కాదు. దీనికి ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచినప్పుడు వివరణిస్తే, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- అధ్యక్షా, నిన్న జరిగిన చర్చకు సంబంధించి రిజల్ట్ ఏమి జరిగిందో తెలుసుకోడానికి సభ్యులు అడిగితే తమరు దయతో అనుమతించారు. ఏమి మాట్లాడుతున్నారో అనేది వినకుండానే, సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడరాదు అనే వాదనకు వస్తే, నిన్న అశోక్ గజపతి రాజు గారు గంట సేపు సభలో లెరు. గంట సేపు వారిని కించపరిచే విధంగా ఆయన మీద లేనిపోని నిందలు వేశారు. వాస్తవానికి ఈ సభలో చట్టాన్ని, ప్రొసీజర్‌ని......

(ఇంటరప్షన్స్)

శ్రీ నాదె వెంకట రెడ్డి :- అధ్యక్షా,.....

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- కొంచెం ఓపిక పట్టండి. అధ్యక్షా, చట్టంలో ఏముంది. ప్రొసీజర్ ఏముంది అని ప్రతిసారీ గుర్తు చేసుకోవడం తప్ప అయితే మనం కూడా ఆలోచించాలి. ఈ సభలో కానీ బయట కానీ హుందాగా ప్రవర్తిస్తున్న వ్యక్తి మీద లేనిపోని ఆరోపణలు గంట సేపు చేశారు. దానికి జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. ఇది కరెక్ట్ కాదు. సభ జరగనివ్వాలి. మీ అనుమతితో సభ్యులు అడుగుతుంటే మధ్యలో వాదన ఎందుకు?. అసలు సభ జరగాలని లేదు. పేనల్ స్పీకర్ మీద ఒక మాట బయట అన్నారు. పేనల్ స్పీకర్‌గా ఆయన ఉంటే సభకి రాము అన్నారు. అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్. ఛైర్‌లో ఎవరున్నా గౌరవించవలసిన అవసరం ఉంది. గతంలో కూడా అప్పల సూర్యనారాయణ గారిని ఇబ్బందికి గురిచేశారు. ఆయన మనస్తాపానికి గురి అయినారు. ఆయన ఛైర్‌లో ఉంటే రాము అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అన్నారు. ప్రజలచేత నిజంగా ఎన్నిక కాబడి ఉంటే, చట్టసభలో ప్రజల సమస్యల గురించి చర్చించే బాధ్యత ఉంది. ఏదో సాకుతో సభలోకి రాకూడదు అంటే దేవుడు కూడా ఏం చెయ్యలేడు.

శ్రీ ఎం. కోదండ రెడ్డి :- అధ్యక్షా, అశోక్ గజపతిరాజు గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వారే డబ్బులు పంచారు అని అన్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- ఆల్‌రెడీ రికార్డ్ చూశారు. మీరు లేకపోవచ్చు కానీ వారు చూశారు.

**Sri P. Ashok Gajapathi Raju** :- Speaker Sir, there are two angles to this problem. On is to my mind, it is a breach of privilege, that too, not an ordinary breach. All Parliamentarians know that reflections ar not to be caused on the Chair. Chair is the repository of the House. You are our Representative irrespecive of the fact whether we are in the Ruling Party or in the Opposition Party or Independent Members. You represent this august House. I draw your attention to 'Kaul and Shakdher' (Page 248) which gives examples of speeches and writings which have been held to constitute

a breach of privilege and contempt of the House. They have been categorisd. The second one is reflection on the character and impartiality of the Speaker in the discharge of his duties. So, to my mind, if anyone of us - irespective of our status as Member of this august House - is casting reflections on the Chair, it is a clear breach of privilege. There are no two opinions about it.

Now, according to Gade Venkata Reddy garu, if the Speaker is impartial or partial, it is an another problem. Now, if anybody has mis--used the office, there are ways of raising it. If a Panel Speaker does hypothetically behave and deviate from the Parliamentary practices, there are ways of bringing it to the notice of either the Speaker or the Deputy Speaker. But this is not done. In the open House, casting reflections on the Chair is nothing but utter contempt of this august House as a whole and contempt of this House completely. This is my submission. If the contempt goes, that is a different matter.

The Panel Speaker has in his wisdom, referred it suo moto to the Privileges Committee. I am sure, they will examine it and after due enquiry report back to the House. There should not be any problem in that.

The second angle is as to the incident that has occured or alleged to have been occured in the election. As far as the State Government goes, the State Government is not going to encourage anything unlawful. You are also aware that there is an Election Commission which is responsible for conduct of free and fair polls. All the Hon'ble Members are aware taht any problem, if there, has to be raised before the Election Commission. I submit to this august House that Sri Mariadas has also raised this issue with the Election Commission which will take its decision on it. I don't think that it is right that we go into that issue.

(Interruptions)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- యాజ్ ఎ రెస్పాన్సిబుల్ మినిస్టర్ కాంగ్రెస్ పార్టీవారని చెప్పారు. మరి ఎందుకు అరెస్టు చేయలేదు.

**Mr. Speaker** :- Let him complete. They have verified the records. Your leaders have verified the records. Please take your seat.

(Sri K. Lakshminarayana was still on his legs)

**Sri P. Ashok Gajapathi Raju** :- Do they not want me to say Sir? Having felt that it is not a fact, they countered it. OK. Fine. Anyway, the matter is before the Election Commission. They will take care of it. They are expected to take care of it.

**Sri Ch. Vidyasagar Rao :-** Point of clarification Sir.

**Mr. Speaker** :- What clarification you seek? Let us go to Agenda.

**Sri Ch. Vidyasagar Rao :-** We are not accusing anything. ఎలక్షన్ కమీషన్ ఎలక్షన్ రిజల్ట్సు ఎనౌన్స్ చేసిన తరువాత ఇంకా ఏదయినా జరిగితే దానిలో ఉంటుంది.

**Mr. speaker :-** Now, the issue is not Mariadas.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- మరియదాసు కాదు సర్. ఒక ఇస్యూ ఏమంటే రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవనీయులు అశోక్‌గజపతిరాజు గారికి, రెవిన్యూ మినిస్టర్ గారికి పూర్తి నమ్మకం కలిగిందేమంటే డబ్బులు పంచడం జరిగిందని. ఎవరు పంచారన్నది సమస్య. యాక్షన్ ఎందుకు తీసుకోవడం లేదు.

**Mr. Speaker** :- Let us not deviate. Let us not deviate.

(At this juncture. Sri Gade Venkata Reddy rose on his legs and attempted to speak)

(Interruptions)

కోర్టుకు వెళ్లండి బెటర్. That is not the issue Venkata Reddy garu. I have permitted with regard to certain things. Please hear me.

**Sri Gade Venkata Reddy :-** How does it concern with the privilege?

**Mr. Speaker :-** It is not for discussions please.

**Sri Gade Venkata Reddy :-** It does not amount to privilege Sir. I request to consider this aspect. మమ్ములను చెప్పనివ్వకపోతే ఎలా? వారు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేసిన తరువాత చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది.

**Mr. Speaker** :- You see the proceedings. Notice was given by certain members...

**Sri Gade Venkata Reddy** :- We are not going into yesterday's controversy.

మిస్టర్ స్పీకర్ :- ఫస్ట్ హియర్ మి.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశారు.

**Mr Speaker** :- Please hear me. Notice may be given by different persons with regard to certain thing on privilege. It is under examination. When notice is allowed on the Floor of the House, you can resort to discussions and you can say whether it comes under privilege or not. This is not the time to discuss on it.

**Sri Gade Venkata Reddy** :- He has not moved Privilege Motion. Not the discussion. He has gone on record.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మంత్రి గారు చెప్పారు కాబట్టి ఒకసారి మెన్షన్ చేయనివ్వండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- సర్ మాకు ఒకసారి చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- నోటీసు ఎలా చేశామో లేదో, మీకు ఇంకా తెలియదు. చెప్పండి, ఇది మాట్లాడుకుందాము. అజెండా ఎందుకు?

(అంతరాయం)

Let us continue this issue only. When you are not interested in the Agenda, why should I?

**Dr. Abdul Rehman .S** :- We are all interested Sir. Let us go to Agenda.

**Mr. Speaker** :- People are watching as to who is interested in the Agenda.

శ్రీ పి. రామస్వామి :- (మహారాజ్‌గంజ్) అధ్యక్షా, కేవలం వీరి మీదే అసెంబ్లీ నడుస్తున్నదా? మాకు అవకాశం రాదా? జీరో అవర్ లేదా? మాకు ప్రజలు సమస్యలు లేవా? మా హక్కులను కాపాడండి. మమ్ములను రక్షించండి. మాకు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వండి. ఒక సమస్య పట్టుకుని సమయం అంతా వారికే కేటాయించడం కాదు. దీని కోసం ఎంత టైం తీసుకుంటారు?

**Mr. Speaker** :- You are right. You will get Zero Hour.

**Sri Gade Venkata Reddy** :- Wild allegations have been made....

**Mr. Speaker** :- They are not allegations. You are not following the procedure.

**Sri Gade Venkata Reddy** :- Let me say. మేము మాట్లాడకుండానే మీరు చెబితే ఎలా? మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత కూడా ఏమిటి సర్?

**Mr. Speaker** :- OK. I have no objection. If you consider that it is an allegation, you talk.

**Sri Gade Venkata Reddy** :- We have got our own opinion sir. దీనిలో క్లియర్ కట్‌గా ఉంది. విద్యాసాగరరావు గారు చెప్పినా, సి.పి.ఎం. వారు చెప్పినా మేము చూశాము. నిన్న జరిగిన సంఘటన మీద క్లియర్ కట్‌గా ఒక ఒపీనియన్‌కు వచ్చాము.

మిస్టర్ స్పీకర్ :- నిన్నటి సంఘటన మీద చెప్పకండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- వారు చెప్పినట్లు సభా మర్యాదలకు, గౌరవానికి భిన్నంగా ప్రవర్తించినట్లయితే, వారు ఇంపార్షియల్‌గా బిహేవ్ చేసినట్లయితే డెప్యూటీ స్పీకర్ గారికో లేక స్పీకర్ గారి ఛాంబర్‌కో రిపోర్టు చేయవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

**Mr. Speaker** :- Yes. You have been saying several times. You also worked as Chairman for some time.

**Sri Gade Venkata Reddy** :- The attitude of the Panel Speaker is partial. We have got every right to oppose it. That does not come under privilege. Everybody has got right to protest against the attitude of the Panel Speaker. If offence is committed under section 117 of the IPC, you can book a case against the culprit. You can charge-sheet. That is the law relating to election. That is provided under the People's Representation Act. Let them take action under it. దీని విషయం మీద నేను ఇదివరకు రెయిజ్ చేసి చెప్పాను. జరిగిన సంఘటన మీద ఛాంబర్‌లోకి పిలిపించి మాట్లాడండి. మాట్లాడతాము. హౌస్ టైం వృధా చేయకుండా ఒక పద్ధతికి వస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

11.00 ఉ॥ **Sri P. Ashoka Gajapathi Raju** :- Speaker Sir, our intention is to run this House smoothly by protecting the rights of every Hon'ble Member of this august House. If any Member gets-up and abuses the Chair whetehr he is the Speaker, Deputy Speaker or Panel Chairman, what the Member in the Chair does Sir? The Member in the Chair is also entitled to protect the dignity of the Chair. There is nothing wrong in protecting the Chair and refering the matter suo-motu to the Privileges Committee. It is for the Privileges Committee to investigate and report back to the augst House. I don't quite understand that why the Members should afraid when they have not committed any crime.

**Sri K. Bapi Raju** :- We ar not afraid.

**Sri P. Ashoka Gajapathi Raju** :- Why should the Members be frightened. The reason is very simple.

## జీరో అవర్

**శ్రీ టి. జీవన్ రెడ్డి** :- (జగిత్యాల) అధ్యక్షా, పంచాయతీ రాజ్ మంత్రి గారికి సంబంధించిన విషయం. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కొరకు ఆయువు పట్టు అయిన పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరచాలనే భావంతో 73వ రాజ్యాంగ సవరణ సూచనకు అనుగుణంగా పంచాయతీ రాజ్ చట్టం 13/94ను 21-04-94 నాడు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆమోదించిన తరువాత అమలులోకి తీసుకరావడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో పంచాయతీ వ్యవస్థకు ఎన్నికల నిర్వహణతో బాటుగా, పంచాయతీ రాజ్ వ్యవస్థ స్వచ్ఛందంగా పని చేయడానికి ఈ చట్టంలో అవకాశం కల్పించడం జరిగింది. ఈ చట్టం ప్రకారంగా పంచాయతీ రాజ్ స్టేట్ ఎన్నికల కమీషన్ ఏమి నిర్ణయం తీసుకొన్నా, ఆ నిర్ణయాన్ని పరిశీలించే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, ఏ వ్యవస్థకు కూడా లేదనేది నిర్వివాదాంశం. ఈ పరిస్థితిలో స్వతంత్ర ప్రతిపత్తి కాబడిన పంచాయతీ రాజ్ ఎన్నికల కమీషన్ యొక్క విధి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం తమకు అధికారం లేకున్నప్పటికి కూడా జోక్యం చేసుకోవడం కేవలం అధికార దుర్వినియోగం అని చెప్పక తప్పదు. కరీంనగర్ జిల్లా గంభీరావు పేటకు సంబంధించి మల్లుగారి పద్మ మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యురాలిగా ఎన్నికయిన తరువాత నిర్వహింపబడ్డ సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆమె గెలవడం జరిగింది. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారంగా ఏ అభ్యర్థి కానీ రెండు పదవులు నిర్వహించడానికి వీలు లేదు. ఎవ్వరయినా ఒకే అభ్యర్థి రెండు పదవులలో చివరి పదవికి ఎన్నిక కాబడ్డ 15 రోజుల లోపల ఏదయినా ఒక పదవికి రాజీనామా చేసే అవశ్యకత వున్నది. ఈ మల్లుగారి పద్మ ఎం.పి.టి.సి.కి ఎన్నికయిన తరువాత గ్రామ పంచాయతీ సర్పంచ్ 21-10-95 నాడు ఎన్నిక కావడం జరిగింది. 10-11-95 లోపల ఆ అమ్మాయి ఏదయినా ఒక పదవికి రాజీనామా చేయవలసిన ఆవశ్యకత వున్నది. కానీ ఆ సదరు అభ్యర్థి ఏ పదవికి రాజీనామా చేయకుండా రెండు పదవులను కొనసాగించడంతో దానికి సంబంధించి కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 15 రోజుల తరువాత తన విధి నిర్వహణలో భాగంగా ఆ రెండింటిలో ఎన్నిక కాబట్టి అభ్యర్థి పదవి ఒక దానిని రద్దు చేయవలసిన ఆవశ్యకత వున్నది. కానీ ఆ జిల్లా ప్రజ పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కానీ, సంబంధిత మండలాభివృద్ధి అధికారి కానీ, ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయకుండా రెండు పదవులలో ఎన్నిక కావడం జరిగినందున ఏదయినా ఒక పదవికి రాజీనామా చేయమని 25-2-96 నాడు ఆమెకు నోటీసు ఇవ్వడం జరిగింది. దానిని ఆమె లెక్క చేయలేదు. మరల 12-4-96 నాడు ఇంకో నోటీసు ఇవ్వడం జరిగింది. దానిని కూడా లెక్క చేయలేదు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారు వారి అధికారం నిర్వహించడంలో ఆవశ్యకత ఏమిటో కానీ 14-6-96 నాడు ఒక సూచన ఇవ్వడం జరిగింది. ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయలేదు. ఈ రెండు పదవులలో దేనిని కూడా ఖాళీగా ప్రకటించకపోవడంతో ఆ గ్రామస్థులు ఆందోళన చేయడంతో జిల్లా కలెక్టర్ గారు స్టేట్ ఎన్నికల కమీషన్ కు వ్రాయడం జరిగింది. అప్పుడు స్టేట్ పంచాయతీ రాజ్ ఎన్నికల కమీషన్ తాను జిల్లా కలెక్టర్ ఇచ్చిన రిపోర్టును పరిశీలించి తన అధికారంలో భాగంగా రూల్ 4, జి.ఒ.ఎం.ఎస్. నెం. 135, పంచాయతీ రాజ్, తేదీ 13-3-95కు అనుగుణంగా ఆమె ఎన్నిక కాబడ్డ సర్పంచ్ పదవిని రద్దు చేస్తూ కలెక్టర్ గారికి సూచన ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారు స్టేట్ పంచాయతీ

రాజ్ ఎన్నికల కమీషన్ ఇచ్చిన సూచనకు అనుగుణంగా సర్పంచ్ పదవిని రద్దు చేసి ఉప సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకోమని ఉత్తర్వు పాస్ చేసిన తరువాత రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు వారికి ఎలాంటి అధికారం లేకున్నప్పటికి కూడా స్టేట్ పంచాయతీ రాజ్ ఎన్నికల కమీషన్ విధి నిర్వహణలో జోక్యం చేసుకొంటూ జిల్లా కలెక్టర్ పాస్ చేసిన ఉత్తర్వులను స్టే చేయడం జరిగింది. నెబంర్ 6596/పిటిఎస్-2/1994 లో ఇది కేవలం పక్షపాత ధోరణితో తన విధి నిర్వహణలో భాగంగా లేకున్నపటికి కూడా అధికారం దుర్వినియోగం చేయడం జరిగింది.

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, 1994వ సంవత్సరంలో పంచాయతీ రాజ్ చట్టం సవరించిన తరువాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ఎన్కిల సంఘం విధి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం జోక్యం చేసుకొనే అవసరం లేదు. అదే విధంగా ఎన్నికయిన సభ్యులు కానీ, సభ్యురాంద్రుకానీ, వారి నియమ నిబంధనలకు లోబడి పని చేయాలి. వీటిలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోదు. గౌరవ సభ్యులు చెప్పిన అంశం నా దృష్టికి తీసుకు వస్తే పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ :- భారతి గారు మాట్లాడండి. జీవన్ రెడ్డి గారు కూర్చోండి. మీరు పేపర్ పంపించండి. నేను మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- ఎన్నికల కమీషన్ విధి నిర్వహణలో జోక్యం చేసుకొంటు న్నది. మంత్రిగారు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు.

11.10 ఉ॥ This is Zero Hour అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రావాలి.

**Mr. Speaker :-** Please sit down.

(Interruptions)

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, ఇది మరొక విషయానికి దారి తీస్తుంది. 18-2-96 నాడు ఉత్తర్వులు పాసయినా, మంత్రి గారి దృష్టికి రాలేదనడం సభను తప్పు త్రోవ పట్టించడమే అవుతుంది. దాన్ని రద్దు చేయమనండి. ఈ రకంగా పంచాయతీరాజ్ ఎన్నికల్లో జోక్యం చేసుకోవద్దు. సభకు ఎస్యూరెన్సు యివ్వమనండి.

మిస్టర్ స్పీకర్ :- యాదగిరి రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, చెంగప్పగారి పేరుతో ఆర్డరు వుంది.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- అధ్యక్షా,

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, పి.ఆర్. మిత్రా నేను పాస్ చేయలేదు అని చెప్పారు.

**Mr. Speaker :-** Mr. Gade Venkata Reddy Garu you are Deputy Leader of your party. You please tell him.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- అధ్యక్షా, నల్గొండ జిల్లా, భువనగిరి మార్కెట్టుతో నాలుగు మండలాలకు సంబంధం వుంది. అక్కడి వర్తక సంఘానికి, బండ్ల కార్మికులకు - బండ్ల కార్మికులు 70 మంది వున్నారు - కొన్ని సమస్యలు వస్తే మార్కెట్ సెక్రటరీ సాయిబాబ ఆ మార్కెట్టును బందు పెట్టారు. జనవరి లో వారం రోజులు బందు పెడితే నేను స్వయంగా పోయి జనవరి 24 నాడు వర్తక సంఘంతో, జనవరి 28 నాడు కార్మిక సంఘంతో చర్చలు జరిపాను. ఫిబ్రవరి 3, 10 తేదీలలో కూడా చర్చలు జరిపి, కలెక్టర్ గారికి మార్కెట్ ఎ.డి. గారికి లెటర్ కూడా వ్రాశాను. ఎ.డి. కూడా రెండుసార్లు చర్చలు జరిపారు. నాటి నుండి నేటి వరకు ఓపెన్ చేయకుండా వుండడం వల్ల, నాలుగు మండలాలలోని రైతులు తమ అవసరాలకు సరుకులను అమ్ముకోలేక యిబ్బందులు పడుతున్నారు. 200 మంది హమాలీ కార్మికులు, 70 మంది బండ్ల కార్మికులు ఈ బందు వల్ల యిబ్బందులు పడుతున్నారు. వర్తక సంఘానికి ఏజెంటుగా మార్కెట్ సెక్రటరీ సాయిబాబా పని చేస్తున్నారు. మార్కెట్ ఎ.డి. చెప్పినా వినడం లేదు. మార్కెట్ చేయించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి) :- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. పరిశీలించి త్వరగా మార్కెట్ ఓపెన్ చేయించడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి) :- ఇది గృహనిర్మాణ శాఖ మంత్రి గారికి సంబంధించిన యిష్యూ. గుంటూరు జిల్లా, క్రోసూరు మండలంలోని ఊటుకూరు గ్రామంలో 150 కుటుంబాలకు సంబంధించిన గృహాలు అగ్నికి ఆహుతి అయినాయి. ఆ కుటుంబాల వారు కట్టు బట్టలతో బయటపడడం జరిగింది. గృహనిర్మాణ పథకానికి సంబంధించి అనేక రూల్స్ వున్నాయి. ఈ రూల్సును అడ్డం పెట్టుకొని స్థానిక అధికారులు లబ్దిదారులను యిబ్బందులు పెడుతున్నారు. ఇంతవరకు వారికి ఇల్లు కట్టించుకోవడానికి అవకాశం కల్పించలేదు. వారు యిప్పటికీ, చిన్న చిన్న పందిర్లను వేసుకొని కాలం గడుపుతున్నారు. వేసవికాలం వస్తూ వున్నందున, వేసవి ఎండలను తట్టుకోవడానికి వారికి నిలువ నీడ కావాలి. వారికి సంబంధించిన పూర్వపు స్థలంలోనే ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతే పొసెషన్ సర్టిఫికేట్లు కావాలంటున్నారు. యం.ఆర్.వో. ఆఫీసులో డబ్బు యిస్తేనే ఈ సర్టిఫికేట్లు లభ్యం అవుతున్నాయి. అడంగల్ సర్టిఫికేట్లు కూడా కావాలని నిబంధనలు పెడుతున్నారు. సాధారణంగా హరిజనవాడల్లో, పూర్వంనుండి, వారి తాత ముత్తాతల కాలం నుండి నివాసం వుంటూవున్న స్థలాలు వుంటాయే తప్ప భూకామందుల స్థలాలను దురాక్రమణ చేసిన స్థలాలు మాత్రం కావు. అందువల్ల రూల్సును సడలించి వారికి పొసెషన్ సర్టిఫికేట్లు యిప్పించి, గృహనిర్మాణం చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) :- గౌరవ సభ్యురాలు ఫర్దర్ యిన్ఫర్మేషన్ యిస్తే నేను సంబంధిత మంత్రి గారికి యిచ్చి న్యాయం జరిగే విధంగా చూస్తాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, రాష్ట్రంలో ఐటిఐ సంస్థలను మైనారిటీలకు

చెందిన కొన్ని వర్గాలకు యివ్వడం జరిగింది. ఐతే కొన్ని జిల్లాలో, ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, ఆదిలాబాదు, నల్గొండ, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో వున్న మైనారిటీ ఐటిఐ కాలేజీలకు ఒకే ఒక యజమాని వున్నారు. వారి పేరు కుమార స్వామి, వరంగల్ వాస్తవ్యులు. కుమార స్వామి వరంగల్ లో ఆరు ఐటిఐ యిన్‌స్టిట్యూషన్స్ పెట్టారు. వాటి పేర్లు, లారెల్, వెస్లీ, పిక్టర్, రహమత్, హజరత్, విలియం. ఖమ్మంలో ఒకటి, కరీంనగర్‌లో ఒకటి, ఆదిలాబాదులో ఒకటి, నల్గొండలో ఒకటి, హైదరాబాదులో రెండు, రంగారెడ్డి జిల్లాలో రెండు పెట్టారు. దీనివల్ల కేవలం ఈ జిల్లాలోనే రు. 4 కోట్ల 80 లక్షల దుర్వినియోగం జరిగింది. 90 శాతం సీట్లను యస్ సి విద్యార్థులకు కేటాయించినట్లు రికార్డులు వున్నాయి. విచిత్రం ఏమంటే వరంగల్‌లో వున్న పేర్లే ఖమ్మంలో కూడా వుంటాయి. అవే పేర్లు నల్గొండలో వుంటాయి. ప్రతి బ్యాచ్‌లో 500 మంది విద్యార్థులు వుంటారు. 1994 - 96 ఒక బ్యాచ్, 1995 - 97 ఒక బ్యాచ్, ఈ రెండు బ్యాచ్‌లు తీసుకుంటే బ్యాచ్‌కి 500 మంది విద్యార్థుల చొప్పున వుంటారు. ప్రతి బ్యాచ్‌లోని విద్యార్థులకు రు. 9,000 చొప్పున ప్రభుత్వం నుండి మంజూరు అవుతుంది. ఈ విధంగా అన్ని కాలేజీలలో లెక్క కడితే అదే 500 మంది స్టూడెంట్‌ను రిపీటెడ్‌గా చూపుతున్నారు. వరంగల్‌లో జాయింట్ కలెక్టర్ గారు అప్రూవ్ చేశారు. ఈ విషయం తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. జాయింట్ కలెక్టర్ లిస్టు అప్రూవ్ చేస్తారు. ప్రభుత్వ సంక్షేమ శాఖకు చెందిన అధికారులు, వీరందరూ అవినీతికి పాల్పడి రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్నారు. రికార్డులలో చాలా స్పష్టంగా వుంది. వెంటనే జాయింట్ కలెక్టర్ గారిని సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడి ప్రిన్సిపాల్‌ను సంబంధిత అధికారులందరిని సస్పెండ్ చేసి, సిబిసిఐడి ఎంక్వయిరీ చేయించవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే అదే 500 మంది స్టూడెంట్స్‌ను రిపీట్ చేస్తారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఈ యిన్‌స్టిట్యూట్స్‌ను మంజూరు చేసే ప్రమాదం వుంది. రు. 4 కోట్ల 80 లక్షలకు సంబంధించిన లెక్క నా దగ్గర స్పష్టంగా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కోట్ల రూపాయల కుంభకోణం జరిగినందుకు అధికారులు, మంత్రిగారు బాధ్యత తీసుకోవాలి. నేను మంత్రిగారి మీద అభియోగం చేయడం లేదు. దీనికి బాధ్యత వహించవలసిన అవసరం వుంది. అవినీతి అధికారులపైన వెంటనే చర్యలు తీసుకోవాలి. కుమారస్వామి గారిని వెంటనే అరెస్టు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశానికి సంబంధించి శాఖాపరమైన విచారణ జరిపించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇందులో జాయింట్ కలెక్టర్, డెప్యూటీ సి.ఇ.వో., కాలేజ్ ప్రిన్సిపాల్, వీరందరినీ సస్పెండ్ చేసి ఎంక్వయిరీ చేయవలసిన అవసరం వుంది. రు. 4 కోట్ల 80 లక్షలు తిన్నారంటే, శాఖాపరమైన ఎంక్వయిరీ అంటే ఎలా?

11.20 ఉ॥ శ్రీ కె. శ్రీహరి :- అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరినీ ఉపేక్షించేది లేదు. తప్పనిసరిగా శాఖాపరమైన విచారణ జరిపించి, చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ఇందులో శాఖాహారులు, మాంసాహారులు అంటూ లేదు. ఇక్కడ ప్రైమా ఫెసి ఎవిడెన్స్ ఉంది. మీరు జాయింట్ కలెక్టర్ గాంధీని సస్పెండ్ చేయాలి. అదే విధంగా వరంగల్ సి.ఇ.ఓ. ను సస్పెండ్ చేయాలి. శాఖాపరంగా చర్యలు తీసుకొంటే లాభం లేదు, మీరే తీసుకోవాలి. లేకపోతే మీ చాంబర్‌లో మీటింగ్ పెట్టండి. స్పీకర్ గారి ద్వారా కాగితాలు పంపిస్తున్నాను. మీరే నిర్ణయం తీసుకోండి. ఆ విధంగా చేయకపోతే కోట్లాది రుపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది. దీని వల్ల అసలైన ఎస్.సి. విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది.

శ్రీ కె. శ్రీహరి :- సభ్యులు చెపుతున్నది టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించినది. ఇక్కడ ఆ మంత్రిగారు లేరు...

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- డబ్బులు మీవండి.

శ్రీ కె. శ్రీహరి :- అయితే దానిపైన సమగ్ర విచారణ జరిపించి, ప్రభుత్వ నిధులను ఎవరు దుర్వినియోగం చేసినా, అది సాంఘిక సంక్షేమ శాఖ నిదులైనా, ఇతర శాఖల నిధులైనా దుర్వినియోగానికి పాల్పడితే ప్రభుత్వం ఉపేక్షించదు. తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) :- సార్ నేను చెప్పబోయేది మున్సిపల్ శాఖకు సంబంధించినది. ఆ మంత్రి గారు ఇక్కడ లేరండి. గత 15 రోజుల నుండి నా నియోజక వర్గం అయిన చాంద్రాయణగుట్ట వద్ద రోడ్ వైడినింగ్ అని చెప్పి పాన్ డబ్బాలను, చిన్న చిన్న షాప్‌లను చాంద్రాయణ గుట్ట చౌరస్తా నుండి నేషనల్ హైవే వరకు ఉన్న షాప్‌లన్నింటిని డిమాలిష్ చేసి, పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. నిన్ననే మొగల్‌పురాలో కూడ చిన్న, చిన్న షాప్‌లను డిమాలిష్ చేశారు. అడిగితే సి.ఎం. గారు చెప్పారు. అని మాట మాటికి సి. ఎం. చెపుతున్నారు. రోడ్ వైడినింగ్‌లో, ట్రాఫిక్‌కు హర్డిల్‌గా ఉంటే, ఏదైనా ఆల్టర్‌నేట్ చూపించి చేయాలి. పాపం పేద వాళ్లు డబ్బుల్లేక, ఆకలితో ఫ్యామిలీస్ అన్నీ చనిపోతున్నాయి. అసెంబ్లీ ముందు ఇల్లీగల్‌గా సెవెన్ స్టోరీడ్ బిల్డింగ్ కడుతున్నారు. సెక్రటేరియేట్ ఎదురుగా అమృతా ఎస్టేట్ కడుతున్నారు. అక్కడ ఎంతో డీవియేషన్ జరుగుతున్నా, గవర్నమెంట్ ఏమి చేయటం లేదు. బంజారాహిల్స్‌ల్ రూల్స్‌కు వ్యతిరేకంగా అపార్ట్‌మెంట్స్ కడుతున్నా ఏమి చేయడం లేదు. అట్లాగే దివాన్ దేవిడి దగ్గర పార్కింగ్ కొరకు పెట్టిన స్థలాన్ని అమ్మివేస్తున్నారు. అటువంటి వాటి మీద గవర్నమెంట్ ఏమి చేయటం లేదు. కాని పాపం పేద వాళ్లు చిన్న, చిన్న షాప్‌లు పెట్టుకొంటే, వాటిని డిమాలిష్ చేసి, వారికి అన్యాయం చేస్తున్నారు. నయాపూల్ దగ్గర పెద్ద కాంప్లెక్స్ వచ్చింది. అది ట్రాఫిక్‌కు హర్డిల్‌గా ఉన్నది. దాని మీద మీరు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? చిన్న చిన్న షాప్ పెట్టుకున్న వారికి ఆల్టర్‌నేట్ చూపించకపోతే వారు యాజిటేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారండి. ఎట్లా చేస్తారో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, రోడ్ల ప్రక్కన ఉన్న చిన్న, చిన్న షాప్‌ల గురించి వారు మెన్షన్ చేశారు. ఈ మధ్య కాలంలో సి.ఎం. గారు చాల సందర్భాల్లో ఓల్డ్ సిటీతో బాటు, సిటీలో

చాల ప్రాంతాల్లో తిరగడం జరిగింది. అప్పుడు సభ్యులు కూడా సి.ఎం. వెంట ఉన్నారు. ట్రాఫిక్‌కు ఎంత అంతరాయం కల్గుతున్నదో వారు కూడా చూశారు. రోడ్ వైడెనింగ్ కొరకు వారిని తొలగిస్తున్నారు. వాటిని తొలగించాలని మీరు కూడా ఆరోజు కోరారు. అందరూ కోరారు. మరి వారిని తొలగించకుండా, రోడ్ వైడెనింగ్ ఎట్లా చేయాలో, ఏ పద్ధతిలో చేయాలో చెప్పండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- పేద వాళ్లకు ఆల్టర్‌నేటివ్‌గా స్థలాలు ఇవ్వండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఎక్కడెక్కడో ఉన్నయో చూపించండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- మేమే చూపించాలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఆల్టర్‌నేటివ్ గురించి కూడ ఆలోచన చేద్దాం. మీరు కాంప్లెక్స్‌ల గురించి కూడ చెప్పారు. వాటి గురించి నేను మున్సిపల్ శాఖ మినిస్టర్ దృష్టికి తీసుకొని వస్తాను. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని మరొకసారి గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- లక్ష్మీ పార్వతి గారూ.....

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- కన్సర్న్డ్ ఎం.ఎల్.ఏ. లను పిలిచి, మినిస్టర్ గారితో మీటింగ్ పెట్టిస్తారా?

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్ గారు చెప్పారు కదండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానిని నేను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ యొక్క దృష్టికి తీసుకొని వెడతాను. వారు చెప్పినట్లుగా, తగిన విధంగా న్యాయం జరిగేట్లు చూస్తాం.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- అధ్యక్షా, ఇది ఒక ఫ్రీడమ్ ఫైటర్‌కు చెందిన భూ కబ్జాకు సంబంధించిన విషయం. ఈనాడు హైదరాబాద్ సిటీలో రోజు రోజుకు పెరిగిపోతున్న భూ కబ్జా విషయం గురించి ఆలోచిస్తే, నాకు ఒకటి గుర్తుకు వస్తున్నది. ఏదయిన సరే ప్రయత్నంతో సాధించ వచ్చు. నిజం చెప్పాలంటే, ఇసుక నుండి తైలం తీయవచ్చు, కుందేటి కొమ్ము తీయవచ్చు, ఆదే విదంగా పెరిగిపోయిన వాతావరణ కాలుష్యాన్ని ఒక్క రోజులో నివారించవచ్చు కాని ఈ సిటీలో జరుగుతున్నటువంటి భూ కబ్జాలను అదుపు చేయడం ప్రభుత్వం వల్ల సాధ్యం కాదని తెలుస్తున్నది. దానికి కారణం అధికారులను అడ్డం పెట్టుకుని సాగిస్తునటువంటి దురాగత చర్యలే. దానికి పూర్తిగా ప్రభుత్వం మీద బాధ్యత ఉన్నదనే విషయం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ఈ విధంగా ఉన్న బాధితుల్లో ఎంతో మంది ఉన్నారు, ఉద్యోగస్తులున్నారు, అదే విధంగా స్వాతంత్ర్యం కోసం పోరాడి, ఆ రోజు సర్వస్వం త్యాగం చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్‌కు ప్రభుత్వం ఇచ్చినటువంటి భూముల్ని కూడ కబ్జా చేస్తూ ఉంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఏమీ పట్టనట్లు ఉండటం చాల శోచనీయమైన విషయం.

అటువంటి సంఘటన తూర్పు మారేడుపల్లిలో జరిగింది. ఆయన మామూలు మనిషి కాదు. ఆయన గతంలో ఎం.పి.గా చేసిన ఎస్.పి. గిరి. ఆయన భార్య కమల గిరి.

ఆమె కూడ ఫ్రీడమ్ ఫైటరే. ఆమెకు 85 ఏళ్ల వయస్సు. ఆరోజున నిజాం షుగర్స్ వరు హిందూ మజ్దూర్ సంఘం వారు ప్రెసిడెంట్‌గా ఉన్న అతనికి 400 గజాల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. ఆయన చనిపోయిన తరువాత, ఇప్పుడు బ్రతికి ఉన్న ఆయన భార్య ఆధీనంలో ఉన్నది. ఇప్పుడు ఆ భూమిని ఫిబ్రవరి 15వ తేదీన ఒక మంత్రి బంధువైన శంకర్ యాదవ్ కొంత మంది గూండాలతో కలిసి ఆ స్థలాన్ని ఖాళీ చేయమని, ఆమె మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. దాని మీద వారు పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లితే, తిరిగి వీళ్లనే హెరాస్ చేయడం జరిగింది. అక్కడ భగవాన్‌దాస్ అనే మరో వ్యక్తి కూడ కలిసి గూండాలతో బెదిరిస్తూ, ఈ కుటుంబాన్నే కాకుండా, మరి కొన్ని కుటుంబాల వారిని కూడ అక్కడ నుండి ఖాళీ చేయవలసిందిగా బెదిరిస్తూ, అక్కడ ప్రస్తుతం ఒక ప్రహరీ గోడ కడుతున్నారు. ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారు ఎన్ని రోజుల్లో వారికి న్యాయం చేస్తారు? లేకపోతే బలహీనులు ఈ భూ కబ్జా గుండాల చర్యలకు బలైపోవలసిందేనా? వారి జీవితాలు బలైపోవలసిందేనా? వాళ్లను ప్రభుత్వం రక్షించవలసింది పోయి, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఈ దురాగత చర్యలకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం సమర్థిస్తున్నట్లుగా కనపడుతున్నది. ఫ్రీడమ్ ఫైటర్‌కు చెందిన భూమిని తిరిగి ఆమెకు ఎప్పుడు స్వాధీనం చేస్తారు? దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతూ, అందుకు సంబంధించి పేపర్స్‌ను మీకు పంపిస్తున్నాను.

(సంబంధిత పేపర్లను గౌరవ సభాపతికి అందచేయడమైనది)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఫ్రీడమ్ ఫైటర్‌కు ఇచ్చిన ల్యాండ్‌ను కబ్జా చేస్తున్నారని చెప్పడం జరిగింది. లోకల్‌గా వారు కంప్లయింట్ చేయాలి. ఎందుకంటే, వారి యొక్క స్వంత ప్రాపర్టీని కబ్జా చేస్తే, స్థానిక అధికారులకు చెప్పి, వారి సహకారంతో దానిని వారు రక్షించుకోవాలి. ఆ విధంగా జరగకుండా అధికారులు గూండాలతో కుమ్మక్కయి ఏదైన ప్రవర్తిస్తూ ఉంటే మేము తప్పనిసరిగా వారి మీద చర్య తీసుకుంటాం. వారి చ్చిన సమాచారాన్ని కలెక్టరు దృష్టికి తీసుకొని వెళ్లి యాక్షన్ తీసుకోవడానికి ప్రయత్నిస్తాను.

11.30 ఉ॥ శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- ఈ రోజు అధికారులు కుమ్మక్కు అయినారు. పోలీసులు కూడా కుమ్మక్కయ్యారు. గూండాలు రంగంలోకి దిగేరు. మంత్రిగారు బాధ్యత తీసుకుంటారా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్) :- అధ్యక్షా, యిది మేజర్ అండ్ మీడియం ఇరిగేషను మినిష్టరు గారికి సంబంధించింది. నా నియోజక వర్గం హుజూరాబాదు కమలాపురంలో 96, 550 ఎకరాల వరి పొలం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈనాడు ఎండిపోతోంది. తేది 14-2-97 వరకూ సుమారు 800 క్యూసెక్కుల నీరు వదలవలసి వుండగా 16 వ తేది నుంచి 31 వరకూ అన్ని కెనాల్సు నీరు సమృద్ధిగా అందించి, రైతులు 96,550 ఎకరాలకు నీరు తీసుకోవానికి అవకాశం కల్పించిన ఈ పరిస్థితులలో సడెన్‌గా 15-2-97 నుంచి పై అధికారుల ఆదేశాలు లేవనే నెపంతో నీళ్లను బంధు చేశారు. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. హుజూరాబాదు డివిజను సర్కిలు వారిని అడిగితే నీళ్లు పై నుంచి వదలడం లేదని అంటున్నారు. జగిత్యాల సర్కిల్ వారిని అడిగితే హైదరాబాదు నుండి ఆదేశాలు రాలేదని చెప్పడం జరిగింది. 'క్విక్ యాక్షన్' 'టుడే' అని మెమోలు పంపినా కూడా అధికారులు స్పందించని విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అలాగే ఎలక్ట్రిసిటీ సమస్య వుంది. వరి పొలాలు ఎండిపోతున్నాయి. నీరు

అందక, 15 రోజులలో చేతికి రావాల్సిన పంట. ఎంతో ఖర్చు చేసిన పంటను నష్టపోతున్నారు. శ్రీ రాంసాగరు ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా వుంది. ఈ రోజే ఆదేశాలు యిచ్చి నీరు వదలాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : - అధ్యక్షా, పరిస్థితి యింత తీవ్రంగా వుంటే గౌరవ సభ్యులు యింతవరకూ ఈ విషయాన్ని నా దృష్టికి తేలేదు. వెంటనే అధికారులను పిలిచి తక్షణం చర్యలు తీసుకుంటాను.

శ్రీ గద్దె రామమోహన్ (గన్నవరం):- అధ్యక్షా, యిది మెడికల్ అండ్ హెల్తు మినిష్టరు గారికి సంబంధించినది. విజయవాడలో గవర్నమెంటు ఆసుపత్రి 400 పడకలతో సిద్ధార్థ యూనివర్సిటీకి అనుబంధంగా ఉంది. విజయవాడలో పరిసర ప్రాంతాల ప్రజలు 20 లక్షల వరకూ వున్నారు. అక్కడున్న ఆ 400 పడకల ఆసుపత్రి, వారికి సరిపోక యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి దానిని వెయ్యి పడకల ఆసుపత్రిగా చేయాలని కోరుతున్నాను. పాత ఆర్టీసీ బస్సుస్టాండులో కొంత భాగం ఆసుపత్రికి తీసుకున్నారు. దానిని పూర్తిగా తీసుకుని అభివృద్ధి పరచాలని కోరుతున్నాను. విశాఖపట్నం, కర్నూలు, హైదరాబాదు నగరాలలో ఆసుపత్రులకు బడ్జెటులో ఎట్లా యిస్తున్నారో అదే విధంగా దీనికి కూడా కేటాయించాలని కోరుతున్నాను.

డా. ఎస్. జనార్ధన రెడ్డి :- విజయవాడలో 400 పడకల ఆసుపత్రి మాత్రమే వుంది. దీనిని ఎక్కువ చేయాల్సిన అవసరం వుంది. పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ):- ఆసుపత్రిలో మందులు కూడా లేవు సార్.

శ్రీ పి. చంద్ర శేఖర్ : - అధ్యక్షా, నా నియోజక వర్గంలో ప్రఖ్యాతి గాంచిన దేవస్థానం వుంది. అది మానికొండ దేవస్థానం. అక్కడ ఈ మధ్య జాతర ప్రారంభమైంది. అక్కడ కొబ్బరికాయలు అమ్మకానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు టెండర్లు పిలవకుండా అక్కడి యాదవులతో కుమ్మక్కై కొబ్బరికాయ ఒక్కొక్కటీ రూ. 7.50 చొప్పున అమ్ముతున్నారు. కొబ్బరి కాయ అంటే పెద్దది అనుకుంటాం. కాని కాయ సైజం చూడండి.

(ఒక చిన్న కొబ్బరి కాయను తీసి పైకెత్తి చూపించారు.)

ఇలాంటి కొబ్బరికాయలను ఆ దేవస్థానంలో ప్రజలకు అమ్ముతున్నారు. ఈ పిటిషను, కొబ్బరికాయను మినిస్టరు గారికి పంపుతున్నాను.

**Mr. Speaker :** - The member should know that without the permission of the Chair, you are not supposed to bring any article. Please take it outside and leav it there. Without permission, you are not supposed to bring it.

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో జరిగిన సంఘటన గురించి రెవెన్యూ మినిస్టరు గారి దృష్టకి తెస్తున్నను. ఈ నెల 19వ తేదీన దేవరపల్లిలో బ్లో అవుట్ సంభవించింది. చుట్టుప్రక్కల 3 శివారు గ్రామాల ప్రజలు సుమారు 450

కుటుంబాలవారు, 1800 మందిగా పైగా ప్రజలు యిళ్లు ఖాళీ చేసి సుదూర ప్రాంతాలకు తరలిపోవడం జరిగింది. 500 మీటర్ల రేడియస్‌లో పంట పొలాలు, కొబ్బరి చెట్లు, యిళ్లు దెబ్బ తిన్నాయి. ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి శ్రీ ఎం. అప్పారావును హైదరాబాదు నిమ్సు ఆసుపత్రిలో చేర్చారు. ఓ.ఎన్.జి.సి. వారి వల్ల రోడ్లు, బ్రిడ్జీలు దెబ్బతిన్నాయి. 6 రోజుల పాటు 2 వేల మంది ప్రజానీకం పలు యిబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ఓ.ఎన్.జి.సి. వారి ద్వారా ఆర్థిక సహాయం యిప్పించి, యిళ్లు కోల్పోయిన వారికి, పంటలు పోయినవారికి, రైతులకు నష్ట పరిహారం యిప్పించి, దెబ్బతిన్న వారికి ఎక్స్‌గ్రేషియా యిప్పించి, ఓ.ఎన్.జి.సి. ద్వారా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం తప్పనిసరిగా ఓ.ఎన్.జి.సి. వారితో సంప్రదించి, తగువిధంగా పరిహారం యిప్పించడానికి ప్రయత్నం చేస్తాము. కమీషనర్ (రిలీఫ్) తో కూడా మాట్లాడి, రిపోర్టు తెప్పించుకుని తగు విధంగా న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

**Sri Asaduddin Owaisi** (Charminar) :- Sir, this issue pertains to the R & B Department. Sir, in Bhainsa municipality nearly 300 shops ar there and these shopkeepers are paying tax to the Bhainsa municipality for the last twenty years. Now a letter has ben issued by the R & B people to these shopkeepers that their shops ar there on the Bhainsa-Luxettipet road. For the last twenty years they are there and they paying the tax to the municipality. The R & B department is illegally asking them to vacate. All these shopkeepers belong to minority community. The main cause for asking these people to vacate is the one person has acquired the land and built a petrol pump. Because these shops fall behind the petrol pump, the R & B people, with the collusion of petrol pump owner, want to demolish. They are poor people and belong to weaker section. I request the Minister for R & B through you to instruct the people there to leave these shops alone.

శ్రీ ఎస్. ఏ. సుబ్బారెడ్డి :- అధ్యక్షా, సభ్యులు తెలియపరచిన విషయాల గురించి ఎంక్వయిరీ చేయించి, తగిన న్యాయం చేయిస్తాము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, యిది రెవెన్యూ మంత్రి గారికి సంబంధించింది. రంగారెడ్డి జిల్లా వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు యిచ్చిన సమాచారం ప్రకారం సాధారణ వర్షపాతం [illegible] మిల్లీమీటర్లు వుండగా 548 మిల్లీ మీటర్లు మాత్రమే యిక్కడ నమోదు అయింది. సర్టిఫికెట్టు కూడ యివ్వడం జరిగింది.

ఇది రెవిన్యూ మంత్రిగారికి తెలియంది కాదు. వారు మా జిల్లా వారే. రంగారెడ్డి జిల్లాలో వరుసగా గత 7 సంవత్సరాల నుండి కనీస వర్షపాతం కూడా నమోదు కానందున

సుమారు రెండు లక్షల 50 వేల హెక్టార్లలో వరి, జొన్న, కూరగాయలు పండించే రైతులు తీవ్రమయిన నష్టానికి గురికావడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో బొంబాయి, బెంగుళూరు పట్టణాలకు తరలివెళ్లిన విషయం తమకు తెలుసు. గత 15 సంవత్సరాలుగా సరైన వర్షపాతం లేక కరువుకాటకాలలో వున్న రంగారెడ్డి ప్రజానీకంపై ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ స్పెషల్ స్క్వాడ్ దాడులు నిర్వహించి, చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూరులలో ఈ విధమయిన దాడులు చేసి బలవంతంగా విద్యుత్ కనెక్షన్లు, తొలగించి, రైతుల మీద 4 వేల నుండి 8 వేల వరకు ఫైన్ ఇంపోజ్ చేయడం జరిగింది. దీనివలన రైతాంగం ఎంతో తీవ్రంగా ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వం నీటి తీరువా పెంచి, విద్యుత్ ఛార్జీల పైన కూడా అదనంగా భారం మోపిన ఈ తరుణంలో కనీస వర్షపాతం కూడా లేని రంగారెడ్డి జిల్లా ప్రజలను ఆదుకోడానికి నిర్బంధ బకాయిలు, బ్యాంకులోను, నిలిపివేసి రైతులను ఆదుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- దాడులు, ఇన్స్‌పెక్షన్, దొంగతనం చేస్తున్న వారి మీదే చేస్తున్నారు తప్ప న్యాయంగా వున్న రైతుల మీద చేయరు. అయినా ఇంద్రారెడ్డి గారు చెప్పిన దానిపై చర్య తీసుకొంటాను.

శ్రీ పి. ఇంద్రా రెడ్డి :- ఎలక్ట్రిటసిటీ డిపార్ట్‌మెంట్ దాడులు నిర్వహించిందా లేదా చెప్పమనండి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఎలక్ట్రిసిటీ దాడుల గురించి కన్సరన్డ్ మంత్రి చెప్పారు. నేను సమాచారం తెప్పించుకుంటాను.

శ్రీ ఎస్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ఇది రెవిన్యూ, హోం మంత్రిగార్లకు సంబంధించింది. ఎల్లారెడ్డి నియోజకవర్గం, గాంధార మండలంలోని నాగులూరు తండలో ఆదివారం తెల్లవారు ఝామున అగ్ని ప్రమాదం సంభవించి 66 ఇండ్లు, గుడిసెలు కాలిపోతే, 600 మంది నిరాశ్రయులయ్యారు. కట్టుబట్టలతో బయటకు వెళ్లిపోతే సుమారు 50 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. వారికి తిండిగింజలు కూడా లేవు. ఇప్పటివరకు ప్రభుత్వం వారు ఇచ్చే రు. 1000 మాత్రమే ఇస్తున్నారు. కేవలం 10 కిలోల బియ్యం వారికి ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది. రెవిన్యూ మంత్రిగారికి తమద్వారా మనవిచేసేది ఏమిటంటే వారంతా ట్రైబల్స్ కాబట్టి వారికి అదనపు సహాయంగా ఇంకా తిండిగింజలు ఏర్పాటు చేయాలని మనవి చేస్తూ, గాంధార మండలం తరచుగా ప్రతి సంవత్సరం కూడా అగ్ని ప్రమాదాలను ఎదుర్కొని వందలాది ఇండ్లు, కాలిపోవడం జరుగుతోంది. అందువలన హోంమంత్రి గారిని ఫైర్ స్టేషన్ పెట్టించమని కోరడం జరిగింది. కనీసం సీజనల్‌గాయినా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అధ్యక్షా గౌరవ సభ్యులు ఆంజనేయులు గారు ఫైర్ స్టేషన్ విషయం దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 226 ఫైర్ స్టేషన్లు వున్నాయి. ఇతర రాష్ట్రాల కంటేకూడా మన రాష్ట్రంలోనే ఎక్కువగా వున్నాయి. వారు చెప్పింది దృష్టిలో వుంచుకొని కొత్త ప్రపోజల్స్‌లో తప్పకుండా దీనిని కూడా ఇన్‌క్లూడ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకట రెడ్డి (దుగ్గిరాల) :- అధ్యక్షా, నా ఈ నెల 15వ తేదీన నా నియోజక వర్గంలోని కొలకలూరు గ్రామంలో 4 గురు హరిజనులు గ్రావెల్ క్వారీలో పనిచేస్తూ అక్కడ యాక్సిడెంట్ జరిగినందున దారుణంగా చనిపోవడం జరిగింది. వారికి ప్రభుత్వ పరంగా కాంపెన్సేషన్, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ విషయంలో రెవిన్యూ మంత్రిగారు, హోం మంత్రిగారు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- వారికి ఏమన్నా చెబుతారా మంత్రిగారూ?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- కలెక్టరు గారి దగ్గర నుండి రిపోర్టు తెప్పించుకొని ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ :- వెంకట రెడ్డి గారూ, మీ వద్ద ప్రస్తుతం ఏమన్నా సమాచారం ఉంటే ఇవ్వండి. తరువాత కలక్టరు గారి దగ్గర నుండి రిపోర్టు తెప్పించుకొని పరిశీలిస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, రాష్ట్ర సహకార రంగంలోని నూలు మిల్లుల, పంచదార ఫ్యాక్టరీల ఎం.డి ల అహంభావానికి గురై కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. మొన్న 13-2-97 న మొత్తం 600 మంది కార్మికులు ఏకగ్రీవంగా మెమొరాండం ఇచ్చారు. చాలా నష్టం జరుగుతోంది. దీనిని మీరు ఎప్పుడు పోస్టింగ్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్ :- ఎల్లుండి వస్తుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- కలక్టరుగారు పంపిన నివేదిక అందిందా లేదా?

మిస్టర్ స్పీకర్ :- అది ఎల్లుండి చర్చించుకుందాము.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ఇది విజయవాడలోని 400 మంది ప్రజలు ఇచ్చిన పిటీషన్. ఏనాడో వాణిజ్య పన్నుల శాఖ అనేక సంవత్సరాల క్రితం విద్యాధరపురం, కానూరుల వద్ద పెట్టిన చెక్‌పోస్టుల వలన ప్రజలు తీవ్రమయిన ఆందోళనకు గురవుతున్నారు. కాబట్టి వాటిని అక్కడ నుండి పట్టణం వెలుపలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందజేశారు)

శ్రీ జె. రంగారెడ్డి :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద 18 లిఫ్ట్ ఇరిగేషన్‌లు ఉన్నాయి. మొన్నటి వరకు వాటిని ప్రభుత్వమే నడిపేది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం, మేము నడపలేము అని రైతులకు హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. రైతులు నడపలేనందున చాలా లిఫ్టులు మూతపడి వున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న లిఫ్ట్‌లు కూడా రైతులు నడపలేకపోతున్నారు. గతంలో మద్రాసు గవర్నమెంట్‌తో ఇవి ప్రాజెక్టులో అంతర్భాగంగా ప్రభుత్వం నడపాలని రిపోర్టు కూడా ఉంది. ఇది తమరి ద్వారా పిటీషన్స్ కమిటీకి పంపుతున్నాను. పరిశీలించి తిరిగి ప్రభుత్వం నడపడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

(పిటీషన్ అందజేశారు)

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన, అనంతపూర్ - పెన్నా అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానానికి చెందిన పంచలోహ ఉత్సవ విగ్రహాలు చోరీకి గురై నాలుగయిదు సంవత్సరాలు అయినా, నిందితులను అరెస్ట్ చేయడం గానీ, విగ్రహాల ఆచూకీ తీయడంలో గానీ. ఎన్నిసార్లు, విన్నవించినా పోలీసులు వైఫల్యం చెందినట్లు కనిపిస్తున్నది. ఈ దేవ స్థానాన కి ఆ ప్రాంతానికి చెందిన వారేకాక, కర్ణాటక వారుకూడా వచ్చి ఎంతో భక్తి భావంతో కొలుచుకొంటారు కాబట్టి వారి మనోభావాలు దెబ్బతిన్నందున వెంటనే సి.బి.సి.ఐ.డి. కి అప్పగించాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందజేశారు)

శ్రీ ఎ. జె. వి. బి. మహేశ్వర రావు (అల్లవరం) :- అధ్యక్షా, 1985 సంవత్సరం నుండీ కూడా తెలుగుదేశం ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన బలహీన వర్గాలకు గృహనిర్మాణ పథకం క్రింద ఇండ్లు. నిర్మించడమే కాకుండా వాటికి ఎలక్ట్రిక్ వైరింగ్ కూడా చేయించడం జరిగింది. ఆ తరువాత ఇప్పటివరకు కూడా ఇటువంటి కాలనీలకు ఎలక్ట్రిక్ వైరింగ్ ఇచ్చే పరిస్థితి లేదు. చాలా నియోజక వర్గాలలో ఇదే విధంగా జరుగుతోంది. నా నియోజకవర్గం ఎక్కువగా బలహీన వర్గాలకు ఎలక్ట్రిఫికేషన్ చేయనందున ఈ పిటీషన్‌ను పంపుతున్నాను. తమ ద్వారా సమస్య పరిష్కారం కావాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందజేశారు)

శ్రీ డి. అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం) :- అధ్యక్షా, నేను మనవి చేసేది మా ప్రాంతంలోని 'కొంతవరియ' కులానికి 1984 నుండి 89 వరకు ఎస్.టి. కులధృవీకరణ పత్రాలు ఇచ్చారు. ఆ తరువాత నుండి నేటివరకు కుల ధృవీకరణ పత్రాలు జారీచేయడం లేదు. 1957 నుండి వోటర్ల లిస్టులో వారిపేర్లు వున్నాయి. జనన మరణాల రిజిస్టర్‌లో కూడా ఎస్.టి.లుగా నమోదయి వున్నవి. పంచాయతీ వోటర్ల జాబితాల్లో కూడా వారి పేర్లు వున్నాయి. వారిని ప్రభుత్వం ఎస్.టి.లుగా గుర్తించి జె.ఆర్.వై. గ్రాంటు కూడా ఇచ్చారు. కాబట్టి వారికి వెంటనే కులధృవీకరణ పత్రాలు ఇప్పించాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందజేశారు)

## సభాకార్యక్రమం

### అదిలాబాదు జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమ్మెపై వివరణ

శ్రీ పి. పురుషోత్తమ రావు (సిరిపూర్):- అధ్యక్షా, తమకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినా, హోంమంత్రిగారిని, ట్రాన్స్‌పోర్టు మంత్రిగారిని సభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పాను. ఇప్పుడు జీరో అవర్ అయిపోయింది. క్వశ్చన్ అవర్ కూడా అయింది. కనీసం ఈ రోజయినా స్ట్రయిక్ కాలాఫ్ చేసేట్లు హామీ ఇవ్వండి. లేకపోతే చాలా ఇబ్బంది కలుగుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో రవాణా సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి

ప్రభుత్వం ప్రెస్టేజికి పోకుండా ఈ రోజయినా స్ట్రయిక్ కాలాఫ్ అయ్యేట్లుగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, 19వ తేది మధ్యాహ్నం ఆర్.టి.సి. బస్సు డ్రైవర్ ప్రయాణంచేసే ప్యాసింజర్ మధ్య జరిగిన స్వల్పమయిన ఘర్షణ, ఆ రీజియన్ మొత్తం బస్సులు ఆగిపోవడనికి కారణం కావడం దురదృష్టకరం. సమ్మె ప్రారంభించడం సరైనది కాదు. స్వల్పమయిన సంఘటన. ప్రభుత్వం కానీ, ఆర్.టి.సి. కాని ప్రెస్టేజికి పోతున్న సందర్భం కాదు. ఆరోజు నుంచీ ఇప్పటి వరకు కంటిన్యూగా ఆదిలాబాద్ జిల్లా ఎస్.పి.ని నేను వ్యక్తిగతంగా మానిటర్ చేస్తున్నాను. ఆర్.టి.సి.ఎం.డి వి ప్రతిరోజూ మానిటర్ చేస్తూ, ఉన్నతాధికారులను పంపాము. అన్ని డిమాండ్లను ఒప్పుకున్నాము. కానీ ఎస్.పిని తక్షణం సస్పెండ్ చేయాలనీ లేకపోతే ట్రాన్స్‌ఫర్ చేయాలనే డిమాండ్ మీద మొండి వైఖరి
11.50 ఉ॥ అవలంబిస్తున్నారు. నేను ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నాటి నుండి కూడా చిన్న చిన్న తగాదాలకు డిపోలు మూయడం. మొత్తం రీజియన్లను మూయడం మంచి పద్ధతి కాదు, కొత్త విధానంలో చేయండని ప్రజలకు అసౌకర్యం కలిగించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. యూనియన్ పరంగా వారు చెప్పే డిమాండ్లను కన్‌సిడర్ చేయడానికి సిద్ధంగా వున్నాను. ప్రభుత్వం కాని, కార్పొరేషన్ కాని ప్రెస్టేజ్‌కు పోవడం లేదు. అది ఫ్యాక్ట్ కాదు. గౌరవనీయ జిల్లా శాసన సభ్యులు హనుమంతరావు గారిని. వామనరావు గారిని నేను రిక్వెస్ట్ చేయగా. వారు కూడ వెళ్లివారి ప్రయత్నాలు చేశారు. ఆర్.టి.సి. పరంగా వారు పెట్టిన డిమాండ్లు అన్నీ ఆల్‌మోస్ట్ ఒప్పుకున్నాము. ఇప్పటికైనా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే ఆ బస్సులను అక్కడనుంచి తీసి నడిపి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలి. ఇతరత్రా వుండే డిమాండ్లను పరిశీలించడానికి ఆర్.టి.సి.కూడా సానుభూతితో వుందని తెలియజేస్తున్నాను. పురుషోత్తమ రావు గారు మా మీద డిమాండు పెట్టడం కాదు. వారు కూడ చొరవ చూపి సమ్మె విరమణకు తగిన ప్రయత్నాలను చేయాలని చెప్పి కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. పురుషోత్తమ రావు :- సర్, మీకైనా అధికారులు చెప్పే విషయమే, మాకు కార్మికులు, ప్రజలూ చెప్పే విషయమే. వాస్తవానికి ఈవాల్టికి 6 రోజుల నుంచి జిల్లా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డి.ఎస్.పి. గారిని సస్పెండ్ చేయమని మొదట అన్నారు. అక్కడ లాఠీ ఛార్జ్ జరిగిన మాట వాస్తవం. అక్కడ రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు కాని, పోలీసు డిపార్టుమెంటు వారు కాని ఎవరు ఇన్‌వాల్వ్ అయి జాగ్రత్తగా డీల్ చేసినా సమస్య పరిష్కారం అయి వుండేది. లాఠి చార్జి జరిగింది. కేసులు నడుస్తున్నాయి.

ఇప్పుడు వారు అడుగుతున్నదేమిటంటే సస్పెన్షన్ చేయకపోయినా ట్రాన్స్‌ఫర్ అయినా చేసి ఎంక్వైరి చేయండని అడుగుతున్నారు. లేనట్లయితే ఆయన వుండగా ఎంక్వైరీ చేస్తే నిజాలు బయటకు రావు. ఆ దృష్టితోనే మీకు చెబుతున్నాను, వారి కోర్కె సమంజసమని చెబుతున్నాను. మీరు ప్రెస్టేజ్‌కు పోకుండా అక్కడ జరిగింది ఏమిటి, పోలీసుల దౌర్జన్యం జరిగిందా, లేక

కార్మికులే అన్యాయంగా చేశారా అనేది ఎంక్వైరీ చేయండి. కాని వాస్తవాలు బయటకు రావాలంటే ఆ అధికారి అక్కడే వుంటే న్యాయం జరగదు. ఇప్పటికైనా ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయండని కార్మికులు అప్పీల్ చేస్తున్నారు. వారు డ్యూటీలలోకి ప్రవేశించే విధంగా మేమూ ప్రయత్నం చేస్తాము. ఆ అధికారి అక్కడే వుంటే ఈ సమస్య పరిష్కారం కాదు కాబట్టి అక్కడ డి.ఎస్.పి.ను షిఫ్ట్ చేసి ఎంక్వైరీ చేయండి తరువాత వాస్తవాలు అవే బయటకు వస్తాయి.

డి.ఎస్.పి. ది తప్పు లేదని మీరు అనుకుంటే అతనిని అక్కడే వుంచండి. మాకు అందుకు అభ్యంతరం లేదు. కాని ప్రస్తుతం వున్న పరిస్థితుల దృష్ట్యా ఈ రకంగా చేయకపోతే స్ట్రయిక్ కాల్ ఆఫ్ అవడం కష్టమవుతుంది. దీనిని సానుభూతితో పరిశీలించి ప్రజల కష్ట సుఖాలను దృష్టిలో వుంచుకుని ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి. దీనిని సింపతిటిక్‌గా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- బడ్జెట్ డిస్కషన్.....

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు :- స్పీకర్ సర్, నేను మనవి చేసేదేమిటంటే. The Government and the APSRTC are more anxious to see that thestrike is called off as soons as possible. We have left no stone unturned. ఎన్ని ప్రయత్నాలు చెయ్యాలో అన్నీ చేస్తున్నాము. ఆ స్పృహ మాకు లేకకాదు. కాని అదే స్థాయిలో కార్మికవర్గాలు కూడా స్పృహ కలిగి వుండాలి. కార్పోరేషన్‌కు గల ప్రాముఖ్యతను గురించి మీరే చెప్పారు. ఇది పోలీసులకూ, ఆర్.టి.సి. సిబ్బందికి మధ్య వచ్చిన ఘర్షణ కానే కాదు. ఇనీషియల్‌గా ఒక పాసెంజర్‌కూ, ఆర్.టి.సి. డ్రైవర్‌కూ జరిగిన ఘర్షణ - The Police rightly and promptly acted, Sir. ఆర్.టి.సి.వారు పిటిషన్ ఇస్తే ఆ పాసెంజర్‌ను అరెస్టు చేయడం జరిగింది. కేసు నమోదు చేయడం జరిగింది. మళ్లీ అతనిని స్ట్రీట్‌లోకి తెచ్చి క్షమాపణ చెప్పించాలని వారు రాస్తారోకో చేస్తే, పోలీసు స్టేషనులోకి తెచ్చిన వ్యక్తిని బజారు లోకి తీసుకురావడానికి చట్టం పర్మిట్ చేయదు కాబట్టి, టెన్షన్ క్రియేట్ అవుతుంది కాబట్టి వారు అలా చేయలేదు. దాని మీద వారు 5 గంటల పాటు నేషనల్ హైవే మీద రాస్తారోకో జరిగిన తరువాత అక్కడ నిలిచిపోయిన లారీ డ్రైవర్లు, ఇతరత్రా ప్రైవేటు వెహికిల్ డ్రైవర్లు అందరూ ఆర్.టి.సి. సిబ్బంది మీద దాడి చేసే పరిస్థితి వస్తే. After five hours of 'Rasta Roko' the Police intervened. ఆతరువాత లాఠీచార్జి జరిగింది. కొంత మందికి దెబ్బలు కూడా తగిలాయి. ఆర్.టి.సి. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ట్రీట్‌మెంట్ ఛార్జెస్ భరించడానికి ముందుకు వచ్చారు. వారు పెట్టిన 11 డిమాండ్లలో 10 డిమాండ్లను అంగీకరించడం జరిగింది. అక్కడ వుండే డి.ఎస్.పి. ను ట్రాన్స్‌ఫర్ చేస్తే తప్ప బస్సులను నడపడం జరగదని అనడం సమంజసం కాదు. అటువైపుగా మీరు ఆలోచించి వారిని ప్రభావితం చేయవలసిన

అవసరం వుంది. ఈ రకమైన డిమాండ్లను మనం అంగీకరిస్తూ పోతే దానికి ఎండ్ అనేది వుండదు. దయచేసి సభ్యులు ఆలోచించాలి. మాకు ఇంటరెస్టు లేక కాదు. We are equally anxious and concerned with situation and every day we are monitoring the situation. దానికి ఒప్పించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఆదిలాబాదు జిల్లా కలెక్టరు గారూ, ఎస్.పి. గారూ, వరంగల్లు డి.ఐ.జి. ఇన్‌ఛార్జ్ గారూ నిమగ్నమై వున్నారు. మా ఎం.డి. గారు ఉన్నతాధికారులను పంపిస్తున్నారు. మానిటర్ చేస్తున్నారు. వీలైనంత త్వరలో దానిని విరమింపజేయడానికి ప్రయత్నిస్తాము.

(శ్రీ పి. పురుషోత్తమ రావుచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మినిస్టర్ గారు క్లియర్‌గా చెప్పారు కదా ఇంతకంటే ఏమి చెబుతారు? విద్యాసాగర రావుగారూ మీరు స్టార్ట్ చేయండి బడ్జెట్ మీద డిస్కషన్.

(తిరిగి అంతరాయం)

శ్రీ పి. పురుషోత్తమ రావు :- ఆ రోజు కార్మికులు సస్పెన్షన్‌ను కోరితే సస్పెన్షన్ కోసం ఇక్కడ డిమాండ్ చేసినా కూడా మంత్రిగారు సాయంత్రానికి స్ట్రయికు కాల్ ఆఫ్ చేయించడానికి ప్రయత్నిస్తామని అన్నారు. వారు అనేది ఇక్కడ ఈ అధికారి వుంటే మాకు సేఫ్టీ లేదు అని. కలెక్టరుగారన్నారు, వీరిది తప్పా, వారిది తప్పా అనేది మేము విచారణ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ డి.ఎస్.పి. గారు అక్కడే వుంటే తప్పు, ఒప్పు నిర్ణయించడానికి అవకాశం లేదు. డి.ఎస్.పి. గారు తప్పు చేయలేదని మీకు అనిపిస్తే 15, 20 రోజుల తరువాత మళ్లీ వారిని అక్కడే నియమించండి. మాకేమి అభ్యంతరం లేదు. ఎక్కడైనా ఆ అధికారి పనిచేయాలి కదా?

శ్రీ కె. చంద్రశేఖర రావు :- నిన్న హోం మినిస్టర్ గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. విషయాన్ని తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తామని మేమంటే It is not that we are totally siding the DSP. ఆ ప్రశ్నే లేదు. అది అపార్థం చేసుకుంటున్నారు. తప్పకుండా విషయాన్ని పరిశీలిస్తాము, ఎంక్వైరీ చేయిస్తామని హోం మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దయచేసి కార్మికులు వెంటనే సమ్మెను విరమించుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను సభ్యులకు హామి ఇస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. మల్లేష్ (ఆసిఫాబాద్):- ఇది ప్రజాస్వామ్యమా? గంటల తరబడి సభ సమయం వృధా అవుతోంది. అక్కడ మొత్తం బంద్ అయిపోతే, మట్లాడే అవకాశమే లేకపోతే ఎంత దురదృష్టకరం? కనీసం మినిస్టర్ గారి అవగాహనకొరకైనా మేము కొంత చెప్పవలసిన బాధ్యత వుంది. నాకు ఒక్క 2 నిమిషాలు సమయం ఇవ్వండి, మేము పరిష్కార మార్గం చెబుతాము ఈ సమస్యను పరిష్కరించవలసిన సమిష్టి బాధ్యత మనందరిపైనా వున్నది.

ఆదిలాబాదు జిల్లాలో 19వ తారీఖున జరిగిన సంఘటన వల్ల మొత్తం ఆదిలాబాదు

జిల్లాలో వుండే ఆర్.టి.సి. కార్మిక వర్గాల హృదయాలపై చాలా బలమైన గాయం తగిలింది. మంత్రి గారికి వచ్చిన రిపోర్టు కొంత వరకూ వాస్తవమైనప్పటికీ, అక్కడ జరిగిన దురుసు సంఘటనలను మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది.

ఒక తప్పతాగిన వ్యక్తి నిషాలో ఆర్.టి.సి. సిబ్బంది పట్ల అరాచకంగా ప్రవర్తించడం వల్ల గొడవ ప్రారంభమైంది. డ్యూటీలో ఉండే తమ సిబ్బందిని కొట్టడం వల్ల మొత్తం కార్మికులంతా సానుభూతిగా రావడం జరిగింది. మా కార్మికుడికి అన్యాయం జరిగింది. అతని మీద చర్య తీసుకోండని చెబితే కూడా డి.ఎస్.పి. స్పందించలేదు. లాఠీచార్జి ఎప్పుడైతే జరిగిందో దానిని కప్పిపుచ్చుకునేందుకు గాను అరెస్టు చేయడం జరిగింది. ఇతని మీద లాఠీ చార్జి జరిగినపుడు అసలు వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదనేది ఉత్పన్నమవుతోంది. కాబట్టి 20 మంది మీద కేసులు పెట్టడం జరిగింది. ఇది జిల్లాలోని మొత్తం డిపోలకు వ్యాపించడం జరిగింది. వర్కర్ల హృదయాలపై గాయం జరిగింది. కేసు కూడా అవసరం లేదని వారు కోరారు. మేము పరస్పరం మాట్లాడుకుంటామని చెప్పడం జరిగింది. ఇదంతా అక్కడ వాస్తవంగా జరిగితే, కేవలం అక్కడున్న అధికారులు పోలీసులు చెప్పే మాటలు వినడం భావ్యం కాదు. ప్రభుత్వానికి ఎంత బధ్యత ఉందో, మాకు అంతే బాధ్యత ఉంది. మాకూ సమాచారం తెలుస్తోంది. ఇప్పుడు పరిష్కార మార్గం కూడా ఉంది. డి.ఎస్.పి.ని అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయించండి. ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోమనండి.

12.00 మ॥

శ్రీ జి. హనుమంతరావు :- అధ్యక్షా, ఇది నా నియోజక వర్గంలో నేను ఉండే టౌన్‌లో జరిగిన విషయం. 19వ తారీకున ఒక ప్రయాణీకుడు హాజీపూర్ గ్రామంలో బస్సు ఎక్కాడు. అతని వెంట ఓ పది మంది మహిళలు ఎక్కారు. పాత మంచిర్యాల గ్రామంలో ఆపమని కోరాడు. బస్సు స్టాప్ లేదని డ్రైవర్ ఆపకుండా అక్కడున్న టౌన్‌లో ఉండే డాక్‌బంగ్లా దగ్గర ఆపాడు. అప్పుడు ఆ ప్రయాణీకుడు దిగుతూ పరుషపదజాలాన్ని ఆర్.టి.సి. డ్రైవర్ మీద వాడడం, అక్కడున్న కండక్టర్‌ని తిట్టుకుంటూ పోతున్నాడు. అది కండక్టర్ చెప్పడంతో డ్రైవర్ స్టీరింగ్‌ని ఆపి దిగివచ్చి ప్రయాణీకుణ్ణి కొట్టడం, అతనిని కొట్టేటప్పుడు, అతనికి సంబంధించిన వారు అక్కడకు వచ్చి డ్రైవర్ మీద చేయి చేసుకోవడం, దాని వెంట ఐదారు బస్సులు ఆగిన తరువాత డ్రైవర్ మిగతా కార్మికులు వచ్చి అక్కడున్న ప్రయాణీకుణ్ణి అతనికి సంబంధించిన వారిని కొట్టడంతో ఈ ఘర్షణ ప్రారంభమయ్యింది. దానితో బాటు డ్రైవర్ పోయి పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం, 20 నిమిషాల తరువాత పోలీసులు వచ్చి అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది. అతనిని అరెస్ట్ చేయవలసిన పని లేదు, మా దగ్గరకు తీసుకు వచ్చి క్షమాపణ చెప్పించండని ఆర్.టి.సి.వారు అన్నారు. అది పద్ధతి కాదని డి.ఎస్.పి అన్నారు. కావాలంటే పోలీస్ స్టేషన్‌కి వచ్చి మాట్లాడుకోండని చెప్పారు. మీ వద్దకు వచ్చి క్షమాపణ చెప్పుకోవడం పద్ధతి కాదని అన్నారు. నేను అరెస్ట్ చేయలేదని అనుమానం ఉంటే కన్‌సర్న్ సి.ఐ. డ్రైవర్ వచ్చి చూడమని అంటే డ్రైవర్, సి.ఐ చూసుకోవడం జరిగింది. మాకు కేసు అక్కర లేదు, మా వారి

ముందు క్షమాపణ చెప్పాలని ఆర్.టి.సి. వారు సి.ఐతో చెప్పడం జరిగింది. ఈ లోగా అక్కడ దాదాపు 35 బస్సులు జమకావడం జరిగింది. కానితో నాలుగైదు గంటలు ట్రాఫిక్ జామ్ అయ్యింది. మిగతా డ్రైవర్స్ ఈ డ్రైవర్స్‌తో ఘర్షణ పడడంతో పరిస్థితి అంతా డి.ఎస్.పి. చెప్పి చెప్పి అలసి లాఠీ చార్జీ చేయడంతో ఆ పరిస్థితి క్రియేట్ అయ్యింది. తరువాత కలెక్టర్ నాయకులందరిని పిలిచి దాదాపు మూడు, నాలుగు గంటలు చర్చించడం జరిగింది. ఒప్పుకుని డి.ఎస్.పి ఒకవేళ ట్రాఫిక్ క్లియర్ చేయడంలో ఎక్కువ బలం ఉపయోగించారా అని మొత్తం ఎంక్వయిరీ చేయించి అవసరమయితే ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చి తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందని కూడా చెప్పారు. అసలు ఇదంతా చూడకుండా వారిని సస్పెండ్ చేయాలి, లేకపోతే ట్రాన్స్‌ఫర్ చేయాలి లేకపోతే వార్ని దింపాలి అనడం మొండి వాదన. ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచించి తగు చర్య తీసుకోవాలని, ఒక పక్షాన ఆలోచించి చర్య తీసుకోవడం బాగా లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- ఏ విషయంలో అయినా వాస్తవాలు తెలియాలంటే విచారణ వేయాలి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- లోకల్ ఎం.ఎల్.ఏ చెప్పారు కదా!

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు :- ఆర్.టి.సి. కార్మికులు, ఆ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులు, కలెక్టరు. అధికారులు ప్రయత్నించిన తరువాత సమ్మె విరమించడానికి వారు వాస్తవంగా సంసిద్ధులయ్యారు. They wre almost on the verge of withdrawal. అసలు ఈనాడు సమ్మె జరిపించడానికి వెనకున్న వారు ఎవరు అనేది వారికి తెలుసు. పురుషోత్తమ రావు గారికి, మల్లేష్ గారికి తెలుసు. గతంలో ఆదిలాబాద్‌లో ఇటువంటి దానికి కార్మికులు 42 రోజులు సమ్మె చేయడం అనేది ఒక పద్ధతిగా వస్తోంది. ఇంకో విషయం గమనించాలి. ఈ రోజు భారత దేశంలోనే ఏ రవాణా సంస్థ నడపని పద్ధతిలో అంటే 1,28,000 కార్మికులకు ఉపాదిని అందచేస్తూ, 28,000 గ్రామాలకు 16,000 బస్సులతో ఆర్.టి.సి. సేవలను అందిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోనే కాదు. అక్కడ ఇప్పుడున్న టెండెన్సీ ఇంకో చోట రిఫ్లెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇటువంటి మంచి సంస్థని, ప్రజోపయోగ సంస్థను పడగొట్టుకున్న వారమవుతాము. ఆ బాధ తప్ప ఆదిలాబాద్‌లో బస్సులు తిరగకూడదు అని కాదు. ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది. తప్పకుండా వీలయినంత త్వరలో సమ్మె విరమించడానికి ప్రభుత్వ పరంగా ఆర్.టి.సి. పరంగా చేపట్టవలసిన అన్ని చర్యలు చేపడతామని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. పురుషోత్తమ రావు :- ఈ సమస్య పరిష్కారం కావాలి. జీరో అవర్ లో మాట్లాడాము. సాయంత్రానికో, రేపటివరకో ఈ సమస్య పరిష్కారం చేస్తారా? ఈ రోజు

అష్యూరెన్స్ కావాలి. దయచేసి వారిని తమద్వారా అడిగేది ఏమంటే వారు ప్రయత్నం చేస్తారో, లేకపోతే హోమ్ మినిస్టర్ ప్రయత్నం చేస్తారో, ఎం.ఎల్.ఏ ప్రయత్నం చేస్తారో. ఈ రోజు చేస్తారో, రేపు చేస్తారో చెప్పమనండి.

**Sri K. Chandrasekhar Rao** :- This is causing concern to the Government also. హోమ్ మినిస్టర్, ఈ మంత్రి, ఆ మంత్రి అని కాదు. టోటల్ గవర్నమెంట్ ఈజ్ వర్కింగ్. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాము. Definitely we are concerned. We are seizd of the matter, Sir, వీలయినంత త్వరలో ముగించడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రెండు మూడు రోజుల్లో చేస్తారా?

శ్రీ కె. చంద్రశేఖర రావు :- ప్రయత్నం చేస్తాము.

## 1997-98 సంవత్సరమునకు బడ్జటుపై సాధారణ చర్చ

12.10 మ॥ శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, అశోక గజపతి రాజు గారు ప్రవేశ పెట్టిన బడ్జటు రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా గాని, రాష్ట్ర ప్రజలు ఆశించిన విధంగా గాని లేదు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన తరువాత అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. అధ్యక్షా, ఇక్కడ ఫైనాన్స్ మినిస్టర్ గారు లేరు. బడ్జెటు లోటుతోబాటు ఆయన లోటు కూడా ఉంది.

**Sri P. Ashok Gajapathi Raju:-** (Entering the House) I was called by the Hon'ble Speaker, with whom I was there. I cannot commit breach of privilege of this House. I am sorry that I was late.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :- ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి రానీయకుండా తెలుగు దేశం పార్టీని గెలిపించింది ప్రేమతో కాదు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన చూసిన తరువాతనే కీ.శే. శ్రీ యన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాతనే , తాను ప్రారంభించినటువంటి సంక్షేమ కార్యక్రమాలు కానీయండి, తాను తీసుకొన్న పరిపాలనా వ్యవహారంగా తీసుకొన్న కఠినమైనచర్యల వల్ల కానీయండి ప్రజలు తెలుగు దేశం పార్టీని అత్యధిక మెజారిటీతో అధికారంలోకి తీసుకురావడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రజల యొక్క అభీష్టానికి భిన్నంగా పరిపాలనను కొనసాగించడమే కాకుండా ప్రజలు నిర్మించుకొన్న ఆశాసౌధాలను కుప్పగా కూల్చి వేసి తెలుగుదేశం పార్టీ సిద్ధాంత, ప్రణాళికా విధానాలలో మార్పులు చేసి, నిటారుగా చీలిపోయి రాష్ట్ర ప్రజలకు ఒక విచిత్రమైన బడ్జటుని వీరు ప్రసాదించడం జరిగింది. ఈ బడ్జటు ప్రసంగాన్ని టీవి ద్వారా టెలీకాస్ట్ చేయడం ద్వారా కోట్లాది ప్రజలు తిలకించడం జరిగింది. సుదీర్ఘమైన వీరి ఉపన్యాసములో ప్రజలకు అవసరమైన, ఆచరణ యోగ్యమైన ఏ ప్రతిపాదన లేకపోవడం వల్ల ఎంతో మంది నిరుత్సాహపడడం,

ఆవలింతలు వేయడం రాష్ట్ర వ్యాప్తముగా ఈ బడ్జెటును రిసీవ్ చేసుకోలేదన్నది నిర్వివాదాంశం. దీనికి ప్రధానంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ఈ బడ్జెటులో లోటు ఏ విధంగా పూడుస్తారో ఇందులో వివరించలేదు. ఎన్నికలలో నిమగ్నమై ఉన్నప్పుడు అధికారులు రూపొందించినప్పుడు ఒక సుదీర్ఘమైన బడ్జెటుగా అశోకగజపతి రాజు గారు చదవడం అంత సమంజసంగా లేదు. ముఖ్యమంత్రి గారు కూడ వ్యాఖ్యానం చేయడం జరిగింది. బడ్జెటు లోటు 562.08 కోట్లుగా చెప్పడం జరిగింది. ఇటువంటి లోటు బడ్జెటుని ఈ రాష్ట్ర శాసన సభ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ప్రవేశ పెట్టలేదు. ఈ లోటుని ఏవిధంగా పూడుస్తారన్న సందేహాన్ని పత్రికా సంపాదకులు, రాజకీయ పార్టీనాయకులు, ఆర్థిక వేత్తలు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. దీనిపైన సంపాదకీయాలు వ్రాయడం జరిగింది. లోటుని ఏ విధంగా భర్తీ చేస్తారో ఈ బడ్జెటు ప్రసంగంలో చెప్పనే లేదు. లోటు బడ్జెటు ఉన్నప్పటికి ఏదో వంగవీటి రత్నకుమారి మా పార్టీలో చేరింది కాబట్టి మాకు ఏమీ లోటు లేదన్న పద్ధతిలో ఈ ప్రభుత్వం పోతోంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఆవిడ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికి చంద్రబాబు నాయుడు ఇంటిలో ప్రత్యక్షం కావడం... ఈ లోటుకి సంబంధించి ఏలాంటి వివరణ ఇవ్వడం జరగలేదు. ప్రభుత్వాన్ని విమర్శించడమే ప్రతిపక్షాల పని అని వారు అనుకొంటే అది సరైన పద్ధతి కాదు. ప్రభుత్వానికి వాస్తవానికి బ్రహ్మాండమైన మెజారిటీ ఉన్నప్పటికీ మీ చూపులన్నీ కాంగ్రెస్ పార్టీ వైపు ఎందుకు ఉన్నాయనే విషయంగా నేను చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో కొనసాగాలంటే ఈ డిఫెక్ట్ ఎఫెక్షన్‌తో కన్నా డిఫెక్షన్స్ కావు. నమ్మకం లేని పరిస్థితులలో తిరుగులేని మెజారిటీ ఉన్నా మీ పరిపాలన ఈ విధంగా ఉంది. మీరు తీసుకోబోయే కార్యక్రమాలతో ప్రజలకు విలువైన డైరెక్షన్ ఇస్తున్నారనే విషయం పై దీని ప్రభావం చూపుతుందని ప్రత్యేకంగా చెప్పడం జరుగుతోంది. 1997 - 98 ప్రణాళిక పెట్టుబడి 3,809.06 కోట్ల రూపాయల లోటు 562.08 కోట్ల రూపాయలతో బడ్జెటు ప్రవేశ పెట్టాలి. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ 1397.05 కోట్ల రూపాయలు. కానీ పోయిన సంవత్సరంతో పోలిస్తే గత సంవత్సరం 2988 కోట్ల రూపాయలు. దీనితో పోలిస్తే గణనీయముగా పెట్టుబడిని పెంచామని అన్నారు. వాస్తవానికి 27.04 కోట్లు మాత్రమే పెంపు ఉంది. ప్రస్తుతం అప్రూవ్ చేసినటువంటి 3533 కోట్ల రూపాయలు కేవలం ప్లానింగ్ కమీషన్ రాజంలో ఉన్న వివిధ వనరులను పరిశీలించిన తరువాత ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మంత్రి గారు ప్లానింగ్ కమీషన్‌ని ఒప్పించే ప్రయత్నం చేశాక 3533 కోట్ల రూపాయలు ఇస్తామని అప్రూవ్ చేశారు. 276 కోట్ల రూపాయలనే అదనంగా అందులో చేర్చి ఈ మొత్తం బడ్జెటుని రూపొందించడం జరిగింది. ఇందులో ఒక విచిత్రమైన అంశం ఉంది. అది బడ్జెటు డాక్యుమెంట్‌లో కనిపించింది. అదేమంటే బడ్జెటు సహజంగా లోటు బడ్జెటు ఉంటుంది. రెవిన్యూ లోటు బాగానే చూపించారు. కానీ బడ్జెటులో ప్రణాళిక పెట్టుబడి తోనే లోటు ఉంది. ప్రణాళికా పెట్టుబడిలో లోటు ఉండడం ఏమిటి? పైగా రెవిన్యూ లోటు ఏ విధంగా తీరుస్తారో

చెప్పలేదు. ఈ ఆంధ్ర రాష్ట్రంలో మద్యం ఏరులై పారితే తప్ప ఈ ప్రభుత్వ నావ కదలదనేది స్పష్టంగా ఉంది. ఇది వేరే అంశం. కానీ, ప్రణాళిక పెట్టుబడిలోనే ఉంది. 3009.06 కోట్ల రూపాయల లోటు కూడా అందులో చూపించడం జరిగింది. దీనికి సరైన అంశం చెప్పకుండా ఒక బడ్జెటుని అధికారులు రూపొందించారు. దానికి కూడా ఇందులో వివరణ ఇవ్వకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఎక్స్‌ప్లనేటరీ మెమోరాండం వాల్యూం పి/3 పేజీ, 9, 10 లో ఈ అంశాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అందులో స్టేట్ ప్లాన్ పెట్టుబడి కూడా చూపించారు. 1547 కోట్ల 72 లక్షల 13 వేల రూపాయలు రాఊ పరంగా ఉన్న డబ్బుని ప్రణాళికా పెట్టుబడిలో చూపించడం జరిగింది. కేంద్రం ద్వారా వచ్చేది 1965 కోట్ల 61 లక్షల రూపాయలని చూపించారు. ఇవి రెండూ కలిపితే రు. 301 కోట్ల 26 లక్షల 87 వేల లోటు ప్రణాళికా పెట్టుబడి లోనే ఉంది. ఈ డాక్యుమెంట్‌లోనే పెంచడం జరిగింది. దీని విషయమై కూడా ఎటువంటి వివరణ ఇవ్వలేదు. చరిత్రలో ప్రథమంగా ఇటువంటి ప్రణాళికా పెట్టుబడి రూపొందించిన ఘనత మన మంత్రి గార్కే దక్కుతుందని తెలియజేస్తున్నాను. క్రొత్త ప్రణాళిక గానీ, లోటు ఎలా పూడుస్తారని కనీస బడ్జటులో చెప్పకున్నా వారి కామెంట్‌లో కూడా ఇందులో చెప్పడం జరగలేదు.

12.20 మ॥ రాజుగారు ప్రవేశపెట్టిన బడ్జెటు పేద వాని బడ్జెటు అని ఇందులో చెప్పవచ్చు. ఈనాడు సంతానం రిపోర్టు ఒకసారి పరిశీలిస్తే మొత్తం భారత దేశంలో నల్ల ధనం సమాంతరంగా ఉంది. నల్ల ధనం లెక్క కట్టడంలో కమిటీలలో కానీయండి, శాస్త్రవేత్తలలో కానీయ్యండి వాళ్ల వాళ్ల, అభిప్రాయాలు ఎన్నో చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో కోట్లాది రూపాయలు గడించిన వారు కాని పెద్ద పెద్ద జమిందారులు, భూస్వాములు కానీయండి వీళ్లు కొనసాగిస్తున్న కార్యక్రమాలను కొంచెము వాటిని నియంత్రించి ఆ డబ్బును పేద వానికి ఇచ్చే విధంగా మళ్లిస్తారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుపేదలను ఏవిధంగా ఆదుకొంటారు. రాష్ట్రంలో అభివృద్ధిని ఏవిధంగ కొనసాగిస్తామనే అంశం లేకుండా కేవలం పేదవాని బడ్జెటు ఇందులో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెటు మొత్తం అశోకుని దరహాసం అని చెప్పవచ్చు. చాలా బ్రహ్మాండంగా సుదీర్ఘంగా చేసినటువంటి ప్రసంగంలో వారు చాలా తృప్తికరంగా ఉన్నారు. ఇది అశోక దరహాసం అయినప్పటికి చంద్రునికి మాత్రం మనస్తాపం కలిగించింది. చంద్రుని మనస్సుతో మిళితమైనటువంటి దరహాసం అశోకునికి అయితే మిళితమైనటువంటి బడ్జెటు వల్ల ఆంధ్ర రాష్ట్రంలో బడుగువర్గానికి చెందినటువంటి ప్రజల ముఖం మీద మందహాసాన్ని చిగురించే విధంగా చేయలేదని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఇందులో రాజుకు పేదవానికి ఉన్నటువంటి వైరుధ్యాన్ని, ఉన్నవాడు పేద వాణ్ణి ఏవిధంగా దోచుకొంటున్నాడు అనేటటువంటి అంశం చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. ఇదే కొనసాగుతుందని విషయాన్ని అందులో చెప్పడం జరిగింది. దీనిని ఏవిధంగా ఆదుకొంటామో అందులో చెప్పలేదు. తెలుగు దేశం పార్టీ అధికారం నుంచి పోయే ముందు ప్రవేశ పెట్టిన బడ్జెటు కన్నా 1989 లో డా. చెన్నారెడ్డి గారు తక్కువ ప్రణాళికా పెట్టుబడి పెట్టడం జరిగింది. పిండి కొద్ది రొట్టె అని వారు చెప్పడం జరిగింది. దాని తరువాత ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. అది చాలా దయనీయమైన పరిస్థితి ఆ కథకు నేను మళ్లీ పోవడం లేదు. డా. చెన్నారెడ్డి గారు పిండి కొద్దీ రెట్టె అంటే శ్రీ ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత పిండి లేకుండానే నేను

రొట్టె చేస్తాననే పద్ధతిలో తెలుగుదేశం పార్టీ బడ్జెటు ప్రవేశ పెట్టడం జరిగింది. శ్రీ ఎన్.టి. రామారావు గారు పోయిన తరువాత పిండిలేకుండానే రొట్టెలే కాదు ఉన్న రొట్టెను ముక్కలు ముక్కలుగా చేసి దానికి బడ్జెటు రూపంలో చూపించేటటువంటి ప్రయత్నం చేశారు. విస్తర్లు నాకే వాని మూతులు నాకే పద్ధతిలో ఈ బడ్జెటు ఉన్నది అని ఘంటాపథంగా వారియొక్క సుదీర్ఘమైనటువంటి ప్రసంగంలో చెప్పడం జరిగింది. వనరుల సేకరణకు సంబంధించి గాడ్గిల్ ఫార్ములా ప్రకారం రాష్ట్ర పాపులేషన్ పరిగణనలోకి తీసుకొని 60 శాతం కేటాయింపులు చేస్తారు. రివైజ్డు గాడ్గిల్ ఫార్ములా ప్రకారంగా 25 శాతం పెర్క్యాపిటా ఇన్‌కం, మిగతా 15 శాతం మన పెరఫార్మన్స్ బట్టి ఉంటుంది. బడ్జెటులో మన పెరఫార్మన్స్ ఏమిటి అనేది ఒక్క సెంటెన్సులో కాని ఎక్కడ కూడా చెప్పిన సందర్భం ఇందులో లేదు. యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి కామన్ మినిమమ్ ప్రోగ్రాముకు అనుగుణంగా ఉన్న విషయాన్ని ఈ బడ్జెటులో చెప్పడం జరిగింది. మనకు సంబంధంలేని అటువంటి అంశాన్ని ముఖ్యమంత్రి గారు 10 పాయింట్లు ఫార్ములాను చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నటువంటి కార్యక్రమాలను కొనసాగించాలనేటటువంటి అంశం ఒకటి. ట్యాక్స్ ఇన్సిడెన్సి షేర్ చేసేటటువంటి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని అందులో 50 శాతం డబ్బులు రాష్ట్రానికే ఉండాలని అంశం. Transfer of powers as far as buying of Taxes on Sugar, Tobacco, etc is concerned తదితర మిల్‌మేడ్ టెక్స్‌టైల్సు వీటి ఇన్సిడెన్సి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే విధంగా ముఖ్యంగా ప్లానింగ్ కమీషన్ రోలు తగ్గించే ప్రతిపాదనలు ముఖ్యమంత్రిగారు, ప్రధాన మంత్రి గారు యునైటెడ్ ఫ్రంటు స్టీరింగ్ కమిటీ ముందు కామన్ మినిమమ్ ప్రోగ్రాము ముఖ్యమంత్రి గారు ఉంచడం జరిగింది. దీనికి అనుగుణంగానే బడ్జెటు ఉంటుందనే విషయాన్ని బడ్జెటు ప్రసంగంలో మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో తక్కువగా ఉంటున్నారు. ఢిల్లీలో ఎక్కువగా ఉంటున్నారు. బడ్జెటులో కామన్ మినిమమ్ ప్రోగ్రాము ఆధారంగా రాష్ట్రానికి అధికంగా మేము డబ్బులు తెచ్చుకొంటాము అన్న అంశాన్ని చెప్పడం జరగలేదు. ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి పోవడం ప్రధాన మంత్రిని కలవడం ఆ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఆ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది, దాని మీద మక్కువ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన ఇటువంటి 10 పాయింట్లు ప్రోగ్రాము వల్ల ఏవిధంగా కేంద్రం నుంచి డబ్బు తెచ్చుకొంటారో నాకు అర్థం కాదు. 10 వ ఫైనాన్సు కమీషన్ ఆర్టికల్ 281 ప్రకారం జూన్ 15, 1992న ఏర్పాటు చేయబడింది. దాని రిపోర్టు కూడా 26 నవంబరు 1994 ఇవ్వడం జరిగింది. గతంలో ట్యాక్స్ మీద 85 శాతం మనకు వస్తే 10 వ ఫైనాన్సు కమీషన్ రికమెండేషన్ వలన అది 77.5 శాతానికి తగ్గిపోయింది. 1995-96 నుంచి 2 వేల సంవత్సరం వరకు ఏవిధంగా ఉండాలనేటటువంటి విషయం చెబుతున్నారు. కామన్ మినిమమ్ ప్రోగ్రాము ఏమన్నా ప్రతిపాదించినప్పటికి ఏవిధంగా సఫలీకృతం అవుతుందో మంత్రిగారు ఇందులో చెప్పడం జరగలేదు. ఏ రంగాన్ని చూసినా కూడా నిర్వీర్యమైపోయాయి చాలా నిస్సారంగా ముదుకు పోలేని దుస్థితిలో ఉన్నాము. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శ్వేత పత్రాలను రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు చేరే విధంగా సంధించినప్పుడే అన్ని

విషయాలు చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర పరిస్థితి ప్రపంచ బ్యాంకు షరతులకు ఆంధ్ర ప్రజల జీవితాలకు ముడిపెట్టే విధంగా బడ్జెటును రూపొందించడం జరిగింది. ఇందులో సర్వీసింగ్ ఎక్స్‌పెండిచర్ ఇన్‌క్రీజింగ్ 9 శాతం నుంచి 17 శాతానికి పెరిగింది. 10 సంవత్సరాలలో 8 సంవత్సరాలు మనం చూసుకొంటే 124 కోట్ల రూపాయల నుండి 1992-93 వరకు 1180 కోట్ల రూపాయలకు పెరిగిందని చెప్పడం జరిగింది. మొదటి 5 సంవత్సరాలలో యావరేజి డెఫిసెటు 132 కోట్ల రూపాయలు ఉండేది. పోయిన 5 సంవత్సరాలలో 598 కోట్ల రూపాయలు, కేవలం ఈ సంవత్సరాలలోనే డబుల్ అయినది. ఈ డెఫిసెటు డబుల్ కావడానికి కారణం మన వైఫల్యమా లేకపోతే అవినీతా లేక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో లోపం ఉందా? ఇవి అన్నీ ఆలోచించకుండా మనకు ఏమి తెలియనట్టు మేము చాలా అమాయకులం అన్నట్టు ఉన్నది. ప్రపంచ బ్యాంకుకు రిఫర్ చేయడం, ప్రపంచ బ్యాంకు ఈ పరిస్థితి పరిశీలిస్తున్నదని మంత్రిగారు చెప్పడం, ఈ రాష్ట్ర ప్రజలను. రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులను ముఖ్యంగా ఎకనామిస్టులను అవమానపరిచే విధంగా ఉంది. కాని ఇందులో చెప్పుకోతగ్గది ఏమీ లేదు. వారి యొక్క బడ్జెట్ ప్రసంగంలో 'అధ్యక్షా' అని ఎన్నిసార్లు అన్నారో నాకు తెలియదు కాని. 'ప్రపంచ బ్యాంక్' అని మాత్రం 17 సార్లు అన్నారు. బడ్జెట్‌ను ప్రపంచ బ్యాంక్‌కు సబ్‌మిట్ చేశారా, లేక రాష్ట్ర శాసన సభకు సబ్‌మెట్ చేశారా అన్నది అర్థం కావటం లేదు. అవసరమైన వనరులను సమీకరించి బీద ప్రజలను ఏ విధంగా ఆదుకుంటే బాగుంటుంది, ఆంధ్ర రాష్ట్రంలో తిండిలేని వాడు ఏవిధంగా మారిపోయాడు. దీనికి కారణం ఏమిటి? దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నది. వారు ఆ విధంగా చేయకపోవడానికి కారణం శక్తిలేక పోవటం కాదు. కమిట్‌మెంట్ లేక మరియు వచ్చే మూడు సంవత్సరములలో కూడా అధికారంలో ఎలా కొనసాగాలని ఆలోచించడం వల్ల, భవిష్యత్తులో కూడా కేంద్రంలో, తుమ్మితే ఊడిపోయే ముక్కుతో, భాగస్వాములుగా ఉండాలనే ఆలోచన వల్ల తప్పితే శక్తి లేక కాదు. శక్తి ఉండి కూడా బడ్జెట్‌లో ప్రదర్శించలేదని అంటున్నాను. ప్రణాళికేతర వ్యయం ఎక్కువైపోయింది. సిబ్బంది జీత భత్యాలకే డబ్బు అంతా కూడా సరిపోయే ప్రమాదం రాబోయే రోజులలో వస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఉండవని 10 వ ఆర్థిక సంఘంలో కె.సి. పంత్ రెండు సంవత్సరముల క్రితమే చేసిన హెచ్చరికను ఖాతరు చేయుటం లేదు. కేవలం బడ్జెట్‌లో 'జన్మభూమి' మీద గాని, ఇతర కార్యక్రమాల మీద గాని ఆధారపడటం జరిగింది. జన్మ భూమి తప్పిస్తే 'ప్రపంచ బ్యాంక్' అనే ఇంకో 'ఖర్మభూమి' ని చెబుతున్నారు. ప్రపంచ బ్యాంక్ మీదనే ఆధారపడిన పరిస్థితి ఉంది. బడ్జెట్ అనేది కేవలం ఒక్క రాష్ట్రంలోనే కాక మొత్తం దేశంలో సంవత్సరానికొకసారి రాజ్యాంగబద్ధంగా పెట్టే తప్పనిసరి తద్దినంగా చూస్తున్నారు. ఈ [illegible] మార్పు రావాలని కోరుతున్నాను. ప్రజలు ఎంతో విశ్వాసంతో, పార్టీ మీద నమ్మకంతో [illegible] మెజారిటీ ఇచ్చినప్పుడు కొన్ని ధైర్యమైన నిర్ణయాలు తీసుకొని వినూత్నమైన ప్రణాళిక పెట్టుబడులు పెట్టాలి. కాని దానిని విస్మరించడం జరిగింది. మనకున్న అప్పులకు, [illegible] లేదని చెప్పాలి, శాసన సభను అమ్మితే ఎన్ని కోట్లు వస్తాయని అధికార పక్షంవారు [illegible] పరిస్థితి వస్తుందని అనుకుంటున్నాను. మెడికల్ కాలేజ్, సికిందరాబాద్ లో ఉండే సెంట్రల్ జైలు అమ్ముతున్నారంటే, శాసన సభలో మాధవరెడ్డి గారు అమ్మే ఆలోచనలేదని [illegible] చెప్పారు. కేబినెట్ లో నిర్ణయాలు ఐపోయాయి. గాంధీ మెడికల్ కాలేజ్‌ను, జైలును

అమ్ముతున్నారు, జైలులో ఉన్న ఖైదీలను కూడా విడుదల చేస్తే బాగుంటుంది. రాష్ట్రంలో మీ ప్రభుత్వంకు ఉన్నటువంటి ఆస్తుల వివరములు ఇందులో చెప్పటం జరగలేదు. ఎసెట్స్ ఎన్ని ఉన్నాయో చెప్పకుండా అప్పులు మాత్రమే చెప్పటం జరిగింది. కేంద్రం నుండి పొందినవి రూ. 12.336.04 కోట్లు, స్వతంత్ర సంస్థల నుండి రూ. 889.99 కోట్లు, ఓపెన్ మార్కెట్ నుండి 4, 627.59 కోట్లు మొత్తం నికర అప్పులు రూ. 17,853.67 కోట్లు మీరు ప్రతిపాదించారు. వీటికి ఏటా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన వడ్డీ రూ. 357 కోట్లు. ఈవిధంగా ఆంధ్ర రాష్ట్రం మొత్తం ను అప్పులకుప్పలో పడవేసింది తెలుగుదేశం ప్రభుత్వం. ఆంధ్ర రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ ఎంత అప్పుతో పుడుతున్నాడో మన జనాభాను పరిగణలోకి తీసుకొని భాగిస్తే అర్థమవుతుంది. 1991లో సెన్సెస్ చేయడం జరిగింది. జనాభా 6,65,08,000 లుగా చెప్పడం జరిగింది. 1991 నుండి ఇప్పటి వరకు జనాభా ఎంత పెరిగిందో ప్రభుత్వం వద్ద గణాంకాలు లేవు. 91 నుండి ఏమి జరుగుతోందో కూడా ప్రభుత్వం కు తెలియదనుకోండి, అది వేరే విషయం. పోయిన సంవత్సరం ఎంత జనాభా ఉందో, ఈ సంవత్సరం కూడా అంతే ఉందా. అంటే ఆంధ్ర రాష్ట్రంలో ఎవరూ పిల్లలను కనటంలేదనే పద్ధతిలో ఉన్నది. 6,65,08,000ల జనాభాను అప్పులతో భాగహారిస్తే ఆంధ్ర రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ ఎంత అప్పుతో పుడుతుందంటే రు. 2684,43,94,659/-ల అప్పుతో పుడుతుంది. ఈనాడు ఆంధ్ర రాష్ట్రం గర్భ మీద, నేల మీద పడ్డ శిశువు ఏడుస్తున్నాడంటే ఇంత పెద్ద అప్పే కారణం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఒక్కొక్కరికీ రూ. 2,000/- ల లేక రూ. 2,000/- కోట్లా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- మీకుకూడా నమ్మకం కలగటం లేదు. నాకు కూడా ముందు నమ్మకం కలగలేదు సర్. అందుకే చిన్న చిన్న కేలిక్యులేటర్‌లతో లెక్కలు చేయక, పెద్ద కేలిక్యులేటర్‌తో చేసి అనుమాన నివృత్తి చేసుకోవడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా నేను లెక్కలలో వీక్ కావచ్చు, అయినప్పటికీ చాలా శ్రద్ధతో అందరి సహాయం తీసుకొని కాలిక్యులేట్ చేశాను. ఒకవేళ తప్పయితే మీరు చూసి చెప్పండి. ప్రతి శిశువు మీద ఉండే అప్పులు చెబితే మీకు కూడా ఆశ్చర్యం కలుగుతుంది. వాస్తవం ఏమంటే మీరు ప్రతిపాదించిన బడ్జెట్ మీరు తయారు చేసిన బడ్జెట్ కాదు, అధికారులు తయారు చేసినది. కాబట్టి మీకు ఆశ్చర్యం కలుగవచ్చు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీరు ఏ కేలిక్యులేటర్ వాడారో అడ్రస్ చెబితే....

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు : నా ప్రసంగం పూర్తి చేసే లోపు అశోక్ గజపతి రాజు గారు లెక్క చేయవచ్చు, గుణకారాలు, భాగహారాలు చేయవచ్చు, సరైన ప్రకటన కాదంటే చెప్పమనండి, ఒప్పుకుంటాను. అధ్యక్షా, కాలిక్యులేట్ చేయమనండి. Nobody can be hanged for that. I am only declaring the authentic figures. Let the Finance Minister work on it and collect the correct information. I have no objection for that. అధ్యక్షా, ఇది కేవలం రూ. 17,853.67 కోట్లు అప్పు ఉంటేనే ప్రతి బిడ్డ మీద ఇంత అప్పు ఉంటుంది. కాని ఇందులో మీరు జపాన్, తదితరుల నుండి తీసుకున్న అప్పు కలపలేదు. ఆ రూ. 800 కోట్లు కూడా కలిపితే మొత్తం అప్పు రు. 25,000 ల కోట్లు అవుతుంది.

12.40 మ॥ 25 వేల కోట్ల రూపాయల అప్పులు మొత్తము చేరితే అది రూ. 3760 కోట్లు ప్రతి పుట్టిన బిడ్డ మీద ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా కోట్లు అని పదేపదే చెప్పుతున్నాను. అయ్యా, స్పీకర్ గారూ, మరొకసారి చెబుతున్నాను 2,684 కోట్ల 43 లక్షల 94 వేల 659 రూపాయలు.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మీకు ఎవరయితే ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారో వారితో కాంటాక్ట్ చేసి రేపైనా చెప్పండి మాకు. మాకు ఆ కాలిక్యులేషన్ అర్థం కావడం లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు : - సార్. మీకు అర్థం కాకపోతే చేసిచూపండి సార్, ఇంత అప్పుతో ప్రతి పుట్టే బిడ్డ పుట్టిన ఇంట్లో సంతోషం 'ఏముంటుంది అధ్యక్షా? 21 వ రోజు చేసుకొనే అవకాశం లేదు. 21 రోజుల్లో క్రెడిల్ సెరిమనీ కాదు అధ్యక్షా, ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ పెట్టడానికి చర్యలు తీసుకోవాలి పాపం తల్లిదండ్రులు, ఐ.పి. పెట్టడానికి ఫంక్షన్ చేయాలి. ఎవరి మీద పెట్టాలి ఐ.పి.? ప్రపంచ బ్యాంకు మీదనా, జపాన్ మీదనా? అడ్వకేట్ జనరల్‌ను పిలిపించండి అసెంబ్లీకి. ఏకోర్టులో ఎవరిపైన, ఏ విధంగా పెట్టాలనే సలహాను ఇప్పిస్తే రాష్ట్ర ప్రజలకు ఏదైనా మంచి చేసినట్లుందని నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

తొమ్మిది సంవత్సరా క్రితం మన అప్పులు 4630 కోట్ల రూపాయలుంటే, ఇప్పుడు రికార్డు స్థాయిలో 17 వేల కోట్ల పైన ఉంది. 1988 లో మనం కేంద్రం నుంచి తీసుకున్న అప్పు 3370 కోట్లు ఉంటే, ఇప్పుడు 12 వేల కోట్లకు చేరుకుంది. ఇప్పటికీ వరల్డ్ బ్యాంకు నుంచి గానీ, జపాన్ నుంచి గానీ, ఇతర సంస్థల నుంచి గాని దాదాపు 8 వేల కోట్లు అంటే మొత్తం 20 వేల కోట్ల రూపాయల అప్పు చెల్లించవలసిన ప్రమాద పరిస్థితి ఏర్పడింది.

ఇంఉదలో మంచినీటికి గాని, ఫ్లోరిన్ తదితర వివరాలలోకి నేను పోదలచుకోలేదు. విజయవాడ, చిలకలూరిపేట తదితర మంచినీటి పథకాలకోసం జపాన్ నుండి రు. 322 కోట్లు కోరడం జరిగింది, హడ్కో తదితర సంస్థలనుండే గాకుండా ప్రపంచంలోని సంస్థల నుండి తీసుకుంటామని చెప్పడం జరిగింది. మన రాష్ట్రానికి జాతీయవిపత్తు నిధిక్రింద కేంద్రం నుంచి వచ్చింది రు. 140 కోట్లు 7577 కోట్ల నష్టం వాటిల్లితే కేంద్రం ఇచ్చిన రు.140 కోట్లు బ్రహ్మాండంగా ఇచ్చిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధికి రు. 60 కోట్లు వస్తే దానిని గొప్పగా చెబుతున్నారు. కేవలం అప్పుల మీదనే మనం ఆధారపడినామన్న విషయాన్ని ఇందులో చెప్పడం జరిగింది.

దీనిలో నీటిపారుదల రంగం కానివ్వండి, పారిశ్రామిక రంగం కానివ్వండి అన్ని విషయాలను రెండు నిముషాలపాటు తీసుకొని కంక్లూడ్ చేస్తాను. ఇందులో మన నీటి పారుదల రంగం అంత ఆశాజనకంగా లేదు. 1983 నుండి మీరు అధికారంలో ఉన్నారు. ఒకసారి ప్రతిపక్షంలో కూడా ఉన్నారు. ఈ రాష్ట్రంలో 717 లక్షల హెక్టార్లు సాగుచేయాలనుకుంటే కేవలం 121 లక్షల హెక్టార్లు, మాత్రమే వ్యవసాయ యోగ్యం చేసే అవకాశం కలిగింది.

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే 45 వేల కోట్ల రూపాయలు కావాలి. వీటికి ఎలాంటి ప్రతిపాదన లేదు. 1980-81 లో సాగునీటి కాలువల ద్వారా 16.93 లక్షల హెక్టార్లు తీసుకుంటే, 1995-96 లో ఇది 15.39 లక్షలకు తగ్గింది. చెరువుల ద్వారా 9 లక్షల హెక్టార్ల నుండి నేడు 7.47 లక్షలకు తగ్గింది. చెరువుల ద్వారా 9 లక్షల హెక్టార్లు సాగులోకి వస్తే, ఇప్పుడు 95-96లో ఎక్కువై 16.5 లక్షల హెక్టార్లకు చేరుకుంది. కాని కేవలం బావుల ద్వారానే మనం వ్యవసాయయోగ్యమైన ఆ భూమిని వ్యవసాయానికి మార్చగలిగాము. కాని ఇది భూగర్భ జలాల మీద ఆధారపడవలసి వుంటుంది. విద్యుదుత్పాదనకు ముడిపడిన దీనిని మనం ఎక్కువగా నమ్మకం పెట్టుకోలేం. కాలువలకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో మనం తిరోగమనదిశలో ఉన్నాము. సాగునీటి కాలువల విషయంలో నిర్వహణ అధ్వాన్నంగా ఉందని వారు చెప్పడం జరిగింది. దానిని కూడా ప్రపంచ బ్యాంకుకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి విషయాన్ని వారికి అప్పగించడం చూస్తే ఈ ప్రభుత్వాన్ని కూడా వారికే అప్పగించాలని ఆలోచిస్తున్నట్లుగా ఇందులో ఉంది గాని, సమర్థవంతంగా ఈ పరిస్థితిని ఎదుర్కొంటామని ఏ ఒక్క అంశం చెప్పలేదు. ఈనాడు ఒక గ్రామానికి నీరు అందించాలంటే ప్రభుత్వానికి రు.1206/-లు అవుతుంది. కాని ఒక గ్రామానికి రు. 40/- నుండి 60/- వరకు ట్యాక్స్ వసూలు చేస్తున్నాము. దీని వలన వచ్చేది కేవలం రు.19 కోట్లు మాత్రమే అంటే 10 శాతం మాత్రమే పొందగలుగుతున్నాము. అది జీతభత్యాలకు మాత్రమే సరిపోతుంది. ఈ నిర్వహణ వ్యయం రు. 1094 కోట్లను రైతులకు ఒప్పించి వారినుండి రాబట్టుకోవాలి. రైతులలో నమ్మకం కలిగించడానికి శ్వేతపత్రాన్ని సంధించారు. దాని ద్వారా రైతు నాయకులను పిలిపించి వారినుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేసే విధానాలను అన్వేషించడంలో విఫలమయ్యారు.

ఇక ప్రాజెక్టుల విషయానికి వస్తే, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు గత సంవత్సరంలో 48 కోట్లు ఇస్తే, ఇప్పుడు 108 కోట్లు చేశారు. సోమశిల ప్రాజెక్టుకు 12 కోట్లు కేటాయించి 10 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు, అదీ జీతభత్యాలకు అదేవిధంగా శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ హంద్రీనీవా సుజల స్రవంతి వంటి వాటికి కేటాయింపులు చేయడం, దానిని జీతభత్యాలకు మాత్రమే ఖర్చు చేయడం తప్ప నయాపైస కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. ఈ విధంగా కేటాయింపులు చేసి రాష్ట్ర ప్రజలను నమ్మించే పరిస్థితులు లేవు.

పంటల విషయానికి వస్తే; వరిపంట చూస్తే చాల స్పష్టంగా ఉంది. 93-94 రబీ, ఖరీఫ్ కలిపి 95.62 లక్షల టన్నులు కాగా, 94-95లో 92.72 లక్షల టన్నులకు తగ్గింది. 95-96లో 90.14 లక్షల టన్నులకు మాత్రమే చేరుకోగలిగింది. ఈ విధంగా పంటలు తీయడంలో కూడా విఫలమయ్యాము. అవ్వక్రా ఈ ప్రభుత్వంలో పంటలు కూడా సరిగా పండలేదు.

(అంతరాయం)

వర్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఎక్కడెక్కడో వరుణ దేవుడి పూజలు చేసి కప్పతల్లి ఆటలు ఆడి, కృత్రిమ వర్షాలు కురిపించడానికి కృషి చేశారు. అలాగే పంట దిగుబడిలో కూడా
12.50 మ॥ విఫలమయ్యాము. వరి సగటు దిగుబడి చూసుకుంటే 2759 కిలోల నుంచి 2490 కేజీలకు దిగుబడి పడిపోయింది. నూనె గింజలకు సంబంధించి చూస్తే 28.6 శాతం ఉత్పత్తి తగ్గిందని నేను మీకు మనవి చేస్తున్నాను.

విద్యుత్ గురించి మొన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది. అధ్యక్షా. 96-97లో 25914 మిలియన్ యూనిట్స్ యొక్క ఈ ఉత్పత్తి నికర విద్యుత్ సరఫరా వుంటే 2001, 2002 నాటికి దీనిని డబుల్ చేయాలని అంటున్నారు. 51213 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయాలని బోర్డు ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ 5 సంవత్సరాలలో రెట్టింపు చేయడానికి ప్రైవేటు వాళ్లమీద ఆధారపడాలనే అంశం వారు చెప్పడం జరిగింది. యిపుడే వెయ్యి మెగావాట్ల మిలియన్ యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ వారి మీద ఆధారపడి వున్నాం. దీనిలో 50 శాతం పెంచాలంటే అధ్యక్షా, 8 స్మాల్ జెస్టేషన్ ప్రాజెక్టులకు అనుమతి యివ్వడం జరిగింది. కాని యిపుడు మనకు కావలసిన విద్యుత్‌ను యివ్వడానికి రెండు కూడా పూర్తిగాని దుస్థితి వుంది. కృష్ణపట్నం గానివ్వండి బి.పి.ఎల్. గానివ్వండి అదేవిధంగా హిందూజా కానివ్వండి. బ్రూక్లిన్ కానివ్వండి వీటన్నింటిని కూడా మనం ప్రతిపాదించినప్పటికీ, ఈవెన్ అయిపోయినప్పటికీ, అవి యిప్పటికీ వివాదాస్పదంగానే వున్నాయి. కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలో వున్నప్పటినుంచీ ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయినప్పటి వరకు వివాస్పదంలో వున్నాయి. పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్ యింతవరకు కాలేదు. స్మాల్ జెస్టేషన్ ప్రాజెక్టుకు వాళ్లు కూడా భయపడుతున్నారు. పవర్ ప్రాజెక్టు అగ్రిమెంట్ కాలేదు కాబట్టి, ప్రభుత్వం పెట్టే కఠిన నిబంధనలకు వారు చేసే పరిస్థితులలో లేరు. యివన్నీ విద్యుత్ మీద ఎంత ఉత్పత్తి అయినప్పటికి 2002 నాటికి మనకు యిపుడున్న విద్యుత్ రెట్టింపు చేసినా, మన డిమాండుకు రెట్టింపుకన్న ఎక్కువ అవుతుంది. అప్పటివరకు ప్రైవేటు రంగం, యిపుడు కేవలం ప్రైవేట్ విద్యుత్ వల్ల, ఈ ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్‌ల వల్ల 4 శాతం మాత్రమే విద్యుత్‌లో వారు ఆక్రమించారు. 2002 నాటికి 50 శాతం కన్నా ఎక్కువ అయిపోతారు. కేవలం పవర్ ప్రాజెక్టు అగ్రిమెంట్ మీద సరైన అవగాహన లేకపోతే, ప్రజలపై విపరీతమైన భారం పడేటటువంటి పరిస్థితి వుంది. అన్ని ట్రాన్స్‌పరెంట్ అంటారు గాని యింతవరకు వారు దానిని గురించి చెప్పలేదు. అగ్రికల్చర్‌కు యూనిట్‌కు గతంలో 81-82లో 20 పైసలుండేది. 84-85 6 పైసలు పెంచారు. 92-93లో యూనిట్‌కు 8 పైసలు మనం పెంచడం జరిగింది. 95-96లో మూడు పైసలు తగ్గింది. కాని సవరించిన రేట్ల ప్రకారం 96-97లో యూనిట్‌కు 15 పైసలు పడుతుంది. 97-98 లో 22 పైసలు పడేటటువంటి పరిస్థితి వుంది. అయినా యిది నామమాత్రమే. వ్యవసాయ రంగం నుంచి యింతనే ఆశిస్తే, దాదాపు 18 లక్షల పంపుసెట్లకు విద్యుత్‌ను యివ్వాలంటే కష్టతరమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా వుంది భవిష్యత్తులో. అంటే 2002 నాటికి ఎన్ని డొమెస్టిక్ కనెక్షన్స్ యిస్తున్నారు? అదేవిధంగా ఎన్ని పరిశ్రమలకు కనెక్షన్ యిస్తున్నారో అనే అంశం గురించి స్పష్టంగా వున్నారు గాని వ్యవసాయదారులకు సంబంధించి వారు స్పష్టంగా లేరు. యిపుడు వినియోగదార్లకు యిచ్చేటటువంటి 12250 మిలియన్ యూనిట్లు యిపుడు యిస్తున్నాం కాని భవిష్యత్తులో 13724 మిలియన్ యూనిట్లు యిస్తామని కూడా చెప్పడం జరిగింది. కేవలం 1474 మిలియన్ యూనిట్ల వల్ల వున్నటువంటి 4 లక్షల అప్లికేషన్స్‌కు సంబంధించి మరి విద్యుచ్ఛక్తి యిచ్చినట్లయితే, మేము సేద్యం చేసి మేము కోట్లాది రూపాయలు మట్టిలోనుండి తీయడానికి సిద్ధంగా వున్నామని మన రాష్ట్ర రైతన్నలు వుంటే, 2002 సంవత్సరం నాటికి ఒక కొత్త కనెక్షన్ కూడా యివ్వడానికి వీలు లేదన్న పద్ధతిలో మంత్రిగారు స్పష్టం చేయడం జరిగింది. అధ్యక్షా. యిది రైతులకు వ్యతిరేకంగా వున్నటువంటి కేటాయింపని నేను మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా 9 గంటలు విద్యుత్ ఏ విధంగాయిస్తారో అన్నది నమ్మలేనటువంటి పరిస్థితి వుంది. దానిగురించి బడ్జెట్‌లో చాలా స్పష్టంగా వుంది.

అధ్యక్షా, పరిశ్రమలకు సంబంధించి దాని ప్రాధాన్యతను గుర్తించడంలో, ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. గుజరాతు, మహారాష్ట్రలతో మనం పోల్చుకోలేనప్పటికీ, చిన్న రాష్ట్రాలైనా ఒరిస్సా, అదే విధంగా కేరళ రాష్ట్రాలతో పోల్చినపుడు మన కేటాయింపులు చాలా తక్కువ. మన ఉత్పత్తి కూడా చాలా తక్కువని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో లేనిది ఏమీ లేదు. నిక్షేపంగా వున్నటువంటి ఖనిజ సంపదను గురించి మన అధికార్లు గాని ప్రభుత్వం గాని కొంచెం ఆలోచించి ప్రయత్నం చేస్తే, వందల, వేల కోట్ల విలువగల ఖనిజ సంపదను బయటకు తీసే అవకాశం వుంటుంది. సిమెంట్, గ్రానైట్ రాళ్లల్లో ఆంధ్రరాష్ట్రానిది అగ్రతాంబూలం. అంతేగాక చమురు, సహజవాయువు, వీటన్నింటిని ఉపయోగించుకుని ఎన్నో పరిశ్రమలను స్థాపించుకునే అవకాశం వుంటుంది. రాష్ట్రంలో పండ్లు కానివ్వండి, అదేవిధంగా కూరగాయల ఉత్పత్తి అధికంగా వుంది. కాబట్టి వీటిని డీహైడ్రేషన్ చేసి యితర రాష్ట్రాలకు ఎగుమతి చేసే అవకాశం కూడా వుంది.

మన రాష్ట్రంలో ఆగ్రోబేస్డ్ యిండస్ట్రీస్ కానివ్వండి, దేశంలో వర్జీనియా పొగాకు దాదాపు 97.5 శాతం మన రాష్ట్రం నుంచే పోయేటటువంటి పరిస్థితి వుంది. ధాన్యం విషయంలో వేరుశనగ మరియు వరి ఉత్పత్తిలో మన రాష్ట్రం అగ్రగామిగా వుంది. అంతే గాకుండా విస్తారమైన సముద్రతీరం వుంది. అదిగాకుండా 24 వేల హెక్టార్ల ఉప్పునీటి వనరులు మనకు వున్నాయి. వాటిల్లో ఆక్వాకల్చర్ పెట్టవచ్చు. దాని మీద ఈనాడు నీలి విప్లవం వచ్చింది. రొయ్యల పెంపకంలో ఈనాడు రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయినప్పటికీ ప్రభుత్వం దానిమీద ఆలోచించే పరిస్థితి లేదు. కృష్ణా, గోదావరి బేసిన్లలో గ్యాస్ నిల్వలు బ్రహ్మాండంగా వున్నాయి. అయినప్పటికి మన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు గాని ప్రభుత్వం గాని, వీరి మధ్యన వున్నటువంటి వైరుధ్యం వల్ల ఈ రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు కూడా యిందులో వచ్చేటటువంటి పరిస్థితి లేదు. చాలా గర్వంగా యిందులో చెప్పారు. సరళీకృత విధానం ఆంధ్రరాష్ట్రంలో అని. కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. 2419 ప్రతిపాదనలు కొత్త పరిశ్రమలకు వచ్చాయి. ఎక్కడ పరిశ్రమలు పెడుతున్నారో, ఏమి చేస్తున్నారో ఎవరికి తెలుసు. 2419 పరిశ్రమలు పెట్టుకోవచ్చని పెట్టుబడిదార్లు దరఖాస్తులు పెడితే, వాటి విలువ రూ. 72,162 కోట్లని అందులో చెప్పడం జరిగింది. ఆ విలువను చూపి మీరు మురిసిపోతున్నారు. కాని ఒకటి ఆలోచించండి. 22 ప్రతిపాదనలు వస్తే, 20 రెజెక్ట్ అయ్యాయి. రెండు కేంద్రలో మన ప్రధానమంత్రి గారి నేతృత్వంలో, మన మంత్రిగారి నేతృత్వంలో వున్నాయి. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మీకు మనవి చేస్తున్నాను. కాని ఎమ్.ఓ.యు మీద సంతకం చేయడం, ఎన్.ఆర్.ఐ. అనే ఒకదానిని స్థాపించారు. ఆంధ్ర రాష్ట్రంలోకి ప్రవాస భారతీయులు వస్తే, మేము పెట్టుబడులు పెట్టుకుంటామని, వారికి బ్రహ్మాండంగా అవకాశాలు యిస్తామని చెప్పడం జరిగింది. ఈనాడు మన రాష్ట్రానికి డబ్బులు రావాలంటే అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్యాంకుల ద్వారా డబ్బు రావాలి. కాని కొంతమంది దళారీలు యితర దేశాలకు పోవడం, ఆంధ్రరాష్ట్రం పేరు చెప్పుకుని, కోట్లాది రూపాయలు వసూలు చేసి మాయమయిపోతున్నారు. ఒక సరైన అవగాహన, ఆలోచన లేకపోతే మనం ఆశించిన విధంగా పరిశ్రమలు రావని మీకు మనవి చేస్తున్నాను.

ఈ అవినీతి గురించి బడ్జెట్‌లో మెన్షన్ చేయలేదు. బడ్జెట్ ఆమోదానికి దాని కేటాయింపులకు, ఖర్చుకు పొంతన లేకుండా పోతుందని నేను మీకు మనవి చేస్తున్నాను. నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలుపడం, దాని తర్వాత నిధులు ఖర్చుపెట్టలేకపోవడం, మళ్లీ సంవత్సరం తర్వాత మనం చెప్పినటువంటి ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కానటువంటి పరిస్థితి వుంది. నేను సూచించేదేమంటే. జీతభత్యాలకు, వాటి నిర్వహణకు మరి యితర మిస్లేనియస్ ఖర్చులకు సరిపోయేటటువంటి ఆమోదాన్ని బడ్జెటుకు తీసుకోండి. ఒకసారి ఈ బడ్జెట్‌లో ఆ ఆమోదాన్ని తీసుకున్న తర్వాత ప్రతి మూడు మాసాలకు మీరు ఏవిధంగా టాక్సులు కలెక్ట్ చేస్తున్నారు? ఏవిధంగా వనరులను సమీకరిస్తున్నారు. దీనికనుగుణంగా ప్రతి మూడు సంవత్సరాలకు ప్రత్యేకించి ప్రాజెక్టులకు కేటాయింపులు చేయండి. అపుడు యిరిగేషన్ ప్రాజెక్టులు కాని. పరిశ్రమలు గాని వాటికి కేటాయింపులు చేస్తే ఉపయోగం వుంటుంది గాని కేటాయింపులు తీసుకున్న తర్వాత ఏదో సంవత్సరాంతమున దానిని తద్దినంగా పాటిస్తే, మరి బడ్జెట్ ఎటో, కేటాయింపులు ఎటో, మంత్రిగారు ఎటో, ముఖ్యమంత్రిగారు ఎటో అన్న పద్ధతిలో పరిస్థితి వున్నట్లుంటుంది. కాబట్టి దీనిని సవరించవలసిన అవసరం ఎంతైనా వుందని మీకు మనవి చేస్తున్నాను.

అనుత్పాదకత గురించి ఎన్నో సందర్భాలలో మనం చెప్పుకున్నాం. 1.12 కోట్ల కుటుంబాలకు వైట్‌కార్డ్సు యిస్తున్నాం. ఈనాడు జనాభా 70 శాతం వుంది. ప్రతి ఎలక్షన్ వచ్చినపుడు బై ఎలక్షన్ వచ్చినపుడు మళ్లీ కార్డును పెంచుతున్నాం. దీనిని సర్పంచ్ గారు చేయాలా, ఎమ్.డి.ఒ. గారు చేయాలా లేక జడ్.పి.టి.సి. మెంబర్ చేయాలా, జిల్లాపరిషత్ ఛైర్మన్ చేయాలా ఎవరు చేయాలో ఆలోచించకుండా ఈవిధంగా ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. ఒక స్పష్టమైన అవగాహనకు రండి. అలా వస్తే దారిద్ర్య రేఖకు క్రింద వున్నవారికి యిచ్చినట్టవుతుంది. యిన్ని వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు కావనే విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. దీనిగురించి మీరు ఆలోచించడం లేదు. ఇక మన ఎక్స్‌పెండిచర్ చూస్తే 1993 లెక్కల ప్రకారంగా మనకు వున్న బడ్జెట్‌లో 80 పర్సెంట్ జీతభత్యాలకే పోతున్నాయన్నారు. 5410.51 కోట్లు రూపాయలు చూపించారు. 93 లెక్కల ప్రకారం చూస్తే మనకు వున్న గెజిటెడ్ ఆఫీసర్ల సంఖ్య 42,821 నాన్-గెజిటెడ్ ఆఫీసర్ల సంఖ్య 4,59,415. అదే విధంగా నాలుగవ తరగతి ఉద్యోగులు సంఖ్య 3,51,687. నాలుగవ తరగతి ఉద్యోగులలో 50 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారు. ఇన్ని లక్షల మందిపై మనం 5 వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి పెడుతున్నాం. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఇన్ని లక్షల మందిపై పెట్టుబడిగా పెట్టి వారి శ్రమ శక్తిని ఉపయోగించుకొని మనం ఏరకంగా అభివృద్ధి చేసుకొన్నామన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. అదేవిధంగా అదనపు వనరులను సమకూర్చుకొని తద్వారా ఎంత ఉత్పత్తి చేయాలన్న విషయాన్ని కూడా ఇందులో చెప్పలేదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ రంగ సంస్థలకు [illegible] డివిడెండ్ 5.79 లక్షలు వస్తున్నది. కాని వాటి మీద మన ఇన్వెస్ట్‌మెంట్ 1900 కోట్ల రూపాయలు. దీనిని బట్టి చూస్తే మనకు వచ్చే రిటర్న 0.3 శాతం మాత్రమేనని మనవి చేస్తున్నాను. మనం పెట్టిన పెట్టుబడులకు చెల్లిస్తున్నవడ్డీ 13 నుంచీ 14 శాతం వుంటే మనకు వస్తున్న డివిడెండ్ మాత్రం 0.3 శాతం మాత్రమేనని మనవి చేస్తున్నాను. ఇకపోతే మన కేబినెట్ సమావేశాలు ఎప్పుడు జరిగినా - కేబినెట్ సమావేశంలో ఏం మాట్లాడతారంటే కోత గురించి

మాట్లాడతారు. లేకపోతే వాత గురించి మాట్లాడతారు లేకపోతే మూత గురించి మాట్లాడతారు. కేబినెట్ మీటింగ్‌లో విద్యుచ్ఛక్తి కనక్షన్లకు సంబంధించి ఏవిధంగా కోత విధించాలనే విషయం గురించి డిస్కస్ చేస్తారు. 2500 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయాన్ని రాబట్టుకొనేందుకు వాత వేయాలని నిర్ణయిస్తారు, అంటే టాక్సులు వేయాలని నిర్ణయిస్తారు. అదే విధంగా అక్కడ చర్చించే మూడవ అంశం 'మూత'. ఏ ఫ్యాక్టరీని ఎప్పుడు మూసివేయాలన్న ఆలోచన. కావాలంటే మీరు ఒకసారి పరిశీలించండి, ప్రతి కేబినెట్ సమావేశంలోనూ ఏం జరుగుతోందో పరిశీలించండని మనవిచేస్తున్నాను. కేబినెట్ సమావేశంలో సిరిసిల్లకు సంబంధించిన స్పిన్నింగ్ మిల్‌ను మూతవేస్తామని ప్రకటించారు. అది బ్రహ్మాండంగా నడుస్తున్నది. దానికి రెండు, మూడు సంవత్సరాలు కొంత నష్టం వాటిల్లింది తప్పిస్తే అది బ్రహ్మాండంగా నడుస్తున్నది. అదేవిధంగా ఈనాడు రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీస్ బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. వాటిని కూడా మూసివేస్తామన్నారు. సహకార రంగంలో నడుస్తున్న స్పిన్నింగ్ మిల్స్‌ను ప్రభుత్వం ఏవిధంగా మూసివేస్తుందని అడుగుతున్నాను. ఆ అధికారం ప్రభుత్వానికి లేదు. సెక్రెటేరియట్‌లో కూర్చుని ఈ విధమైన ప్రకటనలు చేస్తే ఉద్యోగులలో ఏ విధంగా నమ్మకం కలుగుతుంది. మిల్లు కార్మికులు ఏవిధంగా ఉత్పత్తి పెంచుతారని ప్రశ్నిస్తున్నాను. ఈవిధంగా మీరు కేబినెట్ సమావేశాలలో కేవలం కోత, వాత, మూతల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని మనవిచేస్తున్నాను. ఏదో మీరు రిలీఫ్ కోసం సెక్రెటేరియట్‌ను అలంకరించారు. సెక్రెటేరియట్‌లో పార్కులు, ఫౌంటెన్‌లను ఏర్పాటు చేశారు. అందుకు మిమ్ముల్ని అభినందిస్తున్నాను. మీరు చేస్తున్న కార్యక్రమాలకు మీకు కొంత రిలీఫ్, రిక్రియేషన్ కావాలి. ఇకపోతే ఈనాడు లోటును ఏవిధంగా పూడ్చాలన్న ఆలోచన కూడా లేకుండా ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించారంటే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలో ఏమైనా లోపం ఉందా అన్నది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆనాడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇటీజ్ ఎ గేమ్ ఆఫ్ ఫోర్ పిల్లర్స్ - ఇది నాలుగు స్థంబాలాట అని మేము అంటుండేవాళ్లం. నాలుగు స్థంబాలలో ఎన్.టి. రామారావు గారు ఒక స్థంభం, ఇప్పుడు ఆ స్థంభం లేదు, కూలిపోయింది. ఇక రెండవ స్థంభం రాజ్య సభ మెంబర్‌గా ఢిల్లీకి పోయింది. ఇక మూడవ స్థంభం మాకు అంటే ప్రతిపక్ష పార్టీలకు బాసటగా నిలువడానికి. మీ అప్రజాస్వామిక పద్ధతులను నిర్ద్వంద్వంగా ఖండించడానికి ఇక్కడికి రావడం జరిగింది. ఇక ఇప్పుడు సింగిల్ పిల్లర్ - ఒకే స్థంభం ఆట ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్నది........

(అంతరాయం)

అతి విచిత్రమైన పరిస్థితి ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్నది. ఇక ఆంధ్ర రాష్ట్రంలో మూడు సంవత్సరాలనుంచి పన్నులు వసూలు చేయడంలేదు. అదే విధంగా 10 సంవత్సరాలనుంచి ఆడిట్ లేదు. అదేవిధంగా ఈనాడు జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో కౌన్సిలింగ్ ఉందా అని అడుగుతున్నాను. టీచర్ల నియామకాలకు పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు పరీక్షలు నిర్వహిస్తే వేలాది మంది పరీక్షలు వ్రాశారు. వాటి రిజల్ట్స్ రాలేదు, వాటి రిజల్ట్స్ వస్తున్నాయని పత్రికలలో చూసి వేలాది మంది వస్తే సర్వీస్ కమీషన్ వారు నలుగురు అభ్యర్థుల్ని మాత్రమే పిలిచి నలుగురు అభ్యర్థుల్ని మాత్రమే ఎంపికచేయడం జరిగింది. అంతేకాక అన్ని పరీక్షలలోనూ

లీకేజీలు ఉంటున్నాయి. సక్రమంగా పరీక్షలను నిర్వహించడంలో విఫలం అవుతున్నారు. ఇకపోతే మరొక విషయం ఏమిటంటే ఈనాడు ఎసెన్షియల్ కమడిటీస్ అక్టు వున్నప్పటికీ దానివల్ల ఉపయోగంలేకుండ పోతోంది. అందువల్ల రాష్ట్రంలో ఈనాడు ఎసెన్షియల్ కమడిటీస్ అక్టు క్రింద విజిలెన్స్ కమిషన్ వారు రాష్ట్ర వ్యాపితంగా ఎన్ని కేసుల్ని రిజిష్టర్ చేస్తున్నారో చూస్తే వేలాది కేసుల్ని రిజిష్టర్ చేస్తున్నారు, కోట్లాది రూపాయల విలువైన కమడిటీస్‌ను సీజ్ చేస్తున్నారు. అయితే ఆ తరువాత నమ మాత్రపు కేసులలో చార్జ్‌షీట్ వేస్తున్నారు, కేవలం రెండు, మూడు కేసులలో మాత్రం నిందితులకు శిక్ష పడుతున్నది. అలాంటప్పుడు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఉండి ఎందుకు? అదేవిధంగా ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ ఉంది, దానిలో కూడా ఆశించిన ఫలితాలు రావడంలేదు. అలాంటప్పుడు వాటిని రద్దుచేసి పారేయండని మనవిచేస్తున్నాను. ఢిల్లీలో మా ప్రభుత్వం ఉంది. ఎసెన్షియల్ కమడిటీస్ విషయంలో అక్కడ మేము బ్రహ్మాండంగా చేస్తున్నాం. అందువల్ల అనవసరపు చట్టాల్ని రద్దు చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా అసలు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతపరంగా ఏమైనా వైఫల్యం చెందుతోందేమో ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక్కడ మనం డిఫెక్షన్స్ చూస్తున్నాం. యాంటీ-డిఫెక్షన్ బిల్లు గురించి నేను మాట్లాడడంలేదు కాని ఒక కాంగ్రెస్ సభ్యురాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నది. కాని ఆ సభ్యురాలు అధికార పార్టీకి క్వయిట్ అపోజిట్‌గా వున్న స్థానంలో కూర్చుంటున్నది. ఇది చూస్తే ఇది శాసన సభనా లేక మయ సభనా అన్నది అర్థం కావడంలేదు. వారి హృదయాంతరాలలో వున్న భావన ఏమిటి అసలు? నాలుగైదు కాగితాలతో యాంటీ-డిఫెక్షన్ బిల్లు వస్తున్నది. మీ పార్టీకి సపోర్ట్ ఇస్తున్నప్పటికీ ఆమె ఇక్కడ ఎట్లాకూర్చున్నది? అసలు ఆ విషయానికి వస్తే తెలుగు దేశం పార్టీ ఎన్.టి. రామారావు గారు ప్రారంభించిన పార్టీ. ఎన్.టి. రామారావు గారు. లక్ష్మీ పార్వతి గారు రాష్ట్ర వ్యాపితంగా పర్యటన చేసిన ఫలితంగా వీరంతా ఇక్కడ ఉన్నారు.

(తెలుగు దేశం పక్షంనుంచి అంతరాయం -"సిగ్గు", "సిగ్గు" అని కేకలు)

బ్రహ్మాండమైన మెజారిటీతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. అయ్యా, అసెంబ్లీ టికెట్స్ కోసంగానీ, మంత్రి పదవుల కోసం గానీ ఎవరెవరు లక్ష్మీపర్వాతి గారిని సీక్రెట్‌గా కలిశారన్న విషయం నేను చెప్పడంలేదు, నా సబ్జక్ట్ కాదు అది. ఇటువైపు తెలుగు దేశం పార్టీకి ఒక సీటును - పాత పట్టణ ప్రజలకు కొంచెం బ్రేకు వేయడానికి ఇటు ఒక మందు సీటును కేటాయించారు కాని అసలు వారికి సీట్ల కేటాయింపు లేదు. ఇలాంటి పరిస్థితులలో రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ పేరిట [illegible] ఏకత్వం మాదిరిగా వారి వారి మనోభావాలు వేరే అయినప్పటికీ అందరికీ ఒకే [illegible] సీట్లు కేటాయించారు తప్పితే ఇప్పటివరకూ వేరు వేరు చోట్ల విడిగా సీట్ల కేటాయింపు చేసుకొనే పరిస్థితి లేదు.

[illegible] ఆర్డర్‌లో, మన రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. [illegible] నేర ప్రవృత్తి పెరుగుతున్నది. శాసన సభ్యుల నేర ప్రవృత్తి పెరుగుతున్నది. తెలుగు [illegible] వారికి నేర ప్రవృత్తి వున్నది. అందుకని క్యుములేటివ్ ఎఫెక్టు ఏమిటంటే, నేరాల సంఖ్య పెరుగుతున్నది. ఈనాడు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు చూస్తే - ఎటెంప్ట్ [illegible] సూసైడ్ [illegible] వుంటె, 1996 లో 783 వున్నాయి. మహిళలపై హెరాస్‌మెంటు

కేసులు 1995లో 2,772 వుంటే, యిప్పుడు 3,400 పైగా వున్నాయి. మర్డర్స్ మహిళలు ఆత్మహత్య అని చెప్పేవి 461 వుంటే యిక్కడ 522 కేసులు ఉన్నాయి. రేప్ కేసులు 784, 1995 లో వుంటే, 1996 లో వీరి నేతృత్వంలో ఆంధ్రరాష్ట్రంలో మానభంగాల కేసులు 828 వున్నాయి. పాసుపోర్టులు లేకుండా అక్రమంగా వుంటున్నారు. మతసామరస్యం పెంపొందిచాలని అంటున్నారు. మతసామరస్యం పెంపొందించడంలో కేవలం శాసనసభ్యులు ఉత్సాహం చూపిస్తున్నారు. హృదయ పూర్వకంగా ఎలాంటి కార్యక్రమం యీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఐఎస్ఐ వారు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలను మర్డర్ చేయడం జరుగుతున్నది. విజిలెన్సు ఆఫీసర్లు, పోలీసు ఆఫీసర్లు, ఇంటిలిజెన్సు ఆఫీసర్లు రాష్ట్ర వ్యాప్తంగా వున్నాకూడా వారు విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. అందుకు వారికి ప్రతి జిల్లాలో వారి నెట్‌వర్కు ఆర్గనైజేషన్ వున్నది. శాంతి భద్రతల పరిరక్షణకు భంగం వాటిల్లే ప్రయత్నం చేస్తే ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో ఎలాంటి చర్యతీసుకోలేదు. హోంమినిస్టరు గారు ఇజ్రాయిల్ పోయారు; ఎక్కడెక్కడికో పోయారు. ఇక్కడి అధికారులను ఉపయోగించుకుని. ఇంటిలిజెన్సును ఉపయోగించుకుని ఏవిధంగా చేయాలన్న ఆలోచన లేదు. కాని ప్రపంచ వ్యాప్తంగా పర్యటన చేసి, ప్రపంచ బ్యాంకును, మన ఆర్థిక వ్యవస్థను విశ్లేషణ చేయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కూడా విదేశాల మీద ఆధారపడే పరిస్థితి చేస్తున్నారు. మైనారిటీస్‌కు సంబంధించి - అప్పీజ్‌మెంటుకు సంబంధించి సోదరుడు అమానుల్లాఖాన్ గాని, అసదుద్దీన్ ఓవైసీ గాని నేను వారిని వ్యక్తిగతంగా ఏమి అనడం లేదు. కాని, వారు ఏదో చెపితే అంతా భయపడుతున్నారు. మెడికల్ మనిస్టరు గారి చొరవ చాలా ఉత్సాహంగా వున్న చట్టాన్ని మార్చేస్తాము. సలహా తీసుకుంటామని ఎస్యూరెన్సు యివ్వడం బాగాలేదు. చట్ట ప్రకారంగా ఏమీ వుండదు. కేవలం వారిని అప్పీజ్ చేయడానికి యీనాడు ముస్లింల కొరకు చట్టాన్ని ఎమెండుమెంటు చేస్తామని వారు చెపుతున్నారు. ఎవరైనా ట్రాన్సుప్లాంటేషన్ ఆఫ్ ఆర్గాన్సను తియ్యటానికి వీలు లేదని అంటే చట్టాన్ని సవరిస్తామని అంటారు మినిష్టరుగారు. ఇలా అయితే రాష్ట్రంలో చట్టం అమలు అవుతుందా? ఇద్దరు వ్యక్తులకు భయపడి వారిని ఎప్పీజ్ చేయడానికి. ఏది అంటె అది చేస్తామంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులను ఇంప్రూవ్ చేయడానికి వారు ఏమి చెపితే అది చేయడానికి అది రాజ్యాంగ బద్ధం కాదు. మైనారిటీ వారి కోసం జనసమూహానికి విఘాతం కల్గించకూడదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. శాసన సభలో మైనారిటీల కొరకు బిల్లు వస్తోంది. రాష్ట్రంలో వారి పాప్యులేషన్ 74 లక్షలు అన్నారు అధ్యక్షా. అది 11 పర్సెంటు కావచ్చు లేదా ఆ 14 పర్సెంటు కావచ్చు. శాసన సభలో చర్చ చూడండి. రాజ్యాంగానికి భిన్నంగా రాష్ట్ర శాసన సభలో చర్చలకు ఏవిధంగా అధికారులు, శాసన సభ్యులు పెట్టారు? ఏ విధంగా చర్చను కొనసాగించారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మైనారిటీస్‌లో క్రిష్టియన్స్, పార్సీస్ బ్రేక్‌వైజ్ వారి పాప్యులేషన్ చూపించాలి. మైనారిటీస్‌కు సంబంధించి ఒక నామినేటెడ్ లెజిస్లేటర్ వున్నారు. మర్చిపోయారు. కేవలం అప్పీజ్‌మెంటు కొరకు నేషనల్ లెవెల్‌లో వేస్తున్నది. ఒక రాష్ట్రంలో కొనసాగించి అన్ని రాష్ట్రాలలో నిశ్చితమైన పరిస్థితి. శాంతి భద్రతల పరిస్థితిని సృష్టించే విధంగా యీనాడు శాసనసభలో నిన్న చర్చ జరిగింది. నేను మీతో చివరగా మనవి చేస్తున్నాను. అవినీతికి సంబంధించి, ఐటిఐకి సంబంధించి ఇది వరకు మంత్రిగారు చెప్పారు. ప్రతి శాఖలో ఎవరికి ఎంత అవకాశం వుంటే అంత దోపిడీ చేయడానికి ప్రయత్న

చేస్తున్నారు. అన్ని సందర్భాలలో శాసనసభలో సెరికల్చరు గురించి అడగడం జరిగింది. సమాధానం ఎవరికి అడగాలి? కాంగ్రెసు పార్టీ హయాంలో స్పీకరు హౌసు కమిటిని వేస్తామని ఎనౌన్సు చేశారు ఇవి 118 కోట్లకు సంబంధించింది. 23 అధికారలపై ఎ.సి.బి. రేడ్ చేసింది. ఎందుకు ఇప్పటికీ ఒక కేసు కూడా పెట్టలేదు. అప్పుడు హౌసు కమిటీని వేస్తామని వేయలేదు. పొరపాటు చేశాడు. అప్పుడు యీ ప్రక్కన వున్న చంద్రబాబునాయుడు గారు మేము అంతా డిమాండు చేశాము. ఎన్నో కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. పట్టు లేదు, పరిశ్రమ లేదు, కుకూన్స్ లేవు ఏమి లేవు; ఇంత స్పష్టంగా చెప్పిన్పటికి యీ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం పరిశీలించడం లేదు. చర్య తీసుకోవడం లేదు. ఎ.సి.బి. వారు రేడ్ చేసినప్పటికీ వారి మీద చార్జిషీలు పైలు చేయడం లేదు. విఫలం అయ్యింది. పరోక్షంగా యీనాడు అవినీతికి సహకరిస్తున్నారు. సింగరేణి కలరీస్‌కు సంబంధించి 500 కోట్ల రూపాయలు ఓపెన్ కాస్టు మైన్ ప్రాజెక్టు నెంబరు 2 లో దుర్వినియోగం జరిగింది. అప్పుడు కాంగ్రెసు పార్టీకి చెందిన మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి గారు ఎం.డికి వ్యతిరేకంగా చెప్పారు. పిసిఎండ్ పర్యటన చేశారు, డబ్బులు తిన్నారు? అని ఆర్గ్యు మెంటు చేశారు. ఒకసారి క్లారిఫికేషన్ ఇవ్వాలని ఎం.డి. గారితో క్లారిఫికేషన్ ఇప్పించారు. 500 కోట్ల రూపాయలకు సంబంధించిన కుంభకోణం యిది. సరైన వివరణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. పవర్ ప్రాజెక్టులలో హిందూజాకాని, బిపిఎల్‌గాని, కృష్ణపట్నంగాని, స్మాల్ జెస్టేషన్ ప్రాజెక్టు ఎగ్రిమెంటుకు సంబంధించి వీటన్నిటి మీద మీరు జుడిషియల్ ఎంక్వయిరి వేయండి? లేదా హౌసు కమిటి వేయండి? అన్ని రాజకీయ పార్టీలను నమ్మకంలోకి తీసుకుని తరువాత ప్రొసీడ్ కావాలి. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు క్యాబినెట్‌లో, ఆల్‌పార్టీ మీటింగులో కృష్ణపట్నంకు పర్మిషన్ ఇవ్వలేదు అంటారు. కృష్ణపట్నం ఉత్పత్తి ప్రారంభం అవుతున్నది. దాని మీద అన్ని సందర్భాలలో ఆరోపణలు చేయడం, కాంగ్రెసు పార్టీ మీద చేయడం జరిగింది. కాని తెలుగు దేశం యిప్పుడు కోట్ల రూపాయలు తిన్నారని అభియోగం వచ్చింది. ఆంధ్ర రాష్ట్రంలో 500 కోట్లతో ప్రారంభం అవుతున్నది. నాకు తెలియదు పర్మిషన్ ఇచ్చారా లేదా; గతంలో ఎన్.టి. రామారావు గారు శాంక్షన్ చేస్తే అప్పుడు కొనసాగదని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. బిపిఎల్‌గాని, కృష్ణపట్నంగాని, స్మాల్ జెస్టేషన్ ప్రాజెక్టు గాని, హిందుజాగాని యీ నాలుగు ప్రాజెక్టులకు ఇచ్చారు. ఉత్పత్తికి సంబంధించి యీ ప్రాజెక్టులన్నిటి మీద పవర్ ప్రాజెక్టు ఎగ్రిమెంటుకు సంబంధించి ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వయిరి వేయించండి? లేకుంటే ఒక హౌసు కమిటిని వేయాలని కోరుతున్నాను. చివరకు, యీ రాష్ట్రంలో ప్రతిపక్షాలు మీరు ఏ కార్యక్రమం చేసినా ఖచ్చితంగా సహకరిస్తున్నారు. విమర్శించడంతో పాటు, మీతో మనవి చేసేది ఏమిటంటే. మీరు విభజించి పాలించే ధోరణిని పెట్టుకోవడానికి వీలు లేదు. ఇటువంటి రాజకీయాలతో కాకుండా, ఖచ్చితంగా మీరందరు కూడా ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా: అన్ని వర్గాల ప్రజల కోరికలు తీర్చడానికి ఎన్నుకున్నారు. ముఖ్యంగా, ఉత్పత్తిని రాష్ట్రంలో పెంచడానికి మీరు ఏ కార్యక్రమం ప్రతిపాదించినా మేము సహకరిస్తాం కాని విభజించి పాలించే పరిస్థితి కాదు. బిజెపి సభ్యులం ముగ్గురం వున్నాం. అంటే అప్పుడప్పుడు నవ్వుకుంటారు. ఇప్పుడు ఒకరు వున్నా, ముగ్గురు వున్నా గాని తెలుగు దేశం పార్టీ పుట్టకముందే బిజెపి కౌన్సిల్‌లో, శాసన సభలో వుంది. యావత్ భారతదేశంలో వున్నదని మనవి చేస్తున్నాను.

1.20 మ. ఈనాడు ఎన్.టి.రామారావు ప్రతిపాదించిన సిద్ధాంతం ఇదా? సిద్ధాంతాలలో మార్పు వచ్చింది. బుద్ధులలో మార్పు వచ్చింది. ప్రతిసారీ మా గురించి మాట్లాడుతారు. బి.జె.పి అంటారు. బాబ్రీ మసీదు, బాబ్రీ మసీదు అంటారు. ముఖ్యమంత్రిగారు సి.ఎం. ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం క్రింద బాబ్రీ మసీదు నిర్మాణం చేస్తారా అనే అనుమానం వస్తోంది. చంద్రబాబు నాయుడుగారు బాబ్రీ మసీదు నిర్మాణం చేసినా దానిని బాబ్రీ మసీదు అనరు. బాబు మసీదు అనబడుతుంది. ప్రతిసారీ ఇదే మాట. బాబ్రీ మసీదు కూలగొట్టారు అంటారు. సి.ఎం. ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం క్రింద మళ్ళీ కట్టినా అది బాబ్రీ మసీదు కాదు. బాబు మసీదు అవుతుంది. ఈ భారతదేశంలో కుహనా లౌకికవాదులను భారత గడ్డ మీద మరొకసారి తలెత్తుకోలేని విధంగా చేశారు. ఇటువంటి పరిస్థితులలో మా గురించి మరచిపోండి. ముఖ్యంగా విభజించి పాలించే విధానం, ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం, మనస్థాపానికి గురిచెయ్యడం మంచిది కాదు. సరైన పద్ధతిగా పాలించండి. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మరొకసారి ఇటువంటి స్థాయికి తగని మాటలు రాష్ట్ర శాసన సభలో మాట్లాడితే బాగుండదు అనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : - ఒక ఎనౌన్స్‌మెంట్. రెండు గంటల నుంచీ వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేశారు. అందరూ పార్టీ పార్టిసిపేట్ చెయ్యండి.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి) :- అధ్యక్షా, కొందరికి ఎప్పుడూ అదృష్టం పిలుస్తూ ఉంటుంది. కొందరికి దురదృష్టం వెన్నాడుతూ ఉంటుంది.

శ్రీ సి. కృష్ణయాదవ్ :- ఏ పార్టీ?

శ్రీ హెచ్. అప్పయ్యదొర :- ఏ పార్టీ అయితే ఏమిటి? ఏ పార్టీనో మీకు తెలుసు.

శ్రీ సి. కృష్ణయాదవ్ :- మా పార్టీ అనుకుంటున్నాము.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- ఏదో పార్టీ. లేకపోతే టీ పార్టీ

శ్రీ పి. రామస్వామి :- ఆయన సభ్యుడు కాదా? మాట్లాడకూడదా?

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- అవకాశం ఇస్తామని చెప్పారు. అందుకే మాట్లాడుతున్నాను. ఏ పార్టీ అనేది ప్రశ్న కాదు. దురదృష్ట విషయం ఏమంటే మేము అరుగురం సభ్యులం ఉన్నాము. 29 మంది అఫిడవిట్‌తో సహా ఎలక్షన్ కమిషన్‌కి ఇచ్చాము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- బడ్జెట్ గురించి మాట్లాడండి.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- దయచేసి వినడం. మా హక్కులు ఏ విధంగా సప్రెస్ అవుతున్నాయనేది తెలియచేసే అవసరం ఉంది. వారు రెయిజ్ చేశారు. కనుక చెబుతున్నాను. ఎలక్షన్ కమిషన్ రికగ్నయిజ్ చేసినప్పటికీ కూడా.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ముగ్గురు సభ్యులుంటే, వారికి గంటన్నర సమయం ఇచ్చారు. మాకు కూడా సరైన అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ దొరగారూ బడ్జెట్‌కి రండి.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- అధ్యక్షా, 1947 ఆగస్టు 15వ తేదీన మనకు స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటికి ఉన్న స్వాతంత్ర్యం సమరయోధులు, రాజ్యాంగ కర్తలయిన కథానాయకులు కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీని ఒకదానిని ఏర్పాటు చేశారు. 1948-49లో అప్పుడు గల అధ్యక్షుల వారయిన రాజేంద్రప్రసాద్‌గారి ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ. అల్లాడి కృష్ణస్వామి, వల్లభ్ భాయ్ పటేల్ వంటి వారితో రాజ్యాంగ పరిషత్‌ని ఏర్పాటు చెయ్యడం పెద్దలందరికీ తెలుసు. ఇక్కడ రెండు ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎటువంటి పరిపాలనా విధానం ఉండాలి. ఎటువంటి ఆర్థిక విధానం అవలంభించాలి అనే దానికి రెండు సంవత్సరాలు భారత దేశ మేధావులు పరిశోధన చెయ్యడం జరిగింది. అప్పటికి రెండు వ్యవస్థలు ఉన్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు రాజ్యాంగం గురించి చెబుతున్నారు. బడ్జెట్ గురించి చెప్పండి.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- ఆ వివరాలు మనవి చేసే అవసరం ఉంది. ఆనాడు వివిధ దేశాల ఆర్థిక విధానాలను పరిశీలించడం జరిగింది. ఒక వైపున పెట్టుబడి దారి ఆర్థిక విధానాన్ని చూశారు. మరొక వైపున సోషలిస్ట్ ఆర్థిక విధానాన్ని పరిశీలించారు. 1900 సంవత్సరంలోనేమో జార్ప్ ప్రభుత్వాన్ని ఓడించి, ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చిన బోల్షన్ విప్లవాన్ని దృష్టిలో పెట్టుకుని, సోషలిస్టు పార్టీ విధానం మంచి విధానం అని భావించి ప్రణాళికాబద్ధం అయిన ఆర్థిక విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టారు. లెఫ్ట్ సోదరులకు ఈ విషయం తెలుసు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి :- అమలు కాలేదు.

శ్రీ హెచ్. అప్పయ్య దొర :- అయిందో, కాలేదో చెప్పనివ్వండి. రష్యా సోషలిస్టు ఆర్థిక విధానం ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం. కనుక జవహర్‌లాల్ నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఈ దేశానికి ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టారు. పంచవర్ష ప్రణాళికలు ప్రవేశ పెట్టడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- పార్లమెంట్ అనుకుని మాట్లాడుతున్నారు.

శ్రీ. హెచ్. అప్పయ్యదొర :- నాకు ఇది అసెంబ్లీ అనేది పూర్తిగా అవగాహన ఉంది. నియంతృత్వ ఆర్థిక విధానం అయింది కాబట్టి సోషలిస్ట్ ఆర్థిక విధానం ఫెయిల్ అయిందని చెప్పిన తరువాత 1989 నుంచి 1994 వరకూ సరళీకృత ఆర్థిక విధానాన్ని మన్‌మోహన్ సింగ్‌గారు ప్రవేశపెట్టారు మనదేశంలో. బడ్జెట్ అన్నది ఎప్పుడూ కూడా ఆ ప్రభుత్వం తాలూకు సిద్ధాంతాలు, ఆర్థిక విధానాలను ప్రతిబింబింపచెయ్యాలి. ఇప్పటి బడ్జెట్ ఏ ఆర్థిక విధానాన్ని ప్రతిబింబింపచేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. 1982 నుంచి క్రియాశీలక రాజకీయాలలో

ఉన్నాను. ఎన్నో రకాల బడ్జెటులను పత్రికాముఖంగా చదివాను. గంటన్నరపాటు ఆర్థిక మంత్రిగారి ప్రసంగపాఠంలో కనీసం మద్యనిషేధం గురించి కానీ. లా అండ్ ఆర్డర్ గురించి కానీ చెప్పలేదు. మా సోదరుడు చెప్పినట్లు ఈ అంశాలు ......

(ఇంటరప్షన్)

ఒకప్పుడు మనందరం ఒకే గూటిలో ఉన్నాము. 'మీరు గూడు మార్చుకున్నారు. కానీ మేము మార్చుకోలేదు. మీకూ మాకూ గల తేడా అదే. మన సోదరులు అందరికీ మనవి చేస్తున్నాను. సబ్సిడీ బియ్యం పథకం గురించి ఈ బడ్జెటులో ఒక్క మాటలేదు. ఏమిటి? ఈ ఆర్థిక విధానం ఏమిటన్నది అర్థం కావడం లేదు. ఎటువంటి ఆర్థిక విధానాన్ని ప్రతిబింబించాలో తెలియడం లేదు. మనకు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు ఉన్నాయి. వాటిలో 39వ ఆర్టికల్ ప్రకారం even though they are not enforceable in a court of law. చట్టాలు తయారు చేసినా. బడ్జెట్ ప్రతిపాదించినా. అందులో గల విషయాలను ప్రాక్టికల్‌గా తీసుకోవాలని ఆదేశిక సూత్రాలున్నాయి. అవి మన మంత్రిగారికి తెలిసిన విషయమే. ఏమిటి ఆదేశిక సూత్రాలు? 1951 లో నేను, ఆనాటి స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్యగారు అందరమూ కూర్చుని ఆర్థిక విధానాల గురించి అధ్యయనం చేశాము. ఏంజెల్స్. మార్క్స్, లెనిన్ వీరందరి మీద కూడా అధ్యయనం చేశాము. కానీ వారందరూ ఏమి చెప్పారంటే వ్యక్తికీ, వ్యక్తికీ మధ్యలో ఉన్న సాంఘిక. ఆర్థిక పరిస్థితులను నిర్మూలించి సమానత్వం సాధించాలన్నది ఆ సిద్ధాంతాల యొక్క మౌలిక ధ్యేయం. కాని 39వ ఆర్టికల్ కూడా ఆ విధంగానే చెబుతున్నది. ఈ దేశంలో వ్యక్తిచేత కాని, వ్యక్తులచేతకాని దేశ ఆర్థిక విధానం కేంద్రీకృతం కాకూడదు. అది అందరికీ సమానంగా డిస్ట్రిబ్యూట్ అయ్యేట్లు లాస్, బడ్జెట్స్ తయారు చేసుకోవాలి. అది మౌలికమైన సూత్రం. ఈ మౌలిక సూత్రాన్ని విస్మరించి పెట్టుబడీదారి వ్యవస్థకు సరళీకృత విధానం కూడా పెట్టి పెట్టుబడీదారి వ్యవస్థకు లాభం అయ్యేలా ఆ వ్యవస్థను రూపొందించారు. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం అవలంబించమని చెప్పారు. కాని ఇది ఏమిటి? ఆదాయానికి. వ్యయానికి, ప్రతిపాదించిన ఆదాయానికి, వ్యయానికి ఎక్కడా పొంతన లేదు. నేను ఆర్థిక మంత్రి గారికి తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. ఇక్కడి నిష్ణాతులైన మంత్రులు ఉన్నారు. వారికి కూడా మనవి చేస్తున్నాను. ఉదాహరణకు 1996-97 లో ప్రణాళికా వ్యయం రు.2889 కోట్లు ప్రతిపాదించారు. మీరు బడ్జెటు ప్రవేశపెట్టేనాటికి అయిన ఖర్చు రు.850 కోట్లు మాత్రమే. మార్చి 31 అయ్యే ఖర్చు మహా అయితే రు.200 కోట్లు ఖర్చు పెట్టగలుగుతారు. సుమారు రు.2000 కోట్లు ఖర్చు కాని దైనందిన పరిస్థితిలో ఈ రాష్ట్రం ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఇది మన పరిస్థితి. డెఫినిట్ గురించి, ఇందాక పెద్దలు చెప్పారు. సంవత్సరపు లావా దేవీలన్నీ లెక్కలోకి తీసుకున్న తరువాత రు.301.27 కోట్లు నికర లోటు ఉండగలదని అంచనా వేశారు. సంవత్సర ప్రారంభంలో ఉన్న రు. 260. 81 కోట్లు లోటును కూడా లెక్కలోకి తీసుకున్న మీదట రు.562.8 కోట్లుతో ఈ సంవత్సరాంతానికి ఈ బడ్జెటు పూర్తవుతుందని చెప్పారు. 69 పేజీలో ఆఖరి పేజీలో బడ్జెటులో ఉంది. 1990-91 అంచనా లోటు ఎంత? తరువాత రు. 325.01 నికర లోటు రు.165.60 కోట్లు. 1992-93 నాటికి రు.342.79 కోట్లు. అదేవిధంగా

నికరలోటు రు.107.81. 1993-94, 1994-95 కాంగ్రెస్ ప్రభుత్వం అయిపోయి మన ప్రభుత్వం వచ్చింది. అదికూడా మన ప్రభుత్వమే. అప్పటికి ప్లస్ రు.233.28 కోట్లని చెప్పారు. అందుకే నేను అందరికీ మనవి చేస్తున్నాను. రు. 233.28 కోట్లు బడ్జెట్ చూపించినా కాని రోశయ్య గారు రు.727.74 కోట్లు లోటు చూపించి ఆ ప్రభుత్వం పోయి స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి చేతికి ఇచ్చారు.

(శ్రీమతి వై సీతాదేవి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

1997-98 నాటికి నికర లోటు రు.301.27 కోట్లుగా మీరు చెబుతున్నారు. తమరికి ఒకటే మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ వల్ల కొత్త పన్నులు లేవు. ఎక్కడా వాటిని ప్రతిపాదించలేదు. కొత్త పథకాలు కూడా అంతకంటే లేవు. కాని చాలా మంది మా తోటి శాసన సభ్యులు, మేధావులు అంతా కూడా ఇది వినూత్నమైన విప్లవాత్మకమైన బడ్జెటు అని చెబుతున్నారు. వినూత్నమైన, విప్లవాత్మకమైన బడ్జెటు ఏవిధంగా అయిందో ఏ ఒక్కరూ కూడా సమగ్రంగా చెప్పలేదు. వారి నుంచి ప్రస్తావించినప్పుడు దానిని గురించి ఏ ఒక్కరూ చెప్పలేదు. అందువల్ల మనవి చేస్తున్నాను. ఈనాడు రెవిన్యూ మినిస్టర్ గారు చెప్పారు. రాష్ట్ర ప్రణాళికా పద్దుల క్రింద రు.3 వేల 809 కోట్ల 60 లక్షలు ఖర్చుపెట్టాలని కేటాయించడం జరిగింది. ప్రణాళికేతర పద్దుక్రింద రు.13వేల 97 కోట్ల 5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

భారత దేశం మొత్తంలో మొన్ననే స్విట్జర్లాండ్ నుంచి వచ్చినాయన ఒకరు బొంబాయిలో చెప్పారు. రు.2 లక్షల 50 వేల కోట్లు ఈ భారత దేశంలో ఉన్న నాలాటి పొడుగు చేతుల వారు అంటే రాజకీయ నాయకులు భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దలందరూ కలసి స్విస్ బ్యాంక్‌లో దాచి పెట్టారన్న వార్త మీరు కూడా చదివే ఉంటారు. పేపర్లలో వచ్చింది. అంతేకాదు భారతదేశంలోనే రు.60 వేల కోట్లు పేరలల్ ఎకానమి. గత సంవత్సరం బడ్జెట్‌ని పరిశీలించినా కూడా లక్షా 80 వేల కోట్లు ఎక్స్‌ట్రాక్ట్ చేయబడింది. జిజ్ఞాసాత్మకమైన అంచనాలంటారు. ఈనాడు భారతదేశంలో పేరలల్ ఎకానమి అంటే ఇన్‌ఫ్లేషన్ పెరగకుండా ఏమవుతుంది. ఉద్దేశంలో నాకు అర్థం కావడం లేదు. అందుకని కొత్త పన్నులు లేకపోయినప్పటికీ, ఈ బడ్జెటులో కొత్త పథకాలు కూడా ఎక్కడా లేవు. ఈ భూమి మనం నివసించే భూమే. ఈ భూమిలోనే మనం పుట్టాము. ఎక్కడో అమెరికాలో పుట్టిన వారు చెప్పాలి. జన్మభూమి గురించి. ఇండియాలో పుట్టిన వారికి జన్మభూమి ఏమిటి?

ఆర్థిక మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఆర్థిక దుస్థితికి కారణం. ఒకవైపు ఆర్థిక వ్యవస్థ చాలా దయనీయమైన స్థితిలో ఉందని ఒప్పుకుంటూ కారణాలు చెప్పారు. ఏమిటంటే పెరుగుతున్న ఋణభారం. రెవిన్యూ లోటు ఎక్కువ లేము రు. 1181.45 కోట్లు ఉందని అన్నారు. ఈ రెవిన్యూ లోటుని ఎలా భర్తీ చేస్తారు? ఎక్కడా కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. అసలు దీనిని నిజంగా ఎవరయినా ఇతర దేశస్థులు తయారు చేసిన బడ్జెటా. లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో తయారయిన బడ్జెటా అని అనుమానం కలుగుతోంది.

1.40 మ. రూ. 566.08 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో లోటు వుందని చెప్పారు కానీ వాస్తవంగా [illegible] కోట్ల రూపాయల లోటు వుందని మీకు మనవి చేస్తున్నాను. అంతేకాదు.

ఒకవైపు రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదిత సొమ్ము ఖర్చుకాకపోవడం అంగీకరిస్తూ, వేసిన పనులు సక్రమంగా వసూలు కావడంలేదని అంగీకరిస్తూ, ఆదాయం పెరగనప్పుడు బడ్జెట్ కేటాయింపులు పెంచామని చెప్పేమాట అర్థం కావడంలేదు. కుదూపిని లెప్సి ఆకర్షణీయంగా మేము తయారుచేస్తామని అంటే ఎట్లా అవుతుందో అదేవిధంగా ఈ బడ్జెట్ విధానం ఉందని మనవిచేస్తున్నాను. 90- 95 మధ్య కాలంలో మూడు వేల కోట్ల రూపాయలు కేంద్రం అందించిన సహాయం కూడా పూర్తిగా ఖర్చుచేయలేని పరిస్థితిలో మన రాష్ట్రం ఉందని చెప్పుకుంటే ఇది దురదృష్టకరమయిన విషయం. ఈ లెక్కలు అవాస్తవాలు అని మంత్రిగారు చెప్పలేదు. ఈనాటిక్ పెరుగుతున్న ఋణభారం, రెవిన్యూలోటు రెండూ ఆర్థికదుస్థితికి కారణం అని చెబుతూ. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి మళ్లీ తొమ్మిది వేల కోట్ల రూపాయల ఋణం తెస్తామని చెప్పడం ఎట్లా వుందంటే ఇప్పటికి 17వేల 853 కోట్ల 62 లక్షలు మనకు విదేశీ ఋణం ఉంది. ఇంటర్నేషనల్ డెబ్ట్ చెప్పలేదు. సంవత్సరానికి సుమారు రెండువేల కోట్ల రూపాయలు మనం చెల్లిస్తున్నాము. ఈ ఋణం తెచ్చుకొంటే పెరుగుతున్న ఋణభారం తగ్గుతుందని వారి ఉద్దేశ్యమా? ఈ రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి ఋణాలకు వెళ్లి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామనే విధానం సరైనది అవునా కాదా అని ఎవరు చెప్పాలి? It is his own self- contradiction అని చాలా బాధతో చెబుతున్నాను. ఒకవైపు పెరుగుతున్న ఋణభారం ఆర్థిక దుస్థితికి కారణం అని చెబుతూ. బహుశా ఆ మంత్రిగారు సభలో లేరు. టి.విలో ఏమంటున్నారంటే, 175 కోట్ల రూపాయలు జన్మభూమి అని - మా జన్మభూమి కాదనీ వేరే జన్మభూమి అన్నట్లు రిమైండ్ చేస్తున్నారు. అక్కడ మంత్రిగారు చెప్పినట్లు 175 కోట్లు జన్మభూమిక్ అంగీకరించారు. ప్రస్తుతం మనకు ఇంటర్నేషనల్ బ్యాంకర్స్ నుండి, ప్రపంచ మానిటర్ ఫండ్ నుండి, ఏషియన్ బ్యాంకు నుండి. లేకపోతే ప్రపంచబ్యాంకు నుండి అప్పులు తెచ్చుకొని రాష్ట్రంలో అప్పుల భారం పెంచి ఎక్కువ వడ్డీలు చెల్లించి చివరకు ఆర్థిక పరమయిన సార్వభౌమత్వాన్ని కూడా కోల్పోతున్నామని మీద్వారా మనవిచేస్తున్నాను. అతిశయానికి కాదు. ఇదికాక ఆర్థికంగా, సాంఘికంగా ఉండే ఇబ్బందులు ఉన్నాయి. విచారం లేని కుటుంబాలకు బాధ వుండదు. తల్లి అంటుంది బాబూ, వంటింట్లో ఏదో చప్పుడయింది చూడమని అంటే, వంటింట్లోకి వెళ్లిన కుర్రాడు పరిగెడుతూ కుండ మూతపడింది అంటాడు. పాఠశాలకు వచ్చి బొమ్మ చూపెడితే కుక్క అంటాడు. విచారం లేని కుటుంబాలలో పరిస్థితి వేరు. విచారం లేని కుటుంబాలకు, సంస్కారం లేని కుటుంబాలకు మనం విద్యారంగంలో పోటి పెట్టాలంటే పెట్టలేము. తరతరాల నుండి ఆర్థికంగా వున్న కుటుంబాలకు పేదవారికి కుస్తీలు పెడితే లాభం లేదు. సబ్సిడీ సిస్టం ప్రవేశపెట్టాలనే విషయం గురించి మనవిచేస్తాను. ఈ రాష్ట్రంలో 1994 డిసెంబరు 12 మధ్యాహ్నం స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు కిలో రెండు రూపాయల బియ్యం నెలకు 25 కిలోలు ఇస్తానని అన్నారు. ఇప్పుడు మీరు అమలు చేస్తున్న విధానం వలన పేదవారికి ఎంత నష్టం కలుగుతోంది? రాష్ట్రప్రభుత్వం కిలో రు.7 ప్రకారం కొంటున్నారు. మనకు ఇరవై రెండున్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలు కావాలి. అందులో 15 లక్షల టన్నులు ఎఫ్.సి.ఐ ద్వారా సేకరిస్తున్నాము. పది లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నెగోషియబుల్ మార్కెట్ ద్వారా కొంటున్నాము. మీరు పెంచినధరల వలన చౌకధరల దుకాణాల నుండి కొనుగోలు చేసే ఆహార ధాన్యాలమీద మొత్తం నెలకు రు. 55లు

నష్టం వస్తోంది. ఒక కార్డుకు 55 రూపాయల నష్టం వస్తే, మనకు 1 కోటి 20 లక్షల కార్డులు వున్నాయి. ఆ ప్రకారం పేదల కడుపులు కొట్టి మీరు రు.792 కోట్లు ఆదాయం ఇప్పటివరకు చేసుకొన్నారు. అది ఏమి చేస్తున్నారు. అని ఆ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇది చిన్న విషయం కాదు. స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు ఇచ్చింది నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇది చేస్తున్నారు. మీరు ఇప్పటికి ఈ 5 మాసాలలో రు. 360 కోట్లు ఈ రేషన్ వస్తువుల ధరలు పెంచి నిరుపేదల కడుపుకొట్టి దోపిడీచేసిన డబ్బు అని మనవి చేస్తున్నాను.

ఛైర్‌పర్సన్ :- ఇంకా మాట్లేడేవారు చాలామంది వున్నారు. త్వరగా పూర్తిచేయండి.

శ్రీ హెచ్. అప్పయ్యదొర :- అమ్మా, మేము ఆరుగురం కలిపి రిప్రజెంటేషన్ ఇచ్చాము. వారి తరపున కూడా నేనే మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మీరు ఎక్కడకు వచ్చినా, జాతీయ పార్టీతోనే వున్నారు. మేము ఎప్పుడూ ఇక్కడే వున్నాము. ఎక్కడవున్నా మాకు పాలసీ ఒకటే. మీరు మేము కలిస్తే మాకు కూడా చెక్కో ముక్కో దక్కుతుంది. కానీ సిద్ధాంతపరంగా, నీతికోసం, నిజాయితీకోసం ఉన్నాము తప్ప అధికారం కోసం ఉన్నామని భావిస్తే. అది పొరబాటు అని మనవి చేస్తున్నాను. విద్యాసాగరరావుగారికి కూడా అన్ని విషయాలు తెలుసు. ఇకపోతే అనుత్పాదక రంగంలో ఎంత ఖర్చుపెడుతున్నారు? ప్రణాళికా రంగంలో ఎంత ఖర్చుపెడుతున్నారు అనేదానికి ఎందరో సభ్యులు ఇంతకుముందు

1.50 మ॥ మాట్లాడిన వాళ్లు చెప్పారు. అనుత్పాదక రంగంలో రు.13 వేల 97 కోట్లు ఖర్చుపెడితే, ఉత్పాదక రంగంలో రు.3వేల 809 కోట్లు ఖర్చుపెడుతున్నారు. అంటే నాల్గవ వంతు కూడా లేదు. దీనివల్ల మనం ఈ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేస్తాము. రోడ్లకు, వంతెనలకు, నూతులకు యితరత్రా ఖర్చుచేస్తాము. అనుత్పాదక రంగంలో ఖర్చుచేసి యిప్పటికి రు. 18 వేల కోట్ల అప్పును రూ.27 వేల కోట్లకు పెంచారు. దీని పైన ఎంత వడ్డీని యితర రాష్ట్రాలకు చెల్లించవలసి వస్తోంది? ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఈ విధంగా అప్పుల కోసం పోవడం న్యాయం కాదు. కాంగ్రెస్‌వారు చెప్పారు చెన్నారెడ్డి గారి కాలంలో పిండికొద్ది రొట్టె అన్నట్లుగా వ్యవహరించినట్లు రొట్టె కోసం అప్పులు చేసి, పిండి లేకపోయినప్పుడు, ఆ రొట్టెను సక్రమంగా వినియోగించక పోయినప్పుడు ఆకలి తీరదు. అప్పులు మిగిలిపోతాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఆర్థికశాఖ మంత్రిగారి మైక్ డిజప్పియర్ అయిపోయింది.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- శాసనసభ చరిత్రలో లెజిస్లేటివ్ ఎఫైర్ మినిస్టర్ గారి ముందు మైకు లేకుండా ఎప్పుడన్నా పోయిందా?

**Sri. Ch. Vidyasagar Rao :-** Why did he break his own mike?

**Chairperson :-** He has not broken his mike. Mike will be restored immediately. Probably, it might have been taken for repair.

**Sri H. Appaiah Dora :-** Madam Chairperson, this is a Budget which does not contain the aspirations of the poor and down-trodden people of the State. It does not reflect the policy of the Government also. ఎక్కడ కూడా అక్షరాలే కనబడుతున్నాయి గానీ అంకెలు కనబడదం లేదు. ఏ విధంగా డెఫిసిట్ భర్తీ చేస్తారు? ఇవన్నీ కూడా కాకుల లెక్కలే తప్ప వాస్తవమైన లెక్కలు కావని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈనాడు తెలుగుగంగ, శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా. శ్రీరాంసాగర్ రెండవదశ, అదే విధంగా వెలిగొండ. వంశధార యింకా పులిచింతల, ఈ ప్రాజెక్టులన్నింటికీ కూడా అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు తప్ప నిర్దిష్టంగా ఎంత కేటాయించేది చెప్పలేదు. ఇది నాకు అర్థం కావడం లేదు. బడ్జెటులో ఎప్పుడూ యింత ప్రమాదకరమైన భాషను ప్రయోగించలేదు. అధ్యక్ష, ఈ ధోరణి చాల ప్రమాదకరమైనది. వంశధారకు సంబంధించి మీ అందరికీ తెలుసు. మా జిల్లాలో తెలుగుదేశం టికెట్ మీద 11 మందిమి ఎం.ఎల్.ఏలుగా గెలిచాము. ఒకరు కాంగ్రెస్ వారు గెలిచారు. 11 మందిలో 10 మంది ఎంఎల్ఏలు ముఖ్యమంత్రిగారికి సహకరిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా విప్లవోద్యమాలకు నిలయమైన జిల్లా. ఆ జిల్లాలో వంశధారకు ఈ సంవత్సరం ఎంత కేటాయిస్తారనేదీ చెప్పలేదు. వంశధార రెండవ దశ నిర్మాణానికి అవసరమైన క్లియరెన్సును ఒరిస్సా ప్రభుత్వం నుండి తెస్తామని మన ప్రభుత్వం చెప్పగా, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జలవిద్యుత్ శాఖామంత్రి వారి ప్రతిపాదనలను మేము అంగీకరించడం లేదు. అని చెప్పిన విషయం పత్రికలలో పతాక శీర్షికలో వచ్చింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నది అన్నట్లుగా వుంది. 1985 సంవత్సరపు ధరవరల ప్రకారం దానికి రు.750 కోట్లు కావలసి వుంటుంది. వంశధార రెండవ దశ నిర్మాణం వల్ల ఒక లక్షా 25 వేల ఎకరాలకు నీరు అందుతుంది. మేము మా పుత్రులు, పౌత్రులు సజీవంగా వుండగా ఈ రెండవ దశ నిర్మాణం పూర్తవుతుందో, లేదో నాకు అర్థం కావడం లేదు. అధ్యక్షా, తమకు జ్ఞాపకం వుండే వుంటుంది. 1987 జనవరి 14 తేదీనాడు, యిప్పుడు సజీవంగా వున్న ఒరిస్సా ముఖ్యమంత్రిగారు, స్వర్గీయ యన్.టి.రామారావుగారు.........

శ్రీ కె. బాపిరాజు :- మేడం చైర్ పర్సన్, మీ అనుమతితో చిన్న సబ్ మిషన్ బడ్జెట్ మీద డిస్కషన్ జరుగుతూ వుండగా, ఆర్థిమంత్రిగారు హౌస్‌లో వుండగా కోరం లేకపోవడం దురదృష్టకరం. ఇంతకంటే బాధాకరమైన విషయం ఏదైనా వుందా? కోరం లేకుండా సభ నడపడం ఎందుకు? 10 నిమిషాలకు రు.3 వేలు ఖర్చువుతుందని అనుకుంటూ వుంటాము కదా.

(ఇంటరప్షన్)

ఈరకంగా హౌస్ నడవరాదు. శాసనసభకు శాంక్టిటీ వుండదు. కోరం వచ్చేవరకు సభను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అక్కడ ఎంతమంది వున్నారు?

శ్రీ కె. బాపిరాజు :- 250 మంది ఏమయ్యారు?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- మేము40 శాతం వున్నాము. మీరెంతమంది వున్నారు?

శ్రీ కె. బాపిరాజు :- అశోకగజపతి రాజుగారు మాట్లాడితే పుస్తకం చదువుతారు. అశోక గజపతి రాజుగారూ. మనకు కోరం వద్దా? అందులోను మైకు లేకుండా ఏమి ఖర్మ పట్టిందండీ తమకు. చాలా బాధాకరమైన విషయం.

(కొందరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభలోకి వచ్చారు.)

**Sri P. Ashok Gajapathi Raju** :- Madam Chairperson, eversince this session has started, our friends in the Congress party have been trying to see that this House is adjourned.

**Sri E. Pratap Reddy :-** We don't have that intention.

**Sri P. Ashok Gajapathi Raju** :- This is what they demonstrated. This is what we are hearing. I think the House has quorum. You may instruct the staff to count the Members.

**Sri K. Bapi Raju:-** what was the position five minutes back?

**Sri P. Ashok Gajapathi Raju :-** Alright. We should have adjourned five minutes back and we should have come back by now. It does not matter. One aspect the Congress Party has clearly demonstrated throught the session including the former Minister for Legislative Affairs that they are extremely interested in getting the House adjourned. We will not cooperate with them in their designs.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- హౌస్ ఎడ్జర్న్ చేయాలని మాకు ఎప్పుడూ లేదు.

చైర్ పర్సన్ :- అప్పయ్యదొరగారూ, కంప్లీట్ చేయండి. చాలా మంది మెంబర్స్ యింకా మాట్లాడలసి వుంది.

శ్రీ హెచ్. అప్పయ్యదొర :- అధ్యక్షా, My learned friends have got a right to point out whether there is quorum in the House or not and they have got a right to reply that there is quorum in the House.

అందుకని ఈ క్వారల్ లో 10 నిముషాల టైమ్ వృధా అయింది. మేడం చైర్‌పర్సన్ ఈ బడ్జెటు ప్రజల ఆశలను ప్రతిబింబించే విధంగా కానీ, ఈ బడ్జెట్ నుండి పేదవారికి ఈ రాయితీలు వస్తాయని ఆలోచించే అవకాశం కానీ యివ్వలేదని ఆర్థిక శాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తరువాత 1952 నుండి నేను క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ, ప్రతి
2.00 బడ్జెట్‌నుపరిశోధన చేయడం జరిగింది. ఎంతో మంది ఆర్థిక నిపుణుల ద్వారా నేను
మ॥ కొన్ని విషయాలు నేర్చుకున్నాను. నేను ఆర్థిక శాస్త్రవేత్తను కానప్పటికీ, నేను నేర్చుకున్నాను.
కాని ఇటువంటి బడ్జెట్‌ను నా జీవితంలో 1952 నుండి ఎప్పుడూ చూడలేదు. అని వారికి నేను

మనవి చేసుకుంటున్నాను. బాధా కరంగా మనవి చేయడానికి నేను ఉద్యుక్తుడవుతున్నాను మేడమ్‌ఛైర్ పర్సన్. అంతేకాదు, ఇచ్చిన లెక్కలకు, వేసిన పన్నులకు పొంతన లేదు. ఏదో 2340 కోట్ల రూ.ల మాత్రమే పన్నులు వేశామని, బడ్జెట్‌లో కాదు. అంతకుపూర్వం. కాని వాస్తవంగా వేసిన పన్నులు నాలుగువేల కోట్ల రూపాయల వరకు ఉంటాయి మేడమ్. ఇంతకు ముందు బడ్జెట్‌లో ప్రతిపాదించిన పన్నులన్నీ వేశారు. అన్ని రంగాల మీద పన్నులు వేశారు. ఇక ఈ రాష్ట్రంలో మిగిలింది శవాల మీద మాత్రమే. వాటి మీద కూడా పన్నులు వేసేస్తె ఇక పన్నుల విధానం పరిపూర్ణం అయిపోతుంది. ఈ దేశంలో ప్రతివారు మాట్లాడితే దారిద్ర్య రేఖ అంటారు. అయితే ఈ దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారి లెక్కలు మాత్రం చాలా తప్పుడు లెక్కలు. వాస్తవానికి 60 శాతం వరకు ఉంటారు? వారి ఆశలు ప్రతిఫలించే విధంగా కనీసం వారికి అవసరమైన కనీస అవసరాలైన తినడానికి తిండి, త్రాగడానికి మంచినీరు అయినా ఇవ్వగలగాలి. సరేగాలి అంటే అది మన చేతుల్లో లేదుకాబట్టి,దానిమీద పన్ను వేయకుండా వదిలేసారు. ఉంటే, దానిని కూడా కార్డుల మీద రెండు లీటర్లు చొప్పున ఇచ్చేవారు. ఈ విధంగా ప్రజల్లో అసంతృప్తి ఉంది. అంతేకాదు, ఇటువంటి రాజకీయ విధానం ద్వారా, ఇటువంటి ఆర్థిక విధానం ద్వారా ఈ ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తామని అంటూ స్పష్టంగా ఎక్కడా బడ్జెట్‌లో చెప్పలేదు. మరి అంతేకాదు ఇన్‌డైరక్టుగా కూడ ఇండికేషన్ ఇవ్వలేదు. మరి అటువంటి దానిని బడ్జెట్ అనీ పిలవడం కన్న, ప్రజల నెత్తిన రోకటిపోటుగా ఉన్నదని నేను భావిస్తున్నాను. మేడమ్, తప్పు ఉంటే క్షమించవలసిందిగా నేను వారిని కోరుతున్నాను. ఎందుకంటే మీ అందరికీ తెలుసు. జాతీయ స్థాయిలో 12,500 కోట్ల రూపాయల ఆదాయం కేవలం పెట్రోలియం. పెట్రోల్ ఉత్పత్తుల నుండే లభిస్తుంది. మూడుసార్లు ధరలు పెంచారు. విద్యుచ్ఛక్తి ఛార్జీలు పెంచారు. బస్ ఛార్జీలు పెంచారు. మాకు దగ్గరల్లో బర్హంపూర్ అని ఒరిస్సా రాష్ట్రంలో ఉంది. మా మాజీ మంత్రిణికి కూడా తెలుసు. అక్కడ గోల్ మార్కెట్ అని ఒక మార్కెట్ ఉంది. అక్కడకు 150 నుండి 200 లారీల వరకు కూరగాయలు వస్తాయి. అయితే డీజిల్ ధరలు పెంచిన తరువాత అదనంగా ఒక్కొక్క లారీ సరకు మీద రూ.3500/- రవాణా ఛార్జీలు పెంచారు. దానిని ఎవరు మీద వేస్తారు? తిరిగి కొనుగోలు దారులైన సాధారణ ప్రజానీకం మీద వేస్తారు. ఈ విధంగా ఇన్‌డైరెక్టు టాక్సేషన్‌వల్ల సామాన్య ప్రజానీకం నుండి తెలియకుండానే పన్నులు రాబట్టుతున్నారు. నేను కిళ్లీ వేసుకొంటూ ఉంటాను. దాని పేరు రత్నం. దాంట్లో కెమాన్ అనే పదార్థం కూడా వేస్తారు. అది తియ్యగా ఉంటుంది. అందులో చమన్‌బార్ అనే దానిని కూడ వేస్తారు. తరువాత రత్నం మసాల వేస్తారు. ఈ మూడు వేయడానికి గత సంవత్సరం రూపాయి పదిపైసలు ఉంటే, ఈనాడు రూ.2.20 పైసలు అయిపోయింది. మీరు వేసిన టాక్సెస్ వల్ల. ఇవన్నీ కూడ ఇన్‌డైరక్టు ట్యాక్స్‌లే.

మీకు ఒక విషయం మనవి చేస్తున్నాను. భారతదేశంలో సాధారణ ప్రజానీకం నుండి, అట్టడుగున ఉన్న ప్రజానీకం నుండి, శ్రామిక జీవుల నుండి వచ్చే ఆదాయం 80 శాతం. భారతదేశంలోని 24 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల నుండి కేంద్రానికి వచ్చే ఆదాయం 42 వేల కోట్ల రూపాయలు దీంట్లో 80శాతం పేద ప్రజల నుండీ వచ్చిందన్న విషయాన్ని మనం విస్మరించకూడదు. ఉత్పాదక అనుత్పాదక రంగాల నుండి వచ్చే ఆదాయాన్ని 17 కోట్ల

రూపాయలుగా చూపించారు. మూడువేల కోట్ల రూపాయల పై చిలుకు ఉత్పాదక రంగం 13వేల కోట్ల రూ.ల పై చిలుకు అనుత్పాదక రంగంలో చూపించారు. ఇది మొత్తం సుమారు 17వేల కోట్ల రూ.లు. ఈ 17 వేల కోట్ల రూపాయల్లో సుమారు 12 వేల కోట్ల రూపాయలు పేదల దగ్గరనుండి ఇన్‌డైరక్ట్ ట్యాక్సెస్ ద్వారా అంటే సెంట్రల్ ఎక్సయిజ్, స్టేట్ ఎక్సయిజ్, ఎంట్రీ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్, టర్నోవర్ ట్యాక్స్ ఇంకా ఏవో రకరకాల ట్యాక్సుల రూపంలో రాబడి ఉంది. ప్రతి నిత్యం పేదవాడికి తెలియకుండా, ఆయన జేబు నుండి దోపిడీ చేస్తున్నాం. ఆయన సిగరెట్ పెట్టె కొంటే, దానిమీద ట్యాక్స్ వేస్తున్నాం. ఇంతకుముందు 10 రూ.లకు మీటర్ బట్ట దొరికితే, ఇప్పుడు 14 రూ.లకు వస్తున్నది. అంతేకాదు అగ్గిపెట్టె కొన్నా అతనికి తెలియకుండానే ఇన్‌డైరక్ట ట్యాక్స్ వేసి, దోపిడీ చేసుకొంటున్నాం. ఆవిధంగా సుమారు 12 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని తెచ్చి పెడుతున్న ఈ పేద వర్గాలకు మీరు ఏమిచేస్తారో ఆర్థిక శాఖ మంత్రిగారు బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదని మనవి చేసుకొంటున్నాను.

మేడమ్, ఛైర్‌పర్సన్....సరే వైండప్ చేస్తున్నాను. ఈ విధమైన ఆర్థికపరిస్థితిలో ఉన్నప్పుడు, ఇప్పుడు కాకపోయినా, కొన్నాళ్లకు అయినా సరే ఈ దేశంలో రక్తపాతరపాత విప్లవం కాదు కాని రక్తపాత విప్లవం మాత్రం వస్తుంది. ప్రజల్ని దోపిడీ చేసే విధానాలకు మనం అంకితమై పోతున్నాం. ఈ దోపిడీ విధానాలకు మార్గం ఏమిటంటే, అప్పులు చేయడం, తీసుకోవడం. ఆఖరికి ఈ రాష్ట్రాన్ని తనఖాపెట్టి అయినా తీసుకొని వెళ్లుతున్నాం. ఈ అప్పుల విధానం మంచిదికాదు. మీకు ధైర్యం, సాహసం ఉంటే ప్రపంచ బ్యాంక్ నుండి, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ నుండి అప్పులు తేవడం మానివేయండి. ఉన్న అప్పుల్ని ఎలా పూడ్చాలో ఆలోచన చేయండి. ఇప్పటికే రైతుల మీద మోపలేనంత భారాన్ని మీరు మోపారు. రైతు కూలీల మీద కూడ మోపారు. కార్మికుల మీద మోపారు. కర్షకుల మీద మోపారు. ఈ విధంగా భారం వేసుకొంటూ పోతుంటే, వారు ఇక చేసేది లేక ఆ భారాన్ని మోయడానికి సిద్ధంగానే ఉన్నారు. అందుకని వేరే విధానాల ద్వారా భర్తీ చేసుకోవాలి. కాని ఏ విధంగా భర్తీ చేసుకొంటారో మీరు బయటకు చెప్పడం లేదు. ఈవేళ నాకు తెలిసిన మేరకు, పరిమిత జ్ఞానంతో మీకు మనవి చేస్తున్నాను. యాబ్‌స్ట్రాక్ట్ బడ్జెట్ అంచనాలు,యాక్చువల్ బడ్జెట్ అంచనాలుంటాయి. ఈ రెండు అంచనాలకు పొంతన, సమన్వయం కుదరడానిక అవసరమైన లెక్కల్ని వారు సేకరించి బడ్జెట్‌లో ప్రతిపాదించాలి. కాని ఈ బడ్జెట్ చూస్తుంటే అటువంటివి ఏమి కనబడటం లేదు. బడ్జెట్ స్పీచ్‌లోని 69వ పేజీ నుండి ప్రారంభించారు. ఐ కమాండ్ దిస్ బడ్జెట్. జైహింద్ అంటూ ముగించారు. అంతా డెఫ్సిసిట్ బడ్జెటే. ఆ లోటును పూడ్చడానికి ఏ విధమైన రిసోర్సెస్ ఉన్నాయి. ప్రజల మీద పన్నులు వేస్తామా, లేదా అని చెప్పలేదు. ఏదీ చెప్పలేదు. What are the resources? There is conspicuous and deliberate silence on the part of the Finance Department of this state. If I say so and if it is a fact, it may be accepted by my learned friend, the Hon'ble finance Minister. If he does not accept it is well and good, but the reality is that this does not require any technical knowledge to come to realistic conclusion. Madam, coming to realistic conclusion the entire budget appears to be very artificial and has not

explaine it anywhere. It does not reflect anything except the ignorance of this Finance Department. With this I conclude.

**Sri Asaduddin Owaisi :-** Madam Chair, on the detailed study of the Budget one thing which we can very clearly see is that we have reached a freezing point as far as mobilisation of resources is concerned. The budget presented by the Hon'ble Finance Minister reflects the sickness of our entire financial position and there are several fiscaldisorders. There is a gap of Rs.10,000 crores between Plan and Non-Plan expenditure. What are the reasons for this huge gap? Can the Government divulge details for this? The budget is also silent on the ways and means. We have already crossed the limited Rs. 500 crores deficit mark. We have the highest deficit of Rs.560 crores. When the total deficit is accummulated it comes to Rs.1,250 crores. Last year, an amount was projected for realisation of Sales Tax and out of which. only 17% has been collected so far. The major share of the reven ue is from State taxes and duties. We have a total debt of Rs.17,853 crores and we are paying 16.21% as interest and whereas our deficit is 8.6% of our total revenue. Out of every rupee we earn 16.21 Paise goes to interest8.60 Paise goes to deficit and at the end of the day in all, we have only 75 Paise in our pocket. Madam, the budget gives priority to the social sector. What about basic things like power and irrigation? The powe sector is allocated 24.01% and Irrigation is allotted 22.16% of the total budget of Rs.15,000 crores. But, the question is, how will the revenue deficit will be filled up. The taxes have reached a saturation point. You take any commodity. The tax component is very high, the poeple are not coming forward to register their lands or houses. Why? Because, the Government has increased the registration charges and land value. What I feel is that there needs to be simplification of tax structure so that we can get more revenue.

Madam, another thing is that the Government is silenton the vital issue of Prohibition. As I learnt an Urdu Poet has said 'KAMUSHI NEEM RAJAMUNDI' which means that 'Silence means acceptance'. What is the Governemnt going to do in future? In our society when we want to get the consent of a girl for marriage she either says or simply similes and keeps quiet. The bridge of prohibition is doing the something. I want the Government to act as groom and not as bride. The Government has to come out clearly and say what is their policy on prohibition and what they are going to

do because it is demoralising the entire society. You cannot keep the State in so called suspense for any longer. It is your duty to spell out your policy clearly. In the last year budget so many allocations were made to the Irrigation and so many departments. Only 70% of the allocation has been released to Irrigation and Energy Departments. For Minority Welfare Rs.24.81 crores were allocated and out of which only Rs.11 crores have been given so far. Can we expect the additional amount to be paid before the commencement of the next financial year ie., before Ap ril?

Madam, in my opinion, the entire budget process needs to be overhauled. We cannot just rely totally or involve our bureaucrats. What I humbly feel is that there needs to be an involvement of public representatives also in the budgeting process. Lest the premises given in this August House will not have any sanctity at all.

We are all dependent on the World Bank for all Projects. Will we be able to stand with respect and honour if we have a begging bowl for each and every project? The budget says that we are awaiting the World Bank clearnace or the World Bank Team has come and taken an entire view or done some enquiries. This cannot be. Our State is full of natural resources and we have to tap them.

In repect of Irrigation Sector whatever budgetary allocations are given they hardly reflect the standards and most of the budgetary proposals depend on the World Bank or NABARD. The amount ear-marked is only sufficient for payment of salaries and establishment charges. Even the issuance of Irrigation Bonds has failed, as the Chief Minister has pointed out rightly in this August House and in a meeting.

Regarding Power the Government talks in terms of industrial and economic prosperity. According to the Industrial Policy of the Governemnt by 2.000 A.D Andhra Pradesh will have 16% economic growth rate. Whereas, even in boom the economy in Malaysia, South East Asia and Indonesia has not that much developed and their growth rate has not gone beyond 11%. Even during boom times in India the gowth rate has not gone beyond 6%. When this is being the case, with the dismal and pathetic power situation which we have in our State now, can we expect 16% growth rate? Agriculture consumes 4[illegible]% of our total power production and it is amazing that the

revenue we get is only 3.5%. The industrial sector gets only 5% power and the revenue is 69%. For domestic sector 47% of power is given and the revenue generated is 15%. There are so many illegal connections in agriculture and industrial sectors. But the Electricity Board is content and happy only to raise tarrif for domestic purposes in the urban areas. They are not ready or for that matter they do not have guts to go and raid those industrial houses which are daily using eléctricity illegally, the World Bank has made a detailed study on the Energy Department. Now, the Electricity Board is going to dance to the tunes of the World Bank. This is not the way. We need reform but not at the cost of our national integrity. How can the World Bank dictate terms to us? How can they say that this should be done and that should be done?

Madam, regarding Drinking Water in the Twin Cities with regard to the Krishna Waters for the last twenty years we are not able to protect our rights. Various Governments have come and gone. The Congress was in power and again Telugu Desam was in power. Again, Telugu Desam is in power. Then the World Bank agreed to give Rs.640 crores for drinking water supply to the Twin Cities. With the change of Government the poeple are made to suffer. Now, the Government talks about private funds or World Bank funds. Anyway, the issue of drinking water to Hyderabad lies in limbo state. We do not know when it wil start. The Bachawat Award is coming into play by 2,000 A.D. As a result, we will stand to lose, if we do not start the work now.

Madam, the Godavari River flows through our State in a vast area and ultimately joins the Bay of Bengal. The waters are not utilised properly. Why cannot we link up Godavari and Krishna rivers? The Chief Minister always says that we should have a National Grid of rivers. Let charity begins at home. Let this Government take a step and establish the State Grid of all river waters in Andhra Pradesh, itself. The Chief Minister has integrated all the opposition parties in the formation of United Front. Similarly, let us integrate all our rivers so that the State can prosper and thereby the people of Hyderabad will get proper drinking water. All the people of Andhra Pradesh can have clean drinking water.

This Janma Bhoomi programme is a novel idea to keep the surroundings clean. But this should not be limited only to the maintenance of the works.

Let us also work for some development with the financial backing of the Government. This programme did get good publicity. But this publicity was only limited to various personalities. Let us not indulge in cheap publicity. Let us work for something good and let something concrete come out of it.

Madam Speaker, the recent investment conference which was organised by the Industries department said that Rs.72 crores of investment enquiries were made. I want to know how many of those will be grounded, whether people are willing to come forward and invest in the State of Andhra Pradesh or not.

Regarding the backward areas, Madam, the Government is very silent on it. I am not saying that we are for whatever those organisations are claiming or demanding for. But one particular organisation has released a document stating that the area of Telangana contributed to 44% of the State's exchaequer that it has a population of 3 crores and that it also states that Rs.5000 crores fund was diverted to the other regions. It also states that according 2:1 ratio there should be 3 lakh employees from Telangana whereas only 2 lakhs are there and that in the Secretariat where there are 2000 employees only 700 employees are there from Telangana. I want to know why the Government is not denying all these things and why the government is keeping silent on this, saying whether it is true or not true stating these are the real facts. By keeping quiet the Governemnt is flaming the situation. The Government should come out with Clear facts and figures and what is its policy on it.

Regarding the Left wing extremists. Madam speaker, our party believes that there should be a dialogue extended and we should sit around the table. This is a socio-economic problem. Violence will never solve the problem. Never in the history of the world we have attained peace through the barrel of gun. We have to sit in dialogue, Madam, for solving the problem.

Lastly, regarding the issue of minorities the Government made various announcements. Even yesterday the Hon'ble Chief Minister stated that so many ITIs will be established and formed. In the last year Budget Speech of the Hon'ble Finance Minister he said that Shaadikhanas will be grounded. But till today in Hyderabad City. I can speak about Hyderabad....we cannot find even a single Shadikhana. The Hon'ble Finance Minister stated that

Urdu Bhavans will be established. But not a single Urdu Bhavan has been established. He talked of Matharsa Board. But it has not come into existence. Madam, Urdu was made the second language in eight districts but as of now not a single Translator's post has been created nor is there any financial backing given by the Govemment for the creation of the posts. In this August House itself, Madam Speaker, there is no official Translator to translate debates from english to Urdu or from Telugu to Urdu. That post still lying vancant.

Regarding the city of Hyderabad, the Government has announced 17 fly-over projects. I do not want to politicise this issue. But the fact remains that these foundation stones were laid just before the Parliamentary elections and as of now not a single work has started. Or are those contractors waiting for the announcement of the elections to the Hyderabad Municipal Corporation?

Madam, the Setwin is slowly dying its own death. No financial allocation has been made for it which has given so much of foreign exchange to the state and to the country itself.

Madam, about the Quli Qutubshahi Urban Development Authority there is no mention that this Urban Development Authority will get so much of amount of money. The QUDA owes nearly Rs. 3.5 crores to the contractors. The contractors are not willing to take up works. The Hon'ble Chief Minister many times toured theOld City and gave various orders. He has toured nearly 15 times. But fifteen days ago a circular has been issed by the Hyderabad Metro Water Works and Sewwarage Board that whatever works have been sanctioned they should not be taken up. They include re-modelling and laying of new lines. I can accept it for laying new lines. But what abcut re-modelling? There are certain works which the Hon'ble Chief Minister himself has sanctioned. People are now seeing the truth and what has really happened because he has sanctioned all the works, but not even a single work has been grounded. To some extent the government thas been successful because daily there is lifting of rubbish. Except that there is no development taken place. Moreover the Corporation thinks about the beautification of the Old City. Is it necessary for them to take out all the small vendors who have been living there for the last so many years and doing their

business? You cannot just go there and demolish their shops. You have to provide them alternative arrangements because they have also families to maintain and they are also human beings. Just in the name of the beautification of the City, you cannot bulldoze and take away everything which comes in the way. I request the government to call the city legislators and convene a meeting with them. We will give proposals. We also want the City to be beautiful. But let there be no excesses by the executive.

Madam Speaker, I thank you very much for giving this opportunity.

శ్రీ ఎ. శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ) :- అధ్యక్షా, 97-98 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రివర్యులు, గౌరవనీయులు శ్రీ అశోక గజపతి రాజుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఆ విషయంపై మాట్లాడటానికి 4 రోజుల తరువాత కనీసం ఈ రోజయినా అవకాశం కలిగించిన తమకు మనఃపూర్వ ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను.

మేడం స్పీకర్, ఈ బడ్జెట్‌పైన నిన్న మొన్న చాలామంది పెద్దలు వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది. అందులో కొంతమంది విమర్శించారు. కొంతమంది హర్షించారు. కొంతమంది సూచనలు కూడా ఇచ్చారు. ఇందులో వివిధ అంశాలపైన నాకున్న కొద్దిపాటి అనుభవంతో బడ్జెట్‌ను ఒక ప్రక్కహర్షిస్తూ, ఇందులో కొన్ని సూచనలు మాత్రమే తమద్వారా ప్రభుత్వానికి ఇవ్వదలచుకొన్నాను. 97-98 సంవత్సరంలో ఆర్థిక శాఖమంత్రి గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ మహాత్మాగాంధీ ఎటువంటి గ్రామ స్వరాజ్యం వుంటే గ్రామాలు అన్ని రంగాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారో ఆ విధంగా జరిగిన నాడే ఈ భారతదేశంలోగానీ, రాష్ట్రంలో గానీ, సామాన్య ప్రజానీకానికి కనీసం వారు అనుకున్న సత్ఫలితాలు సాధించడానికి అవకాశం కలుగుతుంది. లేకపోతే గ్రామీణ ప్రాంతాల యొక్క అవసరాలను తీర్చలేని పరిస్థితి వచ్చినపుడు ఏవిధంగా అయితే ఈ రోజు పట్టణ జనాభా రోజురోజుకు రెట్టింపు అవుతోందో పట్టణ అవసరాలు తీర్చడంలో ఏదయితే ఈనాడు ఇబ్బంది ఎదుర్కొంటున్నామో, దానిని అరికట్టిన వాళ్ళం అవుతాము. ఎక్కడయితే రూరల్ డెవలప్‌మెంట్ జరుగుతుందో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయో, సమాన్యా ప్రజానీకానికి, రైతాంగానికి దానికనుగుణంగా ఏప్రభుత్వం అయితే బడ్జెట్‌లో మొత్తాలు కేటాయిస్తుందో అదే గ్రామ స్వాతంత్ర్యానికి దారితీసే ప్రభుత్వంగా భావించబడుతుంది. ఇందులో ప్రధానంగా నేను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారికి గత 18 మాసాల నుండి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో గ్రామీణ ప్రాంతాల సత్వర సమగ్ర అభివృద్ధికోసం చేస్తున్న కృషికి
2.30 మ॥ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా ఇరిగేషన్ గురించి ఒకసారి ఆలోచించుకుంటే పెద్దలు విద్యాసాగర రావుగారూ, ఇంకా ఇతర పెద్దలు చాలామంది చాలా విషయాలు చెప్పారు. అప్పు పెరిగిపోతుందని, వడ్డీ భారం పడిపోతుందని వారు అనేక విషయాల గురించి చెప్పడం జరిగింది. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఒక సామెత వుంది. అవ్వ పెట్టదు, అడుక్కు తిననివ్వదు అని. అవ్వ పెట్టక పోతే

పెట్టకపోయింది, కనీసం అడుక్కునైనా కడుపు నింపుకుందామంటే, దానికి అష్టపడితే జీవితం ఎంత దుర్లభం అవుతుంది?

మీకు గుర్తుండే వుంటుంది. 1988-89 కాలంలో గ్రామీణ ప్రాంతాలలో వున్న కొన్ని సాగునీటి పథకాలను పూర్తి చేయడంకోసం కాని, మరమ్మత్తులు చేసుకోవడం కోసం కాని నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద ప్రపంచ బ్యాంకు వారు రూ. 330.00 కోట్లు మన రాష్ట్రానికి కేటాయిస్తే, 1995 ఫిబ్రవరి వరకు, దాని గడువు ముగుస్తున్నప్పటికీ మన ఆనాడు 5 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెసు ప్రభుత్వం వారు రూ.330.00 కోట్ల నుంచి సుమారు రూ.35.00, రూ.40.00 కోట్లకంటే ఎక్కువ ఖర్చు పెట్టలేని పరిస్థితి కలిగిన విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ అప్పులు పెరిగిపోతున్న సమయంలో, గతంలో చూసినట్లయితే నీటిపారుదల రంగానికి సంబంధించిన కార్యక్రమాలకు టెండర్లను పిలవడం జరిగింది. అది ఇక్కడ కూర్చున్న వారందరికీ తెలుసు. అప్పులు చేయడం అనేది ఈనాడు చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత ప్రారంభంకాలేదు. 1987-88లో రూ.3,068.00 కోట్ల అప్పు వుండే ఇప్పటికి సెంట్రల్ గవర్నమెంటు నుంచి రూ.12,336.00 కోట్లు తీసుకున్నదే కాకుండా ఇతర అప్పులన్నీ కలుపుకుంటే అది రూ. 17,853.00 కోట్లు అయింది. అయితే అప్పు కేవలం చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తారువాత మాత్రమే తీసుకోవడం జరిగిందికాదు. కాని ఈనాడు తీసుకున్న ప్రతి అప్పు సద్వినియోగపరచడం జరుగుతోంది. ఎక్కడా దుర్వినియోగం జరగకుండా, ఎక్కడా ఒక పొరపాటు జరగకుండా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

గతంలో చూస్తే, అప్పులు తీసుకొచ్చిప్రాజక్టులు కట్టుకోవాలనుకొని, పెద్దవి పనులను కంప్లీట్ చేయాలనుకున్న సందర్భంలో, ఆ 5 సంవత్సరాల కాలంలో ఒక లక్ష రూపాయల పనికి రూ.2.00 లక్షల వరకు ఎక్సెస్ కోట్ చేసి వర్క్స్ తీసుకుని, అప్పు భారాన్ని ఏ విధంగా పెంచడం జరిగిందో గమనించమని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం మైనర్, మీడియం ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యతనిస్తూ, రూ.880.00 కోట్లతో పాటు మైనర్ ఇరిగేషన్‌కు రూ.155.00 కోట్లు కేటాయిస్తూ ఇటు ఫ్లడ్ కంట్రోల్‌కు కానీ, 'కాడా' ఏరియా డెవలప్‌మెంట్‌కు కానీ రూ.1,086.00 కోట్లు కేటాయించారు. అంతేకాకుండానాబార్డు ద్వారా కాని, ప్రపంచ బ్యాంకు ద్వారా కానీ తీసుకున్న ప్రతిపైసా సద్వినియోగ పరచడానికి, సమగ్రంగా అభివృద్ధి పరచడానికి, సత్వరంగా అమలు చేయడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పరిశీలిస్తూ ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్న, విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

ఉదాహరణకు ఈనాడు ఆర్.ఐ.డి.ఎఫ్. కింద రూ.207 కోట్లతో 74 పనులకు క్లియరెన్సు ఇవ్వడితే, ఈ తక్కువ కాలంలోనే. 71 పనులను పూర్తి చేసుకుని, 1997 జూన్ నాటికి ఈ పనుల ద్వారా సుమారు లక్ష హెక్టార్లకు అంటే 2.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే కార్యక్రమాన్ని కూడా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చేట్టడం జరిగిందని కూడా మీకు గుర్తు చేస్తున్నాను. అందులో భాగంగానే ఇక్కడ వున్న పెద్దలకు తెలుసు, ఎప్పుడో ప్రభుత్వం కట్టిన నిజాంసాగర్ ఆయకట్టుకు రోజు రోజుకూ నీరు రాకపోవడంతో, రావలసిన సదుపాయాలు లేకపోవడం వల్ల ఆయకట్టు

తగ్గుతూ వస్తుంటే ఇటీవలికాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సింగీతం డైవర్షన్ స్కీమ్, కల్యాణి డైవర్షన్ స్కీము అని 2 స్కీములను ఒక్కొక్కటి రూ.4.00 కోట్లతో చేపట్టి, జూన్ నాటికి పూర్తి చేసుకోవడం జరుగుతందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంటే ఈనాడు ప్రాజక్టులు పూర్తి చేసుకోవడానికి మాటలు చెబితే జరిగే పని మాత్రం కాదు. దాని పట్ల ప్రభుత్వమూ, అధికారులూ ప్రత్యేక శ్రద్ధ వహించి ఇక్కడ రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారూ, ఈ 2 స్కీముల పనులూ పూర్తి కావడానికి శ్రద్ధ వహిస్తున్నారు. మిగతా పనులు పూర్తి చేయడంలో ఇదే శ్రద్ధ వహించడం వల్ల తక్కువ కాలంలో సత్ఫలితాలు రాష్ట్రంలోని రైతాంగానికి రావడం జరుగుతుందని ఈ సందర్భంలో నేను మనవి చేస్తున్నాను.

దీనిని ఆధారంగా చేసుకుని పైన ఇచ్చిన డబ్బు రూ.207.00 కోట్లను సద్వినియోగ పరుచుకుందామని తెలిసిన తరువాత, వీటిని పూర్తి చేసుకుంటామని తెలిసిన తరువాత 74 ప్రాజెక్టులను నా బోర్డు ద్వారా ఇంకొక 122.00 కోట్ల రూ. మైనర్ ఇరిగేషన్ క్రింద మంజూరు చేయడం జరిగిందని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈనాడు మైనర్ ఇరిగేషన్ స్కీములు ఎన్నో ఏళ్ళ తరబడి క్లియరెన్సు లేక, ఎన్నో నిబంధనలకు లోబడి మంజూరు కాక సుమారు 30,40 ఏళ్ళ నుంచి పెండింగులో ఉన్న స్కీములను బయటకు తీసి సంబంధిత అధికారులను ఆదేశించారు. రూ.35.00 కోట్లతో 48మైనర్ ఇరిగేషన్ పనులను చేపట్టి సుమారు 15,000 ఎకరాలకు అదనంగా నీరు అందించబోతున్నామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఆర్.ఐ.డి.ఎఫ్. 2వ స్కీము క్రింద రూ.43.00 కోట్లతో 53 క్రొత్త పనులను చేపట్టి 30,000 ఎకరాలకు అడిషనల్‌గా సాగునీరు కూడా అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, అన్నిటితో బాటు ఈప్రాజక్టులు పాతవి కాని, క్రొత్తవి కాని ఎన్ని కట్టుకున్నప్పటికీ నీటి యొక్క నిర్వహణ గురించి నేను ఒక సూచన చేయదలచుకున్నాను. ఇన్ని కోట్ల రూపాయలు పెట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చొరవతో....ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే, రూ.330.00 కోట్లునేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ క్రింద వచ్చిన డబ్బును ఆనాడు ఖర్చుపెట్టకుండా ఉన్నందువల్ల అనేక ప్రాజక్టులలో చివరి భూములకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. వారు వహించిన అశ్రద్ధ వల్లనే డబ్బు మురిగిపోయి కావలసిన అవసరాలు తీర్చుకోలేకపోయామని గుర్తు చేస్తున్నాను కానీ, ఈనాడు ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవతో ప్రాజక్టులు కంప్లీట్ చేయడంలో ఎంతో కృత నిశ్చయంతో వున్నారని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో ఒకరైతుగా నాకున్న అనుభవంతో చెబుతున్నాను . ఈ నిర్వహణలో నీరు వృధా అవుతోంది. దానిని గమనించాలి. ఇరిగేషన్ యాక్ట్‌ను ఎప్పుడో పెట్టారు. 1టి.ఎం.సి నీరు 6,000 ఎకరాల వరి పంటకు వెట్ క్రాప్‌కు - ఉపయోగపడుతుందని ఇరిగేషన్ రూల్స్ తయారుచేశారు. కానీ దానిని అధిగమించి 1985-86 ఖరీఫ్ సీజన్‌లో నిజాం సాగర్‌లో కేవలం 13 టి.ఎం.సిల నీటితో 2 లక్షల40 వేల ఎకరాల పంటలను పండించగలిగామని అంటే, మీరే లెక్కపెట్టుకోండి. ఎంతో వ్యత్యాసం కనపడుతోంది. ఈనీటి నిర్వహణ అనేది ఆనాడు రైతులు బాధ్యత వహించి, అధికారులు శ్రద్ధ వహించి చేశారు. అధికారులు రైతులను ఇన్‌వాల్వ్ చేశారు. డిస్ట్రిబ్యూటరీల మీద కొందరు వ్యక్తులు నిర్వహణను

వారి చేతులలోకి తీసుకున్నారు. కాబట్టి సత్ఫలితాలు రావడం జరిగింది ఈరోజు కూడా అదేవిధంగా నీటి నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పగిస్తే, తక్కువ నీటితో ఎక్కువ పంటను పండించే అవకాశం కలుగుతుంది. ఈవిషయం గమనించ వలసిందిగా కోరుతున్నాను. అందులో భాగంగానే ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ నీటి నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షించతగ్గ విషయం. ముఖ్యంగా ఈ నిర్వహణ బాధ్యతే కాకుండాఇటీవల ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈ స్కీముల మెయిన్టెనెన్సును రైతులే చేసుకున్నట్లయితే ఒక్క చుక్క నీరు కూడావృధాకాకుండా చివరి ప్రాంతాలకు నీరు అంది రైతాంగానికి అందరికీ న్యాయం జరగడం ఖాయమని మీద్వారా మనవి
2.40 మ|| చేస్తున్నాను. ఒక చిక్కు సమస్య వుంది. ఈ రోజు ఎన్నో మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ వెలికితీసి మంజూరు ఇచ్చుకుంటూ పోతే అసలు మైనర్ ఇరిగేషన్ క్రింద వేస్ట్ ల్యాండ్‌స్కీమ్ పెట్టినప్పుడు ఒక వేస్ట్‌ల్యాండ్ మురిగిపోతే, ఈ వేస్ట్ ల్యాండ్ క్లియరెన్స్ పొందడానికి ఎంతో శ్రమ పడవలసివస్తోంది. దీని కోసం క్రిందిస్థాయి నుండి అంటే హైదారబాదు నుండి బెంగుళూరు, ఢిల్లీ వరకూ తీసుకువెళితే గాని కాదు. ఈ ఫారెస్ట్ క్లియరెన్స్ పొందిన తరువాత ఈ స్కీమ్‌కి మంజూరు లభించడం లేదు. ఈ విషయాన్ని ఆర్థిక శాఖా మాత్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. కాబట్టి దీని కోసం ఒక అఫీషియల్ రెవల్యూషన్ పాస్ చేసి సెంట్రల్ గవర్నమెంట్‌కి కేవలం మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఢిల్లీ పర్మిషన్ ఇస్తారేమోగాని మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఎకరాలతో సంబంధం లేకుండా ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ ఆయకట్ అండర్ మైనర్ ఇరిగేషన్ స్కీమ్ ఈ ఫారెస్ట్ క్లియరెన్స్ పొందడానికి ఇటు కన్‌జర్వేటర్ ఉన్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్‌జర్వేటర్ ఉన్నారు. ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ఉంది. టెక్నికల్‌గా తెలిసిన వ్యక్తులు ఉన్నారు. కాబట్టి ఫారెస్ట్ క్లియరెన్స్ పొందడానికి మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌కి ఢిల్లీ వరకు వెళ్ళే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రప్రభుత్వానికి పంపించడానికి పూనుకోవాలి. ఇదేకాకుండా గ్రామీణ ప్రాంతలతోబాటు పారిశ్రామిక రంగంలో, ఇతర అవసరాలు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇరిగేషన్ ఎంతముఖ్యమో పవర్ కూడా అంతే ముఖ్యం.

పవర్‌కి సంబంధించినంతవరకూ ఎవరు ఏమి అనకున్నా ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఎక్కడ చూసినా అంటే ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 18 గంటలు కరెంట్ ఇస్తామని ప్రకటించారు. పూర్తి వోల్టేజ్‌తో వితౌట్ ఇంటరప్షన్ ఇస్తామని ప్రకటించారు. 18 గంటలకి బదులు అసలు రెండు గంటలుకూడా వితౌట్ ఇంటరప్షన్ పూర్తి వోల్టేజ్‌తో కరెంటురాని సందర్భాలు మనం చూసాము. కాని రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి ఏరోజుకారోజు ఉత్పత్తితో ముడిపెట్టుకొని ఇటు ఫీడర్ వారీగా సప్లయి చేయడంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. రాష్ట్రంలోఉన్న 4,670 ఫీడర్లలో ఏదో ఎక్కడయినా సక్రమంగా పై గ్రిడ్‌లో గాని పవర్ స్టేషన్‌లోనడిన డిఫికల్టీ వస్తే తప్ప మిగతా సమయంలో 9 గంటలకు తక్కువ కాకుండా పూర్తివోల్టేజీతో కరెంటు సరఫరా చేస్తూ రబీ, ఖరీఫ్‌సీజన్లలో ఈనాడు సరఫరా చేయడం జరుగుతోంది. ఈనాడు రాష్ట్రం అభివృద్ధిచెందాలంటే ఇరిగేషన్‌తోపాటు, పవర్ జనరేషన్‌అతి ప్రధానమైనది. ఈరోజు వాడకం కనజమ్షన్‌అధికార లెక్కల ప్రకారం చూసినట్లయితే 8,00

మెగావాట్లు అవసరమనిచెబితే మనకు వస్తున్న ప్రొడక్షన్ 6,217 మెగావాట్లు అంటే సుమారు 2,000 మెగావాట్లు షార్ట్‌ఫాల్ వుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు చొరవ తీసుకున్నారు. గతంలో ఎవరు ప్రయత్నం చేశారో తెలియదు. ముఖ్యమంత్రి చొరవవల్ల 1,623 మెగావాట్లు జనరేట్ చేయడానికి ఆరుగురికి అనుమతి పత్రాలు లభించాయి. దానితో బాటు ఈరోజు జివికె సంస్థ ద్వారా జేగురుపాడులో 216 మెగావాట్లు, కాకినాడలో 208 మెగావాట్ల ప్రొడెన్ 1997 జూలైనాటికి పూర్తయ్యి వాడకంలోకి వస్తుంది. సింహాద్రి పవర్ ప్రాజెక్టు హిందూజా నేషనల్ థర్మల్ పవర్ ప్రాజెక్టు, బిపిఎల్ ఇలా అనేక సంస్థలకి ఈరోజు క్లియరెన్స్ కేంద్రప్రభుత్వం నుండి అవసరం అనుకుంటే వీటిన్నింటికి క్లియరెన్స్ పొంది రాష్ట్రంలో ఉన్న విద్యుత్ సమస్యని సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈరోజు 1989 నుండి విద్యుత్‌కి ఖర్చుపెట్టిన పద్దులు చేసినట్లయితే 1993-94 వరకు రూ.2.290 కోట్లు ఖర్చుపెడితే, 1997-98 వరకు రూ.2,820 కోట్లు బడ్జెట్‌లో పొందపరచడమైనది. ఇదివరకు ట్రాన్స్‌ఫార్మర్స్ రాష్ట్రంలో ఫెయిల్‌అయి రైతాంగానికి తీవ్ర నష్టానికి గురిచేస్తే నెలల తరబడి వాటిని మార్చే సందర్భాలు చూసాము. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయినా తరువాత ముందు 24 గంటలలో మారుస్తామన్నారు. ఆ తరువాత ట్రాన్స్‌పోర్టేషన్ ఇబ్బందుల వలన ఈ ఫెయిల్ అయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ని 48 గంటలలో రీప్లేస్‌మెంట్ చేసి రైతాంగానికి ఎక్కడకూడా అంటే ఆ ట్రాన్స్‌పార్మర్స్ క్రింద వేసిన పంట ఒక్క గుంట కూడా ఎండిపోకుండా కాపాడిన సంగతిని మనవి చేస్తున్నాను.

ఈ హౌజింగ్ విషయానికి వచ్చినట్లయితే, రాష్ట్రంలో మొదటిసారిగా గత ఈ సంవత్సరం ప్రభుత్వం శాసన సభ్యులందరికి హౌజింగ్ లిస్ట్ అంటే బెనిఫిషరీస్ లిస్ట్ ఇవ్వమని పదే పదే సంబంధిత కలెక్టర్ల నుండి ఉత్తరాలు పంపించడం జరిగింది. లిస్ట్ సబ్మిట్ చేస్తే జూన్ వరూ పేదవారికి ఇళ్ళనిర్మాణ అవకాశం కలుగుతుంది. రాష్ట్రంలో ఆర్.పి.హెచ్, ఐ.ఎ.వై అర్బన్, బీడి కార్మికుల క్రింద మొత్తం 7 లక్షల ఇళ్ళ నిర్మాణం అనేది భారతదేశంలో ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా చేపట్టిన ఘనత అని చెప్పక తప్పదు. ఈ ఘనత చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది.

వ్యవసాయానికి సంబంధించి మాట్లాడదలచాను. ఇందులో ఒకటి మాత్రం గమనించాలి. రైతులు పంటలు పండిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదో పంట నష్టపోయి పండిన పంటకు గిట్టుబాటుధర లేకుండా పోతోంది. దీనికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని రైతాంగాన్ని ఆదుకోవాలని. ఈరోజు కరెంటు ఛార్జీలు రూ.150/- పెంచడమో, నీటి తీరువ పెంచడమో సమస్యకాదు. కాని గిట్టుబాటు ధర పండించిన పంటకు లభించనట్లయితే ఈ నీటి తీరువ, కరెంటు ఛార్జీలు పెంచడం అనే విషయం పెద్దది కాదు. కాబట్టి ఈ సిస్టంలో ఎక్కడో పొరపాటు వుంది. రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకుందామని తద్వారా అతను దానిని అప్పులు చెల్లించడానికో, పిల్లల చదువు చెప్పించడానికో, వారి పెళ్ళిళ్ళు చేయడానికో అలాచేయాలనుకుంటే ఆ రోజు వారికి మార్కెట్ ధర ఉండడంలేదు. ఆ విధంగా తీసుకున్న వ్యక్తి అంటే 6 మాసాలు,

9 మాసాలు చెమటోడ్చకుండా ఏ కష్టము లేకుండా ఈనాడు లక్షలు, కోట్లు సంపాదిస్తున్నారు. కాని రైతు మాత్రం 6 మాసాలు. 9 మాసాలు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు శ్రమ ఈ విధంగా దోపిడికి గురి కావడం జరుగుతోంది. కాబట్టి ప్రత్యేకమయిన చట్టాన్ని తీసుకువచ్చి రైతుకు గిట్టుబాటుధర లభించేవిధంగా రాష్ట్ర. కేంద్రప్రభుత్వం చొరవ తీసుకోవాలి. మార్కెట్ కమిటీవారో, సహకార సంస్థవారో ప్లెడ్జిలోన్ ఏర్పాటు చేసుకోవాలంటే ఈరోజు నిబంధనలు అడ్డు వస్తున్నాయి. ఈ ప్లెడ్జ్ లోన్ తీసుకున్న వ్యక్తి తాను పొందిన అప్పును ధాన్యాన్ని నిల్వ చేసి తిరిగి మాడూ మాసాల్లో దాన్ని అమ్ముకుని కట్టాలి. ఈరోజు నవంబర్‌లో ధాన్యం వస్తే, డిసెంబర్, జనవరికి రేట్ల వ్యత్యాసం ఉండదు. ధాన్యాన్ని పెట్టడం, తీసుకువెళ్ళడం, హమాలి, ట్రాన్స్‌పోర్టేషన్ ఈ ఖర్చులు అన్ని వృథా అవుతున్నాయి తప్ప రైతాంగానికి మిగిలేది ఏమీ లేదు. జూలై ఆగస్టు నెలలో ధాన్యం ధర పెరుగుతుంది. రైతులు ధాన్యాన్ని ఉంచదలచుకన్నా, అమ్మదలచుకున్నా వారికి 9 మాసాలయినా ఈ ధాన్యాన్ని నిలువ
2.50 చేసి తిరిగిచ్చే అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే జన్మభూమి.
మ॥ ప్రజల వద్దకు పాలన గురించి చాలామంది చాలా చాలా విషయాలు చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలలో నేను స్వయంగా పాల్గొన్నాను. అనేక కార్యక్రమాలు చేయించాను. నిజాంసాగర్ కాలువలో డిస్ట్రిబ్యూటరీస్‌పూడుకు పోయి నిండిపోయాయి. గతంలో కాలువల రిపేర్స్ చేయడానికి నిర్వహణకు జ.పి.ఎ. ప్రోగ్రాం మరియు ఎన్. డబ్ల్యు. ఎం.పి. ప్రోగ్రాంలు ఉండేవి. ఈ డబ్బుతో కేవలం కాంట్రాక్టర్లు రోడ్లకు ఇరుప్రక్కల బిల్డింగ్‌లు కట్టుకోవడానికి సరిపోయింది. చివరి ప్రాంతములో ఉన్న రైతాంగానికి నీరు అందించడానికి ఏ మాత్రము ఉపయోగపడలేదని. స్పష్టంగా చెప్తున్నాను. అందుకే శ్రమదాన రూపములో ప్రత్యేకముగా నా నియోజకవర్గంలో ఉన్న డిస్ట్రిబ్యూటరీలో ప్రతి గ్రామ రైతుని కదిలించి ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రతి డిస్ట్రిబ్రూటరీ కాలువలు తీసుకొన్నారు. 20,30 సంవత్సరాల నుంచి నీరు అందని గ్రామానికి నేడు నీరు అందించగల్గుతున్నాము. ఈ శ్రమదానం కాన్సెప్టు చాలా మంచిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వమే ప్రజలది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎనుకొన్న ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి. ప్రభుత్వం ఏదో హైదరాబాద్‌లోనే ఉందనో, లేక డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో ఉందనో అన్న పద్ధతి కాకుండా ప్రజల వద్దకు ప్రభుత్వం వెళ్లి, ప్రభుత్వ పరిపాలనా విధానం నచ్చచెప్పి అందరి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లడమే ప్రజల వద్దకు పాలన కాన్సెప్టు. ఇది మంచి పద్ధతి. ఇది ఎంతో విజయవంతమైనది. కానీ కొంత మంది విమర్శించి రాజకీయం చేయాలనుకున్నారు. ప్రజలు దీనిని చూస్తూ ఊరుకోరు. చాలా చోట్ల గ్రామాలలోకి వెళ్లి చూసినప్పుడు అధికారులు ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం కావడానికి చక్కని అవకాశం ఉంది. కాని, ఒక సవరణ నేను చేస్తాను. ఒక నియోజక వర్గంలో నాలుగైదు మండలాలు ఉంటాయి. నియోజకవర్గం అభివృద్ధికి జవాబుదారు అక్కడ ఉన్న శాసనసభ్యుడు. నాలుగైదు మండలాలకు కలిపి 8 రోజుల ప్రోగ్రాం ఒకేసారి వేస్తున్నారు. ఆ శాసన సభ్యుడు ఏదో కొన్ని గ్రామాలు మాత్రమే వెళ్లడం జరుగుతుంది. అక్కడక్కడ కొంత మంది శాసనసభ్యుడు మా గ్రామానికి రాలేదని అంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నాలుగు

మాసములకు ఒకసారి టర్న్ వస్తుంది కాబట్టి ఒక్కొక్క నెలకు ఒక్కో మండలానికి, ఆ మండలం పూర్తి చేసుకొన్నాక ఆ మండలమే సర్క్యులేషన్‌లో మళ్లీ నాలుగు నెలలకు వస్తుంది. కాబట్టి, నెలకు ఒక మండలము తీసుకొంటే ఆ శాసనసభ్యుడు వెళ్లగలుగుతాడు. అప్పుడు పనులు సక్రమంగా చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి నెలకొకసారి ఒక మండలం చొప్పున పెడితే బాగుంటుంది.

సాంఘిక సంక్షేమ శాఖ విషయానికి వస్తే నా నియోజకవర్గంలో ఎస్.సి.ఎస్.టి. బి.సి హాస్టల్లు ఉన్నాయి. శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన పిదప మెస్ ఛార్జీలు పెంచడం జరిగింది. దీనితో హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు భోజన సదుపాయం చక్కగా కల్పించడం జరుగుతోంది. కొన్ని చోట్ల డబ్బు దుర్వినియోగం చేస్తే చేయవచ్చు. కాని నేడు ఇవి సక్రమంగా పనిచేస్తున్నాయి. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారైన డిప్యూటీ డైరెక్టర్ సరైన పద్ధతిలో ఆలోచించి చర్యలు తీసుకొంటే క్రింది స్థాయి అధికారులు అవినీతికి పాల్పడరు. కలెక్టర్ స్థాయి నుంచి డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ స్థాయి వరకు ఈ హాస్టళ్ల నిర్వహణ బాధ్యతను వహిస్తే అవినీతికి ఆస్కారం ఉండదు. రెసిడెన్షియల్ స్కూల్స్‌ని కాలేజీలుగా చేయాలని, అలాగే 23 జిల్లాలో బాలికలకు కాలేజీ హాస్టళ్లు క్రొత్తగా ప్రభుత్వం ఇవ్వబోతోంది. అందుకు నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం 1996-97వ సంవత్సరానికి ఇండ్లస్థలాలు ఒక్కొక్క జిల్లాలో 5వందల నుంచి ఆరు వందల వరకు కేటాయించి చేయాలన్న నిబంధన పెట్టడం పేద వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం లభించిందని తెలియజేస్తున్నారు.

మా జిల్లాలో వాస్తవంగా మొట్టమొదటి సారిగా బి.సి. కార్పొరేషన్ ద్వారా, మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా. ఎన్.ఎస్.ఎఫ్. భూములు పేదవారికి. బి.సి.లు అయితే 2,400 కుటుంబాలు. రెండుకోట్ల 50లక్షల రూపాయలు కేటాయించి కుటుంబానికి ఒక ఎకరం భూమిని కూడా కేటాయించడం జరిగింది. మైనారిటీ సోదరులకు ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న లేబర్‌కి మూడుకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి భూమి పంపిణీ చేయడం జరిగింది. ఈనాడు ఎన్.ఎస్.ఎఫ్ యూనిట్స్ 7ఉన్నాయి. ఈ 7 యూనిట్స్‌కి కలిపి లాభనష్టాలు ఒకే చోట కలిపేస్తున్నారు. ఒక్కో ప్రాంతములో పని చేసే కార్మికులు వేరు. రైతులు వేరు, పంట పండించే విధానాలు వేరు. కాబట్టి. 7 యూనిట్స్ యొక్క లాభనష్టాలు ఒకే చోట కాకుండా ఏ యూనిట్ లాభనష్టాలు ఆ యూనిట్‌విగా చేసి చేస్తే రైతులు, కార్మికులు బాగా పనిచేయడం శ్రద్ధ చూపించడం జరుగుతుంది. కాబట్టి ఒకే చోట లెక్కించి లాభనష్టాలు వేయకుండా ఏ యూనిట్‌కి, ఆ యూనిట్‌గా పెట్టి లెఖ్ఖ చేస్తే బాగుటుందని తెలియచేస్తూ, ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తే ఇటీవల దాదాపు 430 మంది డాక్టర్లను భర్తీ చేయడం జరిగింది. ఈ భర్తీ చేయబడిన డాక్టర్లు చాలా మంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పనిచేయడానికి సిద్ధంగా లేరు. చాలా గ్రామాలలో వీరు జాయిన్ కాలేదు. ఉదాహరణకు మా దగ్గర ఇద్దరు డాక్టర్లను భర్తీ చేస్తే ఒక్కతను జాయిన్ అయినాడు. పి.హెచ్.సి.లలో కమ్యూనిటీ ఆసుపత్రులలో డాక్టర్లు లేక చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం వెంటనే పనులు గాని పేదవాడు వెళ్లే ఆసుపత్రులు ఇవి కాబట్టి వెంటనే డాక్టర్లను భర్తీ చేసి

వైద్యసదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేయాలి. 813 కోట్ల రూపాయలు ఈ వైద్య ఆరోగ్య శాఖ పద్దు క్రింద కేటాయించారు. కాబట్టి డాక్టర్లను భర్తీ చేయడం లో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పి.హెచ్.సి. హాస్పిటళ్ళ రూఫ్స్ పడిపోయాయి. అక్కడ సౌకర్యాలు కూడా లేకుండా చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. పీటి బాగు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రిగారు జిల్లాకి 50 వేల రూపాయలు కేటాయించడం జరిగింది. దీనికి గాను ముఖ్యమంత్రి గార్ని అభినందిస్తున్నాను. బోగస్ కార్డులు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అధ్యక్షా, రెండు రూపాయల బియ్యం రేట్లు రు. 3.50 పైసలకు పెంచినా ప్రజలు బాధ వ్యక్తం చేయడంలేదు. కాని బియ్యం 20 కేజీలు నుంచి 25 కేజీలకు పెంచాలని వారు అడుగుతున్నారు. అలా పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బోగస్ కార్డులు నేను 10 గ్రామాలలో వెరిఫై చేస్తే పేర్లు చూస్తే 40 నుంచి 45 శాతం ఈ బోగస్‌వే ఉన్నాయి.

బోగస్ కార్డు ఏరివేసినట్లయితే నిజమైన పేదవానికి 25 కిలోలు బియ్యంఇచ్చినా మనకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాబట్టి బోగస్ కార్డులను వెతికి పట్టుకోవాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. మొత్తం 16వేల బస్సులు ఉంటే బస్సును రోజుకో డ్రైవర్ నడుపుతున్నారు. బస్సు రోజుకో డ్రైవర్ నడపడం వలన బస్సులో ఉన్నటువంటి లోపం తెల్లవారిన తరువాత వచ్చే డ్రైవర్లకు తెలియకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. 16వేల బస్సులు ఉంటే ఒక లక్షా 20వేల మంది కార్మికులు ఉన్నటువంటి పెద్ద సంస్థ. ఆర్.టి.సి. భారతదేశంలోనే మంచి పేరు సంపాదించినటువంటి సంస్థ. ఈ సంస్థలో ఒకసారి లాభాలు వస్తున్నాయి, ఒకసారి నష్టాలు వస్తున్నాయి. దీనికి పెర్మనెంటుగా లాభాలు రావాలి. డీజిల్ పోయడంవల్లనో, కార్మికులకు జీతాలు ఇవ్వడంవల్లనో నష్టాలు రావు. అనుకోకుండా రిపేరు రావడం వలన మెయిన్‌టెయినెన్సు ఛార్జీలు పెరుగుతున్నాయి. కాబట్టి పెర్మనెంటుగా ఒక డ్రైవర్. ఒక కండక్టరు ఉంటే 2.3 సంవత్సరాలు వారు ఒక బస్సుకి ఉంటే దానికి రిపేరు రాకుండా చక్కగా నడిపించగలరు. రిపేర్లు రాకుండా నడిపించినట్లయితే వారికి ఇన్‌సెంటివ్స్ ఇస్తామంటే మాకు ఇన్‌సెంటివ్స్ వస్తాయి అనే ఆశ పెరుగుతుంది. ఆ విధంగా నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. ప్రమాదాలు తగ్గుతాయి తరువాత నష్టపరిహారం కాని ఇతరత్రా ఇచ్చేటటువంటి ఖర్చు ప్రభుత్వానికి తగ్గుతుంది. దీనిని పరిగణనలోనికి తీసుకోవాలని మీ ద్వారా మనవి చేసుకొంటున్నాను. మూడు రోజుల తరువాత ఈనాటికి అవకాశం దొరికింది. మొదటిసారి శాసన సభకు ఎన్నికయ్యాను. మేము క్రొత్తగావచ్చిన వాళ్లము మాకు కొన్ని సమస్యలు ఉంటాయి. కొన్ని సూచనలు ఉంటాయి, అభిప్రాయాలు ఉంటాయి మాకు చెప్పించే అవకాశం మీరు పెద్దలు. అనుభవజ్ఞులు కల్పించాలి. మేము శాసన సభకు వచ్చామంటే మా ప్రాంతానికి సంబంధించిన సమస్యలు చెప్పుకోడానికి సమయం దొరికిందన్న సంతృప్తి మిగలకుండా పోతుంది. జీరో అవర్ లేకపోతే క్వెశ్చన్ అవర్ ఈ విధంగా మాట్లాడుకోవడంలో సమస్యలు వదిలిపెట్టి సభా సమయం వృధా చేయకుండా ఉన్నట్లయితే నాకు ఈ అవకాశం మూడు రోజుల క్రితమే వచ్చేది అని మీ ద్వారా తెలియపరుస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**Chairperson :** - Now, winding up speech by K.R. Suresh Reddy,

**Sri K. Ramakrishna :** - Madam, what about the second speaker?

**Chairperson :** - There is no second speaker. The Finance Minister has to start his reply at 4.00 p.m. I will give you all a chance in the clarifications.

**Sri K. R. Suresh Reddy :** - Madam Chair Person, at the outset. I would like to thank you for giving me this oportunity for winding up of 1997-98 budget. The hope of Andhra Pradesh people who had a heavy burdern of taxation during the last one year was that they were really expecting a very growth oriented and a positive budget from this Government. But unfortunately it is turned out to be a typical Telugudesam drama. "An act in haste and repent in leasure". this is what goes with the Telugudesam rule.

In history when we look at the sayings of Rushis and Gurus, they made a distinction. They made a distinction between "Praya" and "Shraya", In "Praya" the results are pleasing and immediate and in "Shraya" the results are lasting but slow, unwise, immature people generally prefer "Praya" than "Shraya",. And what we have seen in Andhra Pradesh during the last couple of years is a heavy dose of "Praya", that is the reason why today the State has stranded up in such a trouble, madam, we too had some hopes from the Chief Minister as the saying goes "Never take a man with a beard lightly" because he has got some thing hidden in it. గడ్డం ఉన్న వ్యక్తిని అంత చులకనగా తీసివేయద్దు ఏదో ఒక ట్రిమ్ముగా వేస్తారు

It is an old saying. But unfortunately from the Chief Minister side no trumph card, no developmental programmes came forward. We all heard that the Telugudesam and some friendly party members praised while speaking on the budget and have went on saying Chief Minister ముఖ్యమంత్రి అంటే ధర్మరాజు లాంటి వారనేది వాస్తవమే. ఆ రోజు ధర్మరాజుగారు చెబితే వినలేదు. ధర్మరాజు లాగా ముఖ్యమంత్రిగారు కూడా గత 2 సంవత్సరాల నుంచి వాగ్దానాలు చేస్తూ ఈరోజు రాష్ట్రాన్ని ఏ పరిస్థితికి తీసుకొచ్చారు అంటే ముఖ్యమంత్రిగారిని, తెలుగుదేశం పార్టీని అబిడ్సులో నడి బజారులో అమ్మినా వడ్డీ కట్టడానికి కూడా డబ్బులేని పరిస్థితికి తీసుకొచ్చారు. Unmindful of the losses he kept on playing and playing and where he landed we all know about it. Today, our Chief Minister went on promising.

(Bell)

Madam Chair Person, I am winding up and I do hope to get the due respect for the winding up speech.

(Hon'ble Speaker in the Chair)

**Mr. Speaker : -** That is why one hour is allotted to you.

**Sri K. R. Suresh Reddy : -** I have a lot of respect for the Chief Minister, he is a honourable man.

( interruptions from Smt E. Sitaramamma)

Speaker Sir, there is nothing wrong in taking loans. No develop ing economy can survive without taking loans. Even when Congress Party was in power we too had taken loans. In 1989 when the Contress came into power in the State the outstanding debt at that point of time was Rs. 5,273.27 crores. In 1994 when Congress handed over power to Telugu desham the outstanding debt increased to Rs. 9,955. 83 crores which means that in the five years of Congress rule we have increased the debt by almost Rs. 4.651, 56 crores అంటే సుమారు రూ. 4,500 కోట్లు రూపాయల లోటును బాగా పెంచి పోషించారు. But what did we do? In that five years we had created assets. The achievement of the Congress Government was tremendous. Today, in the coastal areas the food grains output has increased. There were special programmes for the backward areas, for the youth. This was the achievement of the Congress because we believed in investing capital expenditure which is always good for the economy. What has happened after that? From December, 1994 to February, 1997 in just over a period of two years the debt had increased Rs. 17,853. 62 crores from that of Rs. 9,955. 83 crores. మీ రెండు సంవత్సరముల పరిపాలనలో సుమారు రూ. 8,000 కోట్ల అదనపు భారం ఈ రాష్ట్ర ప్రజలపై వేశారు. రెండు రూపాయల కిలో బియ్యం సోగ్గనతో అధికారంలోకి వచ్చి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తిపై రూ. 1200ల అదనపు భారం వేశారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడు కుబేరుడి వద్ద బాకీ తీసుకొని కలియుగంపోయే వరకు వడ్డీ కడుతున్నట్లుగా రెండు సంవత్సరముల కాలంలో తెలుగుదేశం పార్టీ అదే పని చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం పోయేవరకు ఈ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఈ భారం తప్పదని స్పష్టంగా మీ బడ్జెట్‌లో కన్పిస్తోందని తెలియజేస్తున్నాను.

Sir, today, the Finance Minister has presented a budget of Rs. 3,803 crores. What we got to hear was the plannings Commission had approved the plan for Rs. 3,533 crores. Ever since the Telugudesam Party came into power this drama has been going on. The Planning Commission says

some thing and the Government comes out with some thing else. The drama in the budget goes and the trauma of the people continues. The 1995-96 Budget was for Rs. 3,159.00 crores it down (as per the Planning Commission) to Rs. 2,510 crores. In 1996-97 it was for Rs. 2,988 crores and the Government got it down to Rs. 2,789 Crores. These figures are different from how much money is being spent. Now, in 1997-98 the Planning Commission has said that it had approved for Rs. 3,553 where as you said it is Rs. 3,809 corres. The last two experiences clearly shows that you got it down. తప్పనిసరిగా దీనికి కూడా తగ్గిస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉంది.

Our Finance Minister is a fine circketeer. I am sure he will bowl one more Gugly and find Hat Trick.

Sir, when we look at therevenue deficit, the revenue dificit is Rs. 1,181,45 crores. After taking into account the over all transactions for the year we will end with Rs. 562 crores. What is over all transactions for the year is not defined. I would like to ask the Finance Minister what he is going to do. Should I agree with what Finance Minister says and say cheers to him. That is what is going to happen. Nevertheless, when we look at the revenue receipts, when we look at the state taxes and duties from 1992-93 it was 47.95% in that particular financial year, Now, it is estimated to be 46.15%. When we compare the state taxes and duties to 1992-93 with that of 1997-98 it is only 1.5% less. This figure gives an indication that there is nothing for the Government to go for further taxation or to relax any rules or laws because on the other side this loss of 1.5% in the revenue from the state taxes is very meagurely compensated in the form of central taxes. Because when we look at the share of central taxes which we have collected in 1992-93 was 21.88% and it is now 26.42% in 1997-98. We have estimated at 26.42% and this clearly shows that the central share of taxes has increased considerably and a lot of revenue for the Government can be expected from this. The Government should also think of improving this.

This other non tax revenue areas most importantly are the Grants-in-Aid which comes from the Government of India and it has fallen down during the last five years. In 1992-93 it was almost 22% and today it had fallen down to 19.3%. Today, we have the Convenor of United Front Government here as our Chief Minister. The Chief Minister is at liberty to speak with the Prime

Minister or to any Central Ministers. We have four Central Ministers from our State and that is the rapport they have with the Union Government. Earlier, this Government was blaming the Congress for the lack of cooperation from the Government of India. Today, it is your Government at the centre, what happened? ఈ రోజు మీ ప్రభుత్వం కేంద్రంలో ఉండటంవలన ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి వచ్చే నిధులలో, కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పటికి ఇప్పటికి చూస్తుంటే వచ్చే నిధులు చాలా తగ్గిపోయాయి. ప్రధానమంత్రితో, మీకు సంబంధాలు ఎలా ఉన్నాయో కాని ఈ బడ్జెట్లలో మాత్రం ఏమీ బాగా ఉన్నట్లు కన్పించడంలేదు. ప్రధానమంత్రిగారు ఆంధ్రరాష్ట్రంకు వస్తే ఎన్నో ఆశలుపెట్టుకుంటాము. కానీ ఏమీ జరగటంలేదు.

We will get some further incentives to the State but unfortunately nothing happened. Sir, when we look at the revenue receipts, the Government has projected, there is one head called "Development Expenditure". Now, in Development Expenditure.

In 1992-93 when Congress was ruling the State almost 70% of our budget, of our Development Expenditure was allocated, Sir, Today, in 1997-98 we have got it down to 63%.

The house knows pretty well about the non development expenditure. In 1992 when we were in power we spent 30% towards "Bekaar" expenditure. Now, you have increased it to 36%. It is Bekaar with reference to development and non development and that is why I term it Bekaar.

Then there is one more head which is called "Other Expenditure". When we look at the other expenditure, in 1992-93 it was 8.98% and now it has increased to 11.26% . An amount of Rs. 1,546.45 crores is being spent on unknown expenditure which the house will have no idea and where it has gone. Today, the Minister had failed to answer about revenue dificit and the Hon'ble Minister had failed to fulfil his 1996-97 plan, inspite of, heavy taxation. The Minister also failed to take measures to bridge the debt gap and today when we look at the figures of money inflow and the money being spent is very shocking. ఈ రోజు రాష్ట్రంలో మనం సంపాదించిన ప్రతి రూ. 10కి రూ. 8 మీరు కేవలం వడ్డీలు కట్టడానికి ఖర్చు చేస్తున్నారు. Out of Rs. 10/ - Rs. 8/- just go for repaying your debt and there is no money for development and out of every Rs. 10/- spent on development. అభివృద్ధి పైన ఏదైతే ఖర్చు పెట్టారో, దానిలో కేవలం..... only one rupee- less than a rupee- almost. 75% only you have allocated for capital expenditure. We all know the importance of capital expenditure.

However, your allocation on capital expenditure is surprisingly very low. This is an indicator of the vicious circle and also the debt trap which the state is heading-forth. Despite all the talk of the Finance Minister that this budget is growth- oriented and that this budget caters to the aspirations of the people of Andhra Pradesh, but if we look at figures, unfortunately, it is not so. Today we have landed in a debt trap. We have landed ourselves in a very extra-ordinary situation. Today, I ask the Finance Minister why should not the President of India invoke the Article 360 of the Constitution? Why should he not declare Financial Emergency in the State? The Article 360 is very appropriate to be invoked now. Today, when we look at the budget and when we go through the figures given by the Hon'ble Minister, the development in Andhra Pradesh is done mostly either by World Bank or by the Government of India. When we look at the amounts which the Hon'ble Minister has projected in his Budget, the amount of Rs. 1162.38 crores for 39 projects comes from the World Bank and the amount of Rs. 716. 38 crores comes from the Government of India. This year the aid of the external-aided projects has increased almost 50% compared to last year. Last year, you just spent Rs. 2691 crores on this. Your allocation has now gone to Rs. 1878 crores. The GSDP has also grown by only 4.6% per annum whereas the national average today stands at 5.2%. Today, in this budget you have neglected key sectors. The allocations have surprisingly come down. The allocation for irrigation now is 26% of your budget. When compared to last year, you have reduced it to 21%. The allocation for social service has also gone down.

Agriculture sector where the Government very proudly claims that it will bring in more area under acreage, is stangnant. The food- grain production which is very vital to the economy during the year 1994-95 was 117. 83 lakh tons whereas in 1995-96 it was only 116.64 lakh tons. It has come down inspite of the fact that the area under irrigation has gone up. When the area under irrigation has gone up, the food- grain output will automatically go up. Today the reason for food- grain production to come down is because the Telugu Desam came to power. They promised the people 18 hours of power supply that too uninterrupted power supply. మీరు చెప్పిన మాటలను రైతులు నమ్మారు. మీ మాటను నమ్మి రైతులు ఎక్కువ విస్తీర్ణాన్ని సాగులోకి తీసుకువచ్చిన తరువాత మీరు చెప్పిన మాట నెరవేర్చుకోలేక పోయారు కాబట్టి ఈ రోజు.. Food production has fallen down to that level. Today, the poverty line is almost

32%. It is 3% above the National Average. When we look at this budget. the leader of the house- the Hon'ble Chief Minister himself has commented upon it. He commented that he was not very happy with the Budget. This is what we get through the News- papers. Today my sympathy definitely goes to the Chief Minister. My Sympathy goes to all the Chief Ministers under the Telugu Desam Rule. Sri N.T. Rama Rao గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆ తరువాత చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా వారిద్దరికి మా పూర్తి సానుభూతులు అధ్యక్షా ఎందుకంటే ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.... On 12th April, 1995 there was a statement from the then Chief Minister in the Press. ఏమిటి మంత్రులు, మీ ఇష్టమొచ్చినట్లు ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తే మీరు ఇంకో తీరు ప్రకటనలు చేస్తున్నారు. నేను చేస్తున్న ప్రకటన ఒకటి. మీరు చేస్తున్న ప్రకట ఒకటి. ప్రభుత్వ విధానంలో ఎటువంటి విశ్వాసంలేకుండా మీరు ఈ విధంగా ప్రకటనలు చేస్తే బాగుండదని వారు ఆ రోజు హెచ్చరిస్తూ.... On19th December, 1995. if I am right, the present Chief Minister went on record. వారు కూడా వారి మంత్రులను మందలించారు. ఏమిటి, ఉన్న ప్రకటలన్నీ నేనే చేస్తున్నాను. మీరెవరు కూడా ప్రకటనలు చేయడం లేదు. బాధ్యత అంత నాపైనే వదిలేశారు. మీరు ఈ విధంగా ఎందుకు చేస్తున్నారు? మీరు ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఎందుకు తెలపడం లేదన్నారు. ఇవన్నీ చూస్తే అధ్యక్షా, మంత్రుల ప్రవర్తన చరిత్రాత్మకంగా కన్పిస్తుంది. అంతేగాకుండా ఆ ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పారు. ఈ ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పారు. వారి బాధ ఏమంటే ఈ రోజు ప్రజలు అంటున్నారు మంత్రులా పరమానందయ్య శిష్యులా అని. There is no comparison sir. ఆ సి.యం. గారు ఒకటి చెప్పారు. ఈ సి. యం. గారు ఒకటి చెప్పారు. Ministers are not co- operative and co- ordinating the Government policies. అనేది కూడా మనకు స్పష్టంగా కనిపిస్తుంది అధ్యక్షా. In the Budget it is clear that the World Bank has been entrusted with the job of doing appraisal of the State's economy. It has also been given the specific cut- off date. That is in the early 80s. From early 80s అంటే ఈ రాష్ట్రంలో ఏ విధంగా ఎకానమీ దెబ్బ తిన్నదో దానిపైన రిపోర్టు తయారు చేసి రాష్ట్రప్రభుత్వం వరల్డ్ బ్యాంకుకు అప్పచెప్పారు అధ్యక్షా and that is co- incidental ie.. the time when the Telugu Desam was born in early 80s. Today, the World Bank has given the Report. It states "Inspite of the fact that the State has rich natural resources with very very good potentiality in agriculture, the State is back- ward in terms of development. This, you yourself have ageed. Early 80s అంటే 1982-83లో తెలుగుదేశం ఈ రాష్ట్రంలో వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఎట్లా పడిపోయిందో, అభివృద్ధికి నోచుకోలేదో అని స్పష్టంగా ఈ బడ్జెట్‌లో కనిపిస్తుందని నేను మీకు మనవి చేస్తున్నాను. There was one more statement mentioned in the Budget. That is National level retreat of collectors. The Hon'ble Chief Minister has

made a reference. In the next three years from now, we will be entering the next millioniam as the World's most illiterate, under- fed, under- clothed and under- nourished Nation. Successfully, Societies of the next centuary will be the one which can adopt to changing life- styles, changing technonogy and changing method of governance. That is a very positive thinking. ఈ రోజు మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మార్పులలో మనం వెడితేనే మనం అభివృద్ధి చేసుకొనేందుకు ఎంతయినా వీలుంటుంది. మీరు చెప్పారు....

Today, our Chief Minister established Computer. You cal him a Hi-tech Man. He is operating every-thing through Computer. He has modernised the State.

This reminds me 13 years ago. You are talking in 1997. I am talking about 13 years go. In 1984 there was a person who came on the the National Scene with the same vision, with the same zeal, with the same determination - Sri Rajive gi. When he came sir, it is the same people who called him Computer Boy' 'Computer Man' and all. What he said then was 'India missed industrial revolution'. We cannot afford to miss Computer revolution.That went well above- ahead. For some un-known reasons, you have criticised him. Today, you are talking of taking us into the next Millioniam. The next millioniam what he said is 21st Centuary. He spoke about it 13 years ago and today you have realised it. I am sure, the Chief Minister must be appreciating what Rajivjee thought then. Today it is rightly pointed out in the Budget. It is the age of Information - technology and Information- Super- Highway. All these are new concepts. Today, the Chief Minister was referring to Koria and also to Indo-Nesia where all the villages in Indo- Nesia are linked up with Internet, and the communication system being so advanced these days. But unfortunately, there is a just reference of it in this. In the budgetary allocation, there is nothing. We have seen in the last Session when the Chief Minister announced that the State has gone into a Computer age. He had organised training classes for legislators. The training class continued for five days and in the five days the Hon'ble Chief Minister expected the MLAs to have a total command of the Computer. This is where the Planning process comes and we are going through a Budget session. If the Chief Minister was sincere of really educating the legislators on the use of Computers, he could have organised now also as we had a lengthy session. The legislators could have really appreciated that. But unfortunately, it goes without a programme.

Coming to Janmabhoomi issue, there has been a lot of talk about it. Every man born on the soil is patriotic. We have seen the instances where the people who have born and been brought up here left the country wished always that they should be burried in their native place. Patriotism of an Andhrait or of an Indian cannot be questioned. We are all patriotic. But, today in the name of Patriotism the administration is not responsive to the needs. Administrative reforms are the need of the hour. For the last 49 years, we have gone through a lot of transition. We have gone through a lot of changes whereas the administration or the administrative set up is not tuned itself to the change of present circumstances. Administrative reforms have to be brought in wherein the administration should be more accountable to the people. For that, if you come out with a debate, we can give certain advice on that. Today, in the name of Janmabhoomi, in a month almost 15 days are going to waste. First came PVP, then came Shramadanam and then came Janmabhoomi. I wonder what will come after the Budge t Session. Nevertheless, in these days, he cannot make the people fools all the time. What has happend in Janmabhoomi? What were the sanctions given in Janmahoomi? Today, in the name of Janmabhoomi, you have appointed Nodal Officers. The Nodal Officers are now sitting over local Mandal Parishad Presidents, local Sarpanches and local MPTC members which is against the very spirit of the Constitutional Amendment of 1973. The needs of the people have to be understood. Keeping this in view, JRY Scheme was launched. Today, the Sarpanches have been given the money. There are Auditors in every village. They are auditing the funds. Any programme which is backed by finance has only relevance. The people has realised the usefulness of Janmabhoomi now.

Coming to Irrigation, the Minister has ponted out. The Irrigation potentiality in the state is 217 lakh acres whereas the present expectation is done to the extent of 121 laksh hectors. Now, you said that you would like to bring above 113 acres under irrigation. When the Congress was in power at Delhi, every second day మినిస్టర్‌గారు అక్కడికి రావడం, పెండింగ్ ప్రాజెక్టు అని చెప్పి పని చేయించుకునేవారు. It was the people from this state who were ruling at Delhi. The Congress Government has given you clearance for five projects. SRSP Stage-II was cleared. Bheema left irrigation was cleared. Flood-flow canal of SRSP was cleared. Pullichintala Project was cleared. Krishna delta

of India has appointed Abid Hussain Committee which has made very good recommendations. This Committee has raised the SSI limit from Rs. 60 Lakhs to Rs. 3.00 crores, which is very timely.

As we all know, the small scale industry is contributing 45% of growth in our country and the investment of SSI has considerably gone up. But, unfortunately, there was no mentione about it in the budget. There are state financial corporation and other financial institutions in our state, which are giving loans only upto the limit of Rs. 90.00 lakhs. There is a need to enhance this limit in order to encourgage the industrialists and entrepreneurs to set up a large number of industries in the state. The Government Chief Whip has talked about misuse of Government subsidies to these industrialists. But as a matter of fact the Government is giving only Rs. 20 lakhs towards subsidy to the SSI units. But, just because of meagre subsidy, nobody will come forward to establish new industries in our state when their investment capacity has increased and this Rs. 20.00 lakhs subsidy to and entrepreneur does not long last more than one year of its commerical production. In fact, there is a demand to see that the subsidy which the Government gives to be in tune with the investment so that it can facilitate an early commencement of production and to help improve its financial viability. Regarding women empowerment programmes in our state ఈ రాష్ట్రంలో ఆడపడుచులు, పిల్లలు పుడితే రూ 5వేలు రూపాయలు డిపాజిట్ చేస్తామన్నారు. యీ పరిస్థితి ఎట్లావుందంటే, మాటచెపుతూ వచ్చారు. ఆడపిల్లల సంఖ్య ఒక సంవత్సరంలో ఎక్కువ అయ్యారు. ఆడపిల్లలు ఎక్కువ పుడితే సంతోషమే.

(ఇంటరప్షన్)

నేను అబద్ధాలు తక్కువ ఆడతాను కాబట్టి నాకు ఒకే ఆడబిడ్డ వున్నది.

(ఇంటర్షన్)

శ్రీమతి కె. ప్రతిభాభారతి : - ఆ విధంగా మాట్లాడటం చాలా విచారకరం సార్...

(ఇంటరప్షన్)

In the recent past the birth of female children has increased in our state. ముఖ్యమంత్రిగారు యీ రోజు యువశక్తికి ప్రాధాన్యతను యివ్వాలనే ఉద్దేశ్యంతో, మండలాల్లో రెండు గ్రామాలలో సెల్ఫ్ ఎంప్లాయిఎంటు కార్యక్రమం వస్తుందని ప్రకటన చేశారు. Were is your promise that you have made to the people. In the last budget, it was mentioned about Rs. 25/- crores for this scheme. I don't know, how much the

Government has released towards this. Has the Government ever identified the birth of female children in the state?

Sir, the Chief Minister's programme for the welfare of the youth in our State.

(Interruptions)

Sir, the youth is a major force. Nearly 35% of the population constitutes your force and the Government has cleverely changed the programmes under DRDA etc. Which are meant for youth and has given a new slogan.

But, there is no budget allocation for this scheme. But when we see the split up of it, they are all Government of India Programmes. The unemployed number is being increased from year to year. in the year 1995. it was about 27.18 lakhs and within one year this figure has been increased to 29.70 lakhs which means that every year 2 lakh unemployed youth are being added.

Regarding ration cards, we will definitely agree with the Government taht all the bogus cards should be removed. It is our firm intention that every penny of Government should go to the needy and desrving person.

అధ్యక్షా, కార్డుల విషయంలో వీడింగు అవుట్, ప్రాసెస్ పెట్టినప్పుడు. తిరుపతికి పోయి వచ్చేసరికి కార్డుపోయింది. మనుమరాలును కలిసి వచ్చేసరికి కార్డు పోయింది. చివరికి అల్లుడు వచ్చాడని కోడిని కోసుకున్నా కార్డు పోయింది. యీ పరిస్థితులలో వీడింగు అవుట్. కార్యక్రమం చేసిన తరువాత నిజమైన వ్యక్తులకు కార్డులు యివ్వవలసిన అవసరం వుంది.

We anticipated, atleast now, new ration cards to the deserved families in our state. But nothing has happened. Everything is being linked with the World Bank. While presenting the Budget for the year 1991. Dr. Manmohan Singh, the then Finance Minister of Government of India gave reference of World Bank. Then the entire opposition objected for it and the whole Parliament was stalled and they had tried their best not to pass the budget. They had said that India had been sold to World Bank and I.M.F. విమర్శించేమీరు, మొన్న మంత్రిగారు మాట్లాడుతూ వరల్డు బ్యాంకు, వరల్డు బ్యాంకు అని పదే పదే అనడం జరిగింది. They had mentioned the name of World Bank more than 17 times. ఆరోజు కాంగ్రెసు పార్టీ చేసిన ప్రతి ఒక కార్యక్రమాన్ని మీరు యీ బడ్జెట్‌లో అంగీకరించారు. కాంగ్రెసు పార్టీ కార్యక్రమాలు యీ రాష్ట్రానికి, దేశానికి సరైన పద్ధతిలో అని మీరు క్లియర్‌గా మీ బడ్జెట్ లో చూపారు. ఒక వైపు కాంగ్రెసు పార్టీ పథకాలను, కార్యక్రమాలను ఒప్పుకుంటూ, మరో

Sir, the budget clearly says that because of the dynamic leadership of the Hon'ble Chief Minister the state has achieved 88.53% growth in the Plan Load Factory. Yes, we are really proud of it. But, I would like to state that when you have achieved 88.53% growth in PLF, it is only 50% of the promises you have made to the people.

Sir, regarding power supply, in words it is 18 hours, on paper it is 9 hours and in practice it is only 4 hours. ప్రభుత్వం చూపించిన లెక్కల ప్రకారం 24 గంటలలో 9 గంటలు ఇస్తున్నామంటున్నారు. కాని ఏ విధంగా ఇస్తున్నారో చూడండి. Go to your contituency and check-up. The break of 9 hours power supply per day is 6 hours in the morning and 3 hours in the evening .........ఉదయం 6 గంటలు, సాయంత్రం 3 గంటలు ఇస్తామంటున్నారు.

But in practice it showes that instead of 6 hours in the morning and 3 hours in the evening, it was being supplied as 3 hours in the morning and 6 hours in the evening. If this is the situation, the areas which are under cultivation, if it is of wet area there is no problem whether it is morning or evening, will be suffered a lot. Because, the farmer cannot go to farm and utilise the power which is being suplied in odd hours. In this connection, I would like to make a request to the Hon'ble Chief Minister to maintain this 6+3 schedule as strictly as possible when we were in power, we had supplied thousands and thousands of transformers to the agriculturists. I have gone through a news-paper cutting of a Telugu Desham Party leader...... తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రోజు ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చారు. మా ప్రభుత్వం వున్నప్పుడు ప్రభుత్వమే ట్రాన్‌సఫర్మర్లను సప్లయిచేస్తే ఈనాడు ట్రాన్స్‌ఫార్మర్లను ఖరీదు చేయడానికి ముఖ్యమంత్రిగారు అనుమతించడం ఏమిటి? ఈ రోజున ఆడపడచులు పెయ్యి మీది బంగారాన్ని అమ్ముకొని ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చుకొంటుంటే కనీసం వాటికి కావలసిన మెటీరియల్‌ను కూడా మీరు ఇవ్వడంలేదు. You please go and see the situation in the country side. Today the farmer through his own resources developed the land, through his own resources dug a well, through his own resources got a transformer and through his own resources got two wires for motor connection, but there is no power supply to him for his farm. కరెంట్ కనక్షన్ల గురించి ఈ రోజు ఏమేమో చెప్పుతున్నారు. The APSEB is giving 49% of power to the agricultural sector, but in turn it is getting only 15% of revenue from this sector. It is very unfortunate.

(బెల్)

శ్రీ కె. బాపిరాజు : - అధ్యక్షా, వారు చక్కగా మాట్లాడుతున్నారు కదా? బెల్ ఎందుకు?

**Mr. Speaker :** - Just I am giving an alarm.

**Sri K.R. Suresh Reddy :** - I will be more vigorous in my presentation. I would like to reiterate that the supply of material is not being done properly and there are no new agricultural connections కాంగ్రెస్ గవర్నమెంట్‌లో 7 లక్షల వ్యవసాయ కనక్షను ఇస్తే ఈరోజు బడ్జెట్‌లో ఒక్క కనక్షన్ గురించి కూడా చెప్పలేదు. వ్యవసాయానికి ఏవిధంగా కనక్షన్స్ ఇస్తారు? There is no mention about it. ఇక వీకర్ సెక్షన్స్ కాలనీలలో ప్రతి సొసైటీకి సంబంధించి - We used to recommend to the farmers under MLA,s quota. వీకర్ సెక్షన్స్ కాలనీలలో 7 లక్షల ఇళ్లను కట్టబోతున్నామని గొప్పగా చెప్పకొంటూ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ఎలక్ట్రిఫికేషన్ ప్రోగ్రామ్ గురించి మాత్రం ఏమీ చెప్పలేదు. I request the Government to spell out.

Regarding power supply, the Government has stated that they have added another 156 MW capacity from Jegurupadu power station. In the Governor's address the Government has very proudly claimed that because of jegurupadu project, they are able to increase the power generation in the state. Sir, I would like to submit that this project was actually envisaged during the period of Congress Government. అనేకసార్లు మీరు చెపుతున్నారు. అసెంబ్లీ సమయాన్ని బాగా ఉపయోగించుకోండి అని చెపుతున్నారు. ఎందుకంటే నిమిషానికి మూడు వేల రూపాయలు ఖర్చుపెడుతున్నామని మీరు అంటున్నారు. కాని ఇప్పుడు పరిస్థితి వేరు. మీ సెక్రెటరీగారికి ఇంకా ఎ.పి.ఎస్.ఇ.బి. నుంచి బిల్లు రాలేదు. కరెంట్ బిల్లు వస్తే ఎంత ఎక్కువ డబ్బు ఖర్చు అవుతోందో తెలుస్తుంది. once you get a bill from APSEB, everybody will be shocked. బిల్లు వచ్చాక తెలుస్తుంది... As per my calculations it will be around Rs. 5,540/- per minute. This is because of hike in electricity charges. ప్రజా సమస్యల్ని గురించి ఇక్కడ చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిమిషానికి 3 వేల రూ.లు ఖర్చుపెడితే ఈనాడు మీరు పెంచిన కరెంట్ ఛార్జీలవల్ల ఇంత ఎక్కువగా ఖర్చుపెట్టవలసి వస్తోందని తెలియజేస్తున్నాను.

